తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
30-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 360, పేజీలు : 10+4 వెల : 6.50





సోమవారం కూచ్‌బేహార్ జిల్లాలో పర్యటించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# రాష్ట్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే

>> నాన్ని బిజెపి ప్రభుత్వ పెద్దల దగ్గర తాకట్టుపెట్టారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగడంలేదని కేవలం ప్రచారాలతోనే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారని విమర్శించారు.2014 నుండి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రత్యేక హోదా తేవాలని ధర్నాలు నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు 31 మంది ఎంపీలు ఉన్నా కూడా కేంద్రం మెడలు వంచి ప్రతే ్యక హోదా సాధించలేక పోయారని, ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు,జగన్‌మోహన్‌రెడ్డి ఒకటే విధానాన్ని పాటించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని ద్రోహం చేశారని అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఎక్కడ అని ప్రశ్నలు సంధించారు.కర్నూలు న్యాయ రాజధానిని చేస్తానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని చంద్రబాబు,జగన్ ఇద్దరు కూడా ప్రధాన మంత్రి మోడీ దగ్గర రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారని అలాగే కర్నూలు జిల్లాలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన నీటి ప్రాజెక్టుల మినహా ఇప్పటి వరకు ఒక్క ప్రాజెక్టు కూడా చంద్రబాబు గాని,జగన్‌మోహన్‌రెడ్డి గాని తేలేదని రాష్ట్రంలో కల్తీ మద్యంతో అత ్యధిక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇది కేవలం ప్రభుత్వ వైఫల్య మని కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిల కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలవరం, ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని కాబట్టి రానున్న ఈ 70 రోజులు ప్రతి కార్యకర్త కూడా ఒక యుద్ధ సైనికుడిగా పనిచేయాలని భవిష్యత్తు మొత్తం కాంగ్రెస్ పార్టీదేనని కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడుతాయని దీని కోసం ప్రతిఒక్క కార్యకర్త శయశక్తుల కృషి చేయాలని వైఎస్ షర్మిల కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెవిపి రామచంద్ర రావు, గిడుగు రుద్రరాజు,మస్తాన్ వలి,కర్నూలు డిసిసి అధ్యక్షులు బాబురావు,నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్,పలువురు ముఖ్య కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజకీయాలు చేస్తారా?

>> ర్తిలో టిడిపి సానుభూతిపరులైన మత్స్యకారులను వైఎస్సార్సీలో చేరాలి లేదా రూ.2లక్షలు కప్పం కట్టాలని ఎస్‌ఐ శ్రీహరి వేధించటంతో బెస్తసోదరుడు దుర్గారావు బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు.. వైఎస్సార్సీ నేతలకు తొత్తుగా మారి దుర్గారావుపై తప్పుడు కేసు బనాయించటమే కాకుండా పార్టీ మారాలని వత్తిడి చేయటం, ఆత్మహత్యకు పురిగొల్పడం యావత్ పోలీసుశాఖకే మాయనిమచ్చ అని పేర్కొన్నారు.. ఖాకీ దుస్తులు వేసుకుని వైఎస్సార్సీ నేతలకు ఊడిగం చేయటం దారుణమన్నారు.. దేశంలో మరెక్కడైనా ఇలాంటి విపరీత పోకడలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. బిసి సోదరుడి మరణానికి కారకుడైన ఎస్‌ఐ శ్రీహరి వంటి పోలీసులు మరికొద్దిరోజులలోల రాబోయే ప్రజాప్రభుత్వంలో కఠినచర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.. ఎస్‌ఐ వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన దుర్గారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

# ఆచితూచి ఎంపికలు!

>>న్నారట. నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ టికెట్ల విషయంలో దాదాపు క్లారిటీ ఉంది. కానీ ఒక్క స్థానానికి తాజాగా తీసుకున్న నిర్ణయం కారణంగా ఖాళీ ఏర్పడింది. ఆ సీటు కోసం ఇప్పుడు తీవ్రమైన ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆశావహులు. కానీ అధిష్టానం దృష్టిలో ఉన్నది మాత్రం ఆ ఇద్దరేనట. నిన్నటి దాకా మరో అభ్యర్థి ప్రస్తావన కూడా లేని ఇక్కడ నుంచి ఈ ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. గతంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే అభ్యర్థులుగా ఉండగా. రెండు సార్లు బీసీ సామాజికవర్గానికి చెందిన అనిల్ పోటీ చేశారు. ఈ సారి కూడా అతనే అభ్యర్థిగా ఉండగా అనూహ్య పరిణామంతో కొత్తవారిని బదిలో దింపాల్సి న పరిస్థితి అవకాశం కోసం ఆశావహుల జాబితా పెద్దదే ఉంది. నూడా చైర్మన్ ముక్కాల ద్వారాకనాథ్, వైసీపీ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి మరో నాయకులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ప్రయత్నాల్లో ఉన్నారు. కానీ ఇద్దరి పేర్లు అధిష్టానం వద్ద అప్షన్లుగా ఉన్నట్లు సమాచారం. ఒకరు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి, టిటిడి ఉత్తరాది ఆలయాల ఛైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, అలాగే ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయట. ఈ ఇద్దరిలోనే ఒకరిని నెల్లూరు సిటి నుంచి బదిలో దింపే ఆలోచనలో ఉందట అధిష్టానం. అధినేత జగన్ ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేయనున్నారట. నారాయణతో తలపండాలంటే ఆర్థికంగా బలమైన నేత అభ్యర్థి ఉండడం మంచిదన్న ఆలోచనలో ఉందట వైఎస్సార్సీ అధిష్టానం. రానున్న ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలో కసరత్తులు చాలా దృష్టిపెట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తోంది.

# ప్రభుత్వ ప్రోత్సాహం

>> వేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ రంగానికి నైపుణ్యం కలిగిన మానవనరుల అవసరం ఎంతో ఉందన్నారు. టెక్నికల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి నిధుల కొరత లేదని, కేవలం పరిశోధన కోసమే రూ.1000 కోట్లు కేటాయించామని వివరించారు. అతి తక్కువ వ్యయంతో యంత్ర సామాగ్రి అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. మార్కెట్ అభివృద్ధి ఎగుమతుల ప్రోత్సాహం, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ రంగంలోకి యువతను ఆకర్షించేలా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో యుజి పిజి కోర్సుల రూపకల్పన జరుగుతుందన్నారు. చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత మాట్లాడుతూ వ్యవసాయ టెక్నికల్ టెక్స్ టైల్ రంగం ద్వారా వ్యవసాయ వ్యర్థాల సమర్ధవంతంగా వినియోగించుకోగలుగుతామన్నారు. అక్వారంగం టెక్నికల్ టెక్స టైల్ కు పెద్ద వినియోదారునిగా ఉందని. ఈ రంగం నుండి డిమాండ్ గణనియంగా ఉండనుందని తెలిపారు. ఆగ్రోటెక్ టెక్స్ టైల్స సుస్థిర వ్యవసాయం వనరుల సామర్థ్యం వ్యర్థాల తగ్గింపునకు దోహదం చేస్తాయాన్నరు. ఎపి ప్రధానంగా వ్యవసాయ ఆధారితం కాగా, నికర విస్తీర్ణం (చేలప పెంపకంతో సహా) 60.88 లక్షల ఎకరాలలో 37.35 శాతం భూమిని కలిగి ఉందన్నారు. హార్టికల్చర్‌లో ఆగ్రో టెక్స్ టైల్స్ వల్ల పంట ఉత్పత్తి పెరుగుతుందని, నీటి వినియోగం 30 నుంచి 45 శాతం తగ్గుతుందని, ఎరువుల వాడకం 25 నుంచి 30 శాతం తగ్గుతుందని, అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్ అరటి ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉండగా, జనపనార ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని, వ్యవసాయ వ్యర్థాలను టెక్స్‌టైల్ విలువ జోడింపు గొలుసులోకి తీసుకురావడానికిఎన్నో అవకాశాలు ఉన్నాయని సునీత పేర్కొన్నారు. సాంకేతిక వస్త్రాల భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోందని, ప్రపంచ మార్కెట్ 2022 లో 195 బిలియన్ డాలర్ల నుండి 2032 నాటికి 351 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనాలు ఉన్నాయాన్నారు. ఇది 2023నుండి 2032వరకు 6.5 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) కు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. గత ఐదేళ్లలో మార్కెట్ ఏడాదికి 8-10 శాతం చొప్పున వృద్ధి చెందగా, వచ్చే ఐదేళ్లలో 15-20 శతం లక్ష్యం కలిగి ఉన్నామన్నారు.



సోమవారం బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో రాహుల్ గాంధీ జోడో న్యాయ్‌యాత్ర దృశ్యం

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు

>> తయారుచేస్తున్న శిల్పుల కళానైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా,వారి వేతనాలు పెంచేందుకు బోర్డు ఆమోదించింది. టిటిడిఅనుబంధ, విలీన ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు అర్చకులు, సంభావన అర్చకుల వేతనాలను 26వేల రూపాయల నుండి 31వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు. 1,400 మంది వేదపారాయణ దారులకు ప్రస్తుతం ఇస్తున్న ఫెన్షన్ 10వేల రూపాయల నుండి 12వేలకు పెంచారు. హైందవసనాతన ధర్మప్రచారంలో భాగంగా వేద విద్యను వ్యాప్తిచేసేందుకు టిటిడి ఆధ్వర్యంలో ఆరు వేదపాఠశాలలు నడుస్తున్నాయని, ఈ పాఠశాలల్లోని 51మంది సంభావన అధ్యాపకుల వేతనాలను 35వేల రూపాయల నుండి 54వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదం తెలిపారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తుం డటంతో మెరుగైన వసతికోసం సప్తగిరిసత్రాలు, -6,7 బ్లాక్‌లు అభివృద్ధికోసం టెండర్ ఆమోదించారు. తిరుమలలో శ్రీవేంకటేశ్వర, ఆదిశేషు,శంకుమిట్ట అతిధి గృహాల అభివృద్ధి,రంగులు వేయడం పనులకు 10.90 కోట్లు రూపాయలు మంజూరుకు పరిపాలన అనుమతికి ఆమోదం తెలిపారు. టిటిడి పాలనా వ్యవహారాలు మరింత వేగంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఐదేళ్ల కాలపరిమితికి ఒరాకిల్ ఫ్యూజన్ క్లౌడ్ ఇఆర్‌పి ప్రవేశపెట్టేందుకు బోర్డు ఆమోదించింది. రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో చిన్నపిల్లలకు ప్రత్యేకించి వైద్యసేవలు అందించాలన్న సిఎం వైఎస్ జగన్ సూచనల మేరకు దేవుని పాదాలచెంత పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ఇకపై "పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛైల్డ్ హెల్త్‌గా"వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకట సుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులం, మతం ఇక ఆపండి

>> హిక వివాదానికి సంబంధించిన కేసును రాజస్తాన్ ఫ్యామిలీ కోర్టు నుంచి పంజాబ్ కోర్టుకు బదలీ చేయాలని బాధిత మహిళ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా పిటిషనర్, ప్రతివాది పేర్లతో పాటు వారి కులం, మతం వివరాలను ప్రస్తావించడం జస్టిస్ హిమాకోహ్లీ గమనించారు. తన అభ్యంతరాన్ని ధర్మాసనంలో ఉన్న మరో న్యాయమూర్తి జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ దృష్టికి తెచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు ఏకీభవించి పిటిషన్‌లో కులం, మతం పేర్లు ఎందుకు ప్రస్తావించారో చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. రిజిస్ట్రీ పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని భావించి ఉన్నది ఉన్నట్లుగానే రాశామని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ధర్మాసనం ఇకపై పిటిషన్లు, సూట్‌లు ఇతర కేసుల్లో కులాలు, మతాలకు సంబంధించిన పేర్లను రాయవద్దని సూచించింది. అంతేగాక అన్ని రాష్ట్రాల హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ కు ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాదులు అనికేత్ జైన్, విద్యుత్ కాయర్కర్, ఉమాంగ్ శంకర్ వాదనలు వినిపించారు. ప్రతివాది తరపున న్యాయవాది హాజరుకాలేదు. ఇదిలా ఉండగా రాజస్తాన్‌కు సంబంధించిన మరొక కేసులో కూడా కులం, మతం వివరాలను పిటిషన్లో ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఒకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 195949
2nd Prize Rs.7000/- 87402
3rd Prize Rs.3500/-
07569 22269 48900 50155 50514
66134 68952 72403 75868 96348
4th Prize Rs.200/-
1441 1991 2231 4287 4562 6508 7476
7963 8145 9627
5th Prize Rs.100/-
0057 1478 3410 4601 4979 5016 7063
7929 8804 9581
6th Prize Rs.50/-
0137 2013 3753 4743 6062 7247 8754
0219 2146 3805 4758 6240 7378 8906
0258 2176 3828 4847 6283 7501 9087
0303 2322 3839 4894 6287 7568 9227
0434 2608 3896 4951 6463 7675 9360
0620 2689 3898 5008 6529 7734 9453
0686 3055 3992 5012 6562 7924 9800
0737 3086 4024 5091 6578 7975 9832
0772 3259 4057 5631 6635 8030 9883
1044 3382 4089 5641 6642 8111 9930
1381 3393 4307 5732 6729 8170
1412 3442 4407 5747 6773 8255
1512 3516 4484 5792 6857 8291
1633 3625 4552 5997 7161 8437
1750 3678 4663 6055 7183 8688

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 568128
2nd Prize Rs.7000/- 22567
3rd Prize Rs.3500/-
07075 08486 13058 17597 34910
44835 46839 63524 73233 79805
4th Prize Rs.200/-
0130 2436 5072 5244 5698 7094 7726
8822 9058 9522
5th Prize Rs.100/-
0075 0771 3102 3106 4031 6062 6495
8082 8774 9525
6th Prize Rs.50/-
0026 1505 2419 3731 5889 7235 8689
0061 1644 2468 3784 6045 7439 8864
0173 1704 2478 3977 6063 7519 9238
0248 1710 2493 4222 6168 7525 9359
0366 1799 2520 4357 6227 7562 9479
0585 1801 2529 4506 6292 7613 9511
0746 1856 2603 4548 6511 7701 9534
0881 1917 2812 4928 6615 7975 9746
0931 1933 2828 5030 6626 8213 9912
0966 2059 3027 5232 6697 8223 9918
1088 2079 3144 5289 6864 8358
1132 2153 3422 5466 6980 8424
1215 2223 3474 5471 6981 8470
1283 2237 3570 5490 7109 8572
1362 2355 3665 5696 7174 8583

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 853624
2nd Prize Rs.7000/- 32556
3rd Prize Rs.3500/-
16955 18745 25244 37434 46005
61531 71291 87583 92488 99033
4th Prize Rs.200/-
1080 1140 1288 1867 2142 2664 2928
4268 5978 6918
5th Prize Rs.100/-
0413 0451 0705 0707 1631 2164 4180
5200 6126 6683
6th Prize Rs.50/-
0145 1572 2595 4067 6197 7917 9306
0163 1665 2630 4116 6270 8004 9673
0376 1715 2729 4280 6358 8310 9713
0550 1824 2777 4439 6413 8331 9718
0551 1826 2868 4591 6552 8473 9751
0552 1846 2896 4680 6871 8482 9753
0586 1898 2943 5340 7201 8522 9805
0590 1910 3111 5342 7220 8581 9888
0737 1944 3408 5427 7329 8619 9958
1040 1946 3581 5475 7505 8650 9975
1046 1952 3818 5769 7577 8717
1116 2337 3855 5838 7612 8895
1417 2438 3859 6002 7673 9017
1420 2497 3922 6145 7685 9063
1511 2579 4016 6154 7863 9155

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 235827
2nd Prize Rs.7000/- 29305
3rd Prize Rs.3500/-
09989 11586 14852 27421 33364
68713 74401 79308 81909 98091
4th Prize Rs.200/-
0379 4708 5423 6858 7882 8397 8422
9101 9401 9963
5th Prize Rs.100/-
1347 1404 1899 4705 4814 5144 6781
8442 8871 9508
6th Prize Rs.50/-
0140 1385 2762 4199 5599 7997 9227
0245 1593 2920 4206 5726 8018 9239
0319 1702 2968 4231 5894 8329 9388
0339 1855 3018 4264 5918 8350 9552
0358 1875 3092 4265 6069 8509 9621
0450 1947 3477 4308 6348 8525 9789
0454 1968 3639 4383 6450 8658 9858
0624 2037 3667 4689 6699 8730 9905
0961 2173 3669 4813 6933 8772 9980
1026 2271 3723 4881 7259 8908 9994
1069 2327 3734 4941 7494 9010
1111 2347 3794 5001 7554 9037
1146 2391 3923 5476 7748 9058
1288 2655 3969 5495 7798 9084
1314 2712 4080 5549 7924 9158

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 326104
2nd Prize Rs.7000/- 31283
3rd Prize Rs.3500/-
00309 02556 23239 24760 45348
46236 50462 62405 74610 78659
4th Prize Rs.200/-
0208 1360 2957 4084 4985 5698 5972
6470 7523 9053
5th Prize Rs.100/-
0328 1694 2700 2740 3354 4124 6062
7165 7356 9351
6th Prize Rs.50/-
0196 1791 3600 4848 5990 7491 8790
0212 1871 3607 4865 6058 7547 8828
0345 1877 3630 5008 6160 7600 8855
0649 1995 3747 5178 6367 7610 9104
0695 2138 3798 5202 6554 7704 9124
0783 2216 3948 5345 6665 7719 9216
0885 2252 4061 5403 6704 7745 9304
0916 2503 4122 5463 6817 7831 9353
1147 2644 4351 5540 7067 7834 9677
1148 2708 4464 5660 7092 7937 9714
1156 2788 4506 5684 7096 7984
1320 2804 4540 5819 7185 8145
1375 3200 4675 5863 7190 8281
1568 3298 4692 5932 7270 8416
1657 3598 4811 5941 7417 8749

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 761582
2nd Prize Rs.7000/- 81566
3rd Prize Rs.3500/-
04462 10634 19827 43381 44637
49574 58260 61187 61724 84990
4th Prize Rs.200/-
0710 1398 2384 3075 3606 3608 3937
4614 6192 7360
5th Prize Rs.100/-
0398 1119 1814 2517 5442 7111 7180
7912 8869 9372
6th Prize Rs.50/-
0059 1196 3337 4967 6508 7777 9004
0164 1304 3406 5001 6554 8267 9085
0411 1544 3498 5319 6641 8280 9165
0598 1575 3634 5337 6662 8283 9208
0621 1791 3716 5363 6944 8330 9258
0650 1897 3981 5425 7114 8444 9403
0719 2174 4048 5478 7170 8551 9465
0735 2577 4292 5613 7207 8615 9614
0776 2714 4298 5771 7309 8644 9617
0809 2729 4409 5786 7337 8653 9636
0945 2825 4581 5847 7455 8721
0960 3011 4764 5869 7456 8745
1131 3031 4828 6044 7496 8871
1155 3051 4848 6070 7503 8917
1158 3293 4894 6395 7528 8960

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 415236
2nd Prize Rs.7000/- 71221
3rd Prize Rs.3500/-
06420 51358 57681 60391 60633
60792 61359 78577 80058 98258
4th Prize Rs.200/-
0382 0444 1811 2405 4694 5294 5808
7442 7731 9223
5th Prize Rs.100/-
0072 0381 2026 2502 2595 6573 7492
7923 9073 9889
6th Prize Rs.50/-
0112 1587 2510 4121 6304 7621 9236
0181 1603 2721 4405 6342 7733 9330
0342 1662 3028 4613 6555 7796 9399
0433 1807 3071 4727 6825 7811 9420
0592 1836 3205 4977 6847 7864 9475
0629 1910 3308 5232 6946 7988 9506
0641 1935 3422 5287 6951 8081 9538
0646 2009 3625 5479 6953 8173 9547
0757 2016 3789 5508 6973 8548 9747
0845 2048 3822 5582 7059 8596 9784
0906 2077 3911 5664 7128 8836
0917 2155 3955 5768 7248 8946
1118 2248 4009 5788 7426 8954
1542 2300 4043 6078 7435 8981
1585 2350 4182 6108 7613 9008

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 948222
2nd Prize Rs.7000/- 50841
3rd Prize Rs.3500/-
25595 28506 32540 44648 64509
66958 72042 82874 95917 97648
4th Prize Rs.200/-
0158 1237 1245 2049 2338 3331 6384
8368 9315 9982
5th Prize Rs.100/-
0015 2041 3193 3251 4364 4386 4688
6859 9431 9981
6th Prize Rs.50/-
0067 1702 3393 5046 6282 7953 9415
0301 1726 3554 5047 6442 7970 9418
0332 1777 3640 5198 6586 7989 9567
0428 1874 3704 5246 6702 8003 9580
0456 2014 3919 5265 6734 8129 9610
0961 2187 3922 5307 6804 8169 9649
1021 2230 4007 5349 6946 8327 9812
1036 2241 4016 5357 6962 8335 9905
1101 2355 4037 5379 7047 8526 9939
1182 2465 4067 5688 7055 8673 9966
1288 2891 4491 5764 7212 8699
1446 3126 4629 6053 7511 9114
1455 3256 4770 6118 7551 9189
1498 3344 4872 6127 7800 9203
1679 3359 4944 6280 7898 9240

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 649430
2nd Prize Rs.7000/- 36908
3rd Prize Rs.3500/-
12347 22953 32971 34760 52507
58665 63374 79837 82925 92427
4th Prize Rs.200/-
0245 1004 1343 1847 2555 5989 6634
7614 8618 9811
5th Prize Rs.100/-
1812 2348 3733 4121 4504 7389 7779
8116 9007 9608
6th Prize Rs.50/-
0007 1870 3221 4555 5875 7499 8786
0085 1878 3406 4581 5996 7547 9065
0202 1940 3427 4670 6085 7736 9277
0390 1956 3501 4765 6325 7762 9428
0466 1998 3556 4860 6393 7821 9661
0689 2090 3685 4992 6452 7940 9719
0837 2167 3707 5411 6654 7978 9806
0893 2273 3807 5444 6723 8151 9957
1061 2421 3858 5557 6819 8226 9968
1242 2478 3897 5600 6885 8242 9994
1270 2559 3941 5625 6923 8249
1468 2905 4198 5628 6933 8357
1503 2961 4320 5634 6937 8462
1601 2970 4444 5734 7273 8493
1669 3186 4474 5767 7293 8580

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 338421
2nd Prize Rs.7000/- 67392
3rd Prize Rs.3500/-
12959 14298 22196 37152 74789
75792 76856 77174 79073 91463
4th Prize Rs.200/-
0087 0148 2334 2359 7576 7867 9115
9293 9397 9541
5th Prize Rs.100/-
0608 1724 2011 2337 2421 3447 4470
7180 8078 9172
6th Prize Rs.50/-
0143 1528 3218 5102 6508 7578 9245
0181 1669 3249 5280 6594 7685 9355
0218 1695 3402 5291 6644 7766 9491
0246 1732 3499 5393 6694 8054 9798
0355 1807 3709 5427 6698 8116 9880
0387 1880 3785 5493 6725 8145 9898
0455 2274 3795 5604 6843 8318 9936
0481 2325 4112 5676 7298 8393 9948
0622 2439 4235 5752 7319 8555 9963
1007 2591 4240 5800 7324 8629 9971
1119 2798 4349 6033 7373 8724
1196 2891 4533 6192 7449 8778
1200 2910 4849 6311 7458 9033
1340 2969 4905 6476 7465 9041
1509 3124 4974 6501 7569 9116

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 449749
2nd Prize Rs.7000/- 73316
3rd Prize Rs.3500/-
16166 27651 38240 49178 51484
62547 73728 84511 84734 95439
4th Prize Rs.200/-
0288 2473 2675 3309 3545 3722 4124
5563 5901 6103
5th Prize Rs.100/-
1510 1544 1889 2919 3616 3729 5596
7735 8955 8974
6th Prize Rs.50/-
0158 1880 3339 4853 6312 7824 9583
0208 1897 3399 4926 6372 8062 9587
0228 2118 3775 4960 6398 8158 9627
0280 2182 3837 5148 6493 8241 9674
0335 2185 3880 5151 6607 8422 9687
0449 2278 3921 5209 7000 8656 9691
0493 2691 3968 5274 7027 8854 9703
0767 2842 3979 5360 7272 8862 9741
0906 2871 4009 5696 7519 8881 9905
0975 3015 4045 5880 7636 8896 9950
1330 3060 4143 5908 7653 8905
1333 3091 4276 6053 7672 9004
1520 3134 4564 6109 7729 9064
1623 3135 4831 6163 7754 9103
1660 3203 4858 6275 7774 9357

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 126123
2nd Prize Rs.7000/- 59813
3rd Prize Rs.3500/-
15235 15637 26415 37796 48632
59158 61159 72799 83385 94721
4th Prize Rs.200/-
0894 2754 4224 4980 5362 5874 8254
9274 9807 9830
5th Prize Rs.100/-
0374 2427 2638 3295 3949 4111 6024
6932 7101 7189
6th Prize Rs.50/-
0065 1283 2584 4802 6121 7572 9049
0313 1343 2766 4847 6160 7620 9171
0339 1430 2847 4964 6184 7702 9189
0366 1701 2884 5028 6211 7703 9247
0475 1721 2895 5041 6388 7975 9345
0477 1833 3003 5319 6422 8049 9405
0537 2020 3463 5385 6665 8200 9433
0624 2066 3558 5407 6750 8202 9538
0803 2179 3582 5585 6757 8209 9602
0992 2278 3605 5601 6760 8277 9856
1003 2365 3677 5633 6784 8333
1057 2394 4064 5749 6791 8437
1062 2414 4259 5855 7289 8600
1099 2508 4312 5957 7311 8726
1202 2543 4616 5993 7464 8996

# హైకోర్టు తిరస్కృతి

>>వాదులు వాదించారు.ఈ అంశాన్ని విచారించిన ఏపీ హైకోర్టు ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం హైకోర్టు చేసింది.మరో వైపు వైకాంగ్రెస్ రేబల్స్ స్పీకరు నిర్వహించిన విచారణకు హాజరయ్యారు. అంశంపై వైకాంగ్రెస్ రేబల్ ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ స్పీకరు తమపై ఫిర్యాదు చేసిన ప్రభుత్వవిప్ ప్రసాద్‌రాజును విచారణకు పిలవకపోవడాన్ని తప్పుపట్టామన్నారు.

# వచ్చే 27న పోలింగ్

>> కోసం వచ్చేనెల 8వ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. 15వ తేదీవరకూ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అని ఇసి వెల్లడించింది. వచ్చేనెల 16వ తేదీ నామినేషన్ల పరిశీలన జరగనుండగా నామినేషన్‌పత్రాల ఉపసంహరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరితేదీ అని పేర్కొంది. చివరికి వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఆరోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరుగుతుంది. ఓటింగ్‌పూర్తయిన వెంటనే అదేరోజు లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు వెల్లడిస్తారు. ఇక ఈఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎక్కువస్థానాలున్న రాష్ట్రంగా పదిస్థానాలతో ఉత్తరప్రదేశ్ తొలిస్థానంలో ఉంది. బీహార్‌లో ఆరు,మహారాష్ట్రలో ఆరు, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, మధ్యప్రదేశ్ ఐదు, గుజరాత్ నాలుగు, కర్ణాటక నాలుగు ఒడిశామూడు, రాజస్థాన్ మూడు, తెలంగాణ మూడు, ఆంధ్రప్రదేశ్‌లో మూడుస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో ఒక్కోరాజ్యసభ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తుంది. వీటిని భర్తీచేసేందుకే ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.తెలుగురాష్ట్రాల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్‌ల పదవీకాలం ముగుస్తుంది. ఎపినుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడినడప్రభాకర్‌రెడ్డిలపదవీకాలం ముగియనుంది. దీనితో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

>> వైఎస్సార్సీ పేటిఎం బ్యాచ్‌కు ఏమైనా అనుమానం ఉంటే మీ పిల్లలను అడగండి. వారు కూడా నా లబ్ధిదారులే అని చంద్రబాబు అన్నారు.

**'ఖబడ్దార్ వైఎస్సార్సీ నేతలారా ?.. ఆడబిడ్డల జోలికొస్తే తోలుతీస్తా '**

నిన్ననే మాచర్లలో దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు వేధించారు కొట్టారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. ఆ బాధలు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సైకో పాలనలో బలవంతపు మరణాలు లెక్కలేనన్ని జరిగాయి. నీ దగ్గర అధికారం ఉందని తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నావ్. ఇలాంటి వారిని చాలా మందిని చూశాను. కాలగర్భంలో కలిసిపోవడం గ్యారంటీ.అనంతపురంలో ఒక మహిళను వైఎస్సార్సీ నేత నటరాజ్ కోరిక తీర్చమని వేధించాడు. అందుకు ఒప్పుకోలేదని నడిరోడ్డుపై కొట్టాడు. మరో వైఎస్సార్సీ నేత సంక్షేమ పథకాలు ఇవ్వమంటే పడుకుంటావా అని అడిగాడు. ఆంబోతుల మాదిరిగా వైఎస్సార్సీ నేతలు ఊరిమీద పడ్డారు. నా ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ జగన్ రెడ్డి అని హెచ్చరించారు.

**' తెలుగుదేం గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ ..!**

వైఎస్సార్సీలో తిరుగుబాటు మొదలైంది. ఆ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా నేతలు భయపడి పారిపోతున్నారు. 68 మందిని తీసేశారు. అందులో 29 మందికి సీట్లు గల్లంతు. బదిలీలు చేసేస్తున్నారు నేతలను. నా రాజకీయ జీవితంలో నేతల బదిలీ ఎప్పుడూ చూడలేదు. ఒక ఊరి చెత్త ఇంకో ఊరిలో వేస్తే బంగారం అవుతుందా 49 మంది బడుగు, బలహీన వర్గాల నేతలను, 11 మంది దళితులు, నలుగురు బిసిలను దూరం పెట్టారు. మీ సీటుకో దండమని 4గురు ఎంపీలు పారిపోయారు. మనం గేట్లు ఓపెన్ చేస్తే వైఎస్సార్సీ ఖాళీ. ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు.తానేటి వనిత, చెల్లని వేణుగోపాల్, ఆదిమూలపు, మేరుగ, గుమ్మనూరు, జోగి, ఉషశ్రీ చరణ్ సహా 10 మంది మంత్రులు అవుటయ్యారు. గేమ్ ఈజ్ ఓవర్ తమ్ముళ్లా గుడివాడ 10 మంది మంత్రులు అవుట్.

**'వచ్చేది మన ప్రభుత్వమే'**

మన ప్రభుత్వం వచ్చాక రాజమండ్రిని టూరిజనం హబ్‌గా తయారు చేస్తాను. ధాన్యం రైతులను, ఆక్వా రైతులను ఆదుకుంటాం. రోడ్లు బాగుచేస్తాం. ఉచిత ఇసుక తెస్తా. పంట కాలువలు ఆధునీకరిస్తా. కలియుగ భస్మాసురుణ్ణి తరిమికొడదాం. ఎంపీ జయదేవ్.. రాజకీయ విరామం కోరాడంటే అర్థం చేసుకోండి. సైకో దెబ్బకు అందరూ పారిపోతున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిద్దాం. 72 రోజుల్లో జరిగే ఎన్నికల్లో వజ్రాయుధం లాంటి మీ ఓటుతో భస్మాసురుడిని తుదముట్టించండి. నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు. సైకో పాలన పోవాలి. సైకిల్ పాలన రావాలి. అన్నదాతల సంక్షేమం కోసం, మన బిడ్డల ఉద్యోగాల కోసం జీవనాడి పోలవరం కోసం, గంజాయి లేని సమాజం కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం, రాతియుగం పోవాలి - స్వర్ణయుగం రావాలి. తెలుగుదేశం - జనసేన ఐక్యత వర్ధిల్లాలి అని చంద్రబాబు నాయుడు రా కదలిరా సభలో పిలుపునిచ్చారు.

### వారం - వర్జ్యం

తేది : 30-01-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.8.55, ఉత్తర రా.08.05
వ.ఉ.07.33-09.21, దు.ఉ.9.04-9.49
2) రా.10.41-11.26,
శుభసమయం ఉ.7.30-8.10
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

### రాశిఫలం

**మేషం**: వృత్తి, ఉద్యోగ వ్యాపారములలో గల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**వృషభం**: శత్రువులను బాధించడానికి పరోక్షంగా మీ పరపతిని ఉపయోగిస్తారు.

**మిథునం**: సెల్ఫ్‌డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం శ్రేయస్కరం. ధనం అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం**: స్నేహితుల లోపాలను సరిదిద్దుతారు. వ్యక్తిగత విషయాలకు ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం**: కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కన్య**: అధికంగా లాభం వచ్చే దీర్ఘకాలిక వ్యాపారాలలో ధనాన్ని మదుపు చేస్తారు. రుణాలు చేస్తారు.

**తుల**: ఆనందమైన వాతావరణం నూతనోత్సాహాన్ని ఇస్తుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం**: కుటుంబంలో ఐకమత్యత మానసిక ప్రశాంతతను ఇస్తుంది. శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు**: యోగాభ్యాసం ప్రకృతి వైద్యం ప్రత్యేకంగా ఆకర్షిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మకరం**: వ్యాపారంలో కొటేషన్ లాభాలు బాగుంటాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం**: ప్రజాసంబంధాలను బలపరచుకోవడానికి మరింత శ్రమిస్తారు. వస్త్ర లాభాలు.

**మీనం**: బంధువుల ద్వారా ధన, ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనం.

- శ్రీమతి [illegible], హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

30-1-2024 మంగళవారం సంపుటి: 29 సంచిక: 360 పేజీలు: 10+4 వెల: 6.50


చిన్నారులపై 96% పెరిగిన లైంగిక హింస కేసులు 5

పిల్లల రిపోర్ట్ కార్డు.. మీ విజిటింగ్ కార్డు కాదు: పిఎం



## ఏడు రోజుల్లో సిఎఎ అమలు చేస్తాం

### కేంద్ర మంత్రి శంతనూ ఠాకూర్

**పశ్చిమబెంగాల్, జనవరి 29:** వారం రోజుల్లో దేశవ్యాప్తంగా పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) అమలు చేస్తామని కేంద్ర నౌకాయాన శాఖ సహాయ మంత్రి శాంతనూ ఠాకూర్ సోమవారం వ్యాఖ్యానించారు. ఆయన పశ్చిమబెంగాల్‌లో దక్షిణ 24 పరగణాల జిల్లా కాక్‌ద్వీప్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'కేవలం మన రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా రానున్న వారం రోజుల్లో సిఎ అమల్లోకి వస్తుందని నేను హామీ ఇస్తున్నా. ముఖ్యమంత్రి మాత్రం 1971 తర్వాత భారత్‌కు వచ్చినవారు, ఆధార్‌కార్డులు, ఓటర్ ఐడీలు ఉన్న వారు దేశ పౌరులే అని చెబుతున్నారు. మతువా కులానికి చెందినవారు బిజెపికి మద్దతు ఇస్తున్నారని వేల మందికి ఓటర్ ఐడీలు జారీ చేసేందుకు తిరస్కరించారు. ఇది వారి రాజకీయ అజెండాకు పనికి వస్తుంది. 1971 తర్వాత వలస వచ్చినవారి జీవితాలు బాగుపడటానికి పౌరసత్వం ఉపయోగపడుతుంది. అందుకే సిఎఎను తీసుకొచ్చింది' అని పేర్కొన్నారు. ఆయన పశ్చిమబెంగాల్‌లోని బంగాన్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ మతువా తెగ ప్రజలు ఎక్కువగా ఉంటారు. నవంబర్‌లో కోల్‌కతాలో జరిగిన ఓ సభలో సిఎఎను అమలుచేసి తీరతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. దీనిని ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ప్రచార ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బుజ్జగింపు రాజకీయాలు, సరిహద్దు చొరబాట్లు, అవినీతి, రాజకీయ హింస వంటి జాడ్యాలతో రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. తాజాగా అమిత్‌షా వ్యాఖ్యలను శాంతనూ పునరుద్ఘాటించారు. బిజెపి తన రాజకీయ అజెండా కోసం పౌరసత్వ సమస్యను స్వప్రయోజనాలకు వాడుకుంటోందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కౌంటరిచ్చారు.

# ఆచితూచి ఎంపికలు!



## ఎంపీలు, ఎమ్మెల్యేలతో చర్చల్లో సిఎం జగన్ బిజీబిజీ

### సిఎం కార్యాలయానికి క్యూకడుతున్న నేతలు

### అందరితో ఆంతరంగికంగా మాట్లాడుతున్న సిఎం

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో సిఎం జగన్ సోమవార పూర్తి బీజీ,బీజీగా ఉన్నారు.వివిధ ప్రాంతాల నుంచి పిలుపులందకుని, గతంలో మరో నియోజకవర్గ ఇన్‌చార్జీలు బాధ్యత అప్పగించిన వారు,తమ విషయంలో పునరాలోచన చేయాలంటూ స్వచ్ఛందంగా సిఎం జగన్ కార్యాలయానికి తరలిచ్చారు.క్యూలు కట్టి వరుసగా ఆయనను కలుసుకున్నారు.గతంలో వచ్చిన విమర్శలకు భిన్నంగా సిఎం జగన్ వచ్చిన వారందరితో మాట్లాడుతున్నారు.ఈ రోజు ఉదయం నుంచి సిఎం క్యాంపు కార్యాలయం వద్ద రద్దీ కన్పించింది.సీఎంవో వచ్చిన వారిలో ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్,సుచరిత, అన్నాబత్తుని శివకుమార్, రీజనల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, ఎంపి మోపీదేవి వెంకటరమణ, మంత్రి జోగి రమేష్,అవనిగడ్డ ఎంఎల్ఏ సింహాద్రి రమేష్ తదితరులు వచ్చారు. సిఎం జగన్ అందరితో అత్యంత అంతరంగిక మాట్లాడినట్లు చెబుతున్నారు.

ఒక దశలో సిఎం జగన్ మంత్రి జోగి రమేష్‌ను తీవ్రంగా మందలించినట్లు సమాచారం. తరచు పిల్లచేష్టలు మానుకోవాలని ఆయన గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంటున్నారు.నీకు పెనమలూరు బాధ్యతను అప్పగిస్తే మళ్లీ మైలవరం కావాలని అనుచరులతో లొల్లి పెట్టడమేమిటని అడిగినట్లు చెబుతున్నారు.నేను అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకుంటానన్నట్లు చెబుతున్నారు,నెల్లూరు జిల్లా కీలకంగా వ్యవహరించే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఎంఎల్ఏ సీటుకు బదులు నరసరావుపేట ఎంపి అభ్యర్థిగా నిలుపుతారని సమాచారం.అనిల్ కుమార్ యాదవ్ మాత్రం జగన్మోహన్ రెడ్డికి అత్యంత విశ్వాసపాత్రుడిగా జగన్ సైనికుడిగా నిలుస్తారన్న పేరుంది. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. 2019లో మాజీమంత్రి నారాయణను ఓడించిన అనిల్‌కు మంత్రి పదవి కూడా దక్కింది. మరోసారి నారాయణ టిడిపి నుంచి బరిలోకి దిగనున్నారు. రెండోసారి నారాయణపై విజయం సాధించడంతో పాటు హ్యాట్రిక్ కొట్టాలన్న కసితో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. అలాంటి సమయంలో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. గుంటూరు జిల్లా నరసరావుపేట ఎంపీగా బిసిని నిలబెట్టాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో అక్కడ అన్ని విధాల సరిపోయే అభ్యర్థిగా మాజీమంత్రి అనిల్ కుమార్‌ను అభ్యర్థిగా నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిచయం ఉన్న నేతగా అనిల్ అక్కడ పోటీచేస్తే లోక్‌సభతో పాటు ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలపై కూడా అనుకూలంగా ఉంటుందన్న వ్యూహంతో ఈ నిర్ణయం తీసుకుంది.మూడోసారి గెలుపు కోసం మొత్తం వర్కవుట్ చేసుకున్న అనిల్ అధినేత జగన్ కోరడంతో కాదనలేక నర్సారావుపేట నుంచి పోటీకి ఒప్పుకు >>2




పిటిషన్లలో

## కులం, మతం ఇక ఆపండి

### హైకోర్టులకు సుప్రీం ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానాల్లో దాఖలు చేస్తున్న పిటిషన్లలో కులం, మతం వివరాలను ప్రస్తావించడం పట్ల అసహనం వ్యక్తంచేసింది. పిటిషన్లలో వాటి ప్రస్తావనను కోరటం నిలిపివేయాలని రాష్ట్రాల హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసి కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ ఆదేశాలతో కులం, మతంపేర జరుగుతున్న అరాచకాలకు కొంతైనా బ్రేక్ పడే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ డివిజన్ బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒక వైపా >>2



## 56 'పెద్దల' సీట్లకు

# వచ్చే 27న పోలింగ్

### రాజ్యసభ ఎన్నికల షెడ్యూలు విడుదలచేసిన ఇసి

### రెండు తెలుగు రాష్ట్రాలలో 6 స్థానాలకు ఎన్నికలు

**న్యూఢిల్లీ / హైదరాబాద్ జనవరి 29:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు ముందురాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఖాళీఅవుతున్న రాజ్యసభ స్థానాలను భర్తీచేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్‌తో గడువుముగియనున్న రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూలును విడుదల చేసింది. 15 రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 56 స్థానాలకు సంబంధించి ఎన్నికలతేదీలను ప్రకటించింది. వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఈ షెడ్యూలులో తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరుస్థానాలకుకూడా ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణనుంచి మూడు, ఎపినుంచి మూడు స్థానాలున్నాయి. ఏప్రిల్ నెలతో రాజ్యసభలో 56 స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూలు విడుదల చేసింది. ఫిబ్రవరి 27వ తేదీ 56 స్థానాలకు పోలింగ్ జరుగుతుందని ఇందు >>2

రాష్ట్రంలో ఉన్నది

# బిజెపి ప్రభుత్వమే



సోమవారం కర్నూలులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

### మోడీ, జగన్ లోపాయికారీ ఒప్పందం

### ప్రత్యేక హోదాను బిజెపికి అప్పగించిన చంద్రబాబు, జగన్

**- పిసిసి చీఫ్ షర్మిల**

**కర్నూలు కలెక్టరేట్, జనవరి29, ప్రభాతవార్త:** నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తేవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ చివరిగా సోమవారం కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని కర్నూలులో పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా సాయంత్రం స్థానిక కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు, బిజెపి ప్రభుత్వాలపై భారీగా విమర్శలు చేశారు.

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తింపుతో వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు ఈ రోజు ఆ ప్రభుత్వాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి తాకట్టుపెట్టారని ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తుంది వైఎస్సార్సీ ప్రభుత్వం కాదని బిజెపి ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు.కేవలం జగన్‌మోహన్‌రెడ్డి వారి కేసుల నిమిత్తం ఎపి ప్రజల ఆత్మాభిమా >>2

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

### జగన్ పాలనా బాధితులంతా నా స్టార్ క్యాంపెయినర్లు

### కోడికత్తి శ్రీను జైల్లో, బాబాయి హంతకులు బయట.. సామాజిక న్యాయమా?

### రాజమండ్రి 'రా కదలిరా' సభలో చంద్రబాబు



సోమవారం రాజమండ్రిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ గేమ్ ఓవర్.. టిడిపి గేట్లు తెరిస్తే వైఎస్సార్సీ ఖాళీ అని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ పాలనలో నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు అని ఆయన ప్రకటించారు. జగన్ సామాజిక న్యాయం అంటాడు.. మళ్లీ రాష్ట్రం అంతా తన వర్గానికి చెందిన సామంతులతో పాలన చేస్తాడు అని ముఖ్యమంత్రిపై చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. 10వ తరగతి విద్యార్థి బిసి బిడ్డ అమర్నాథ్‌ను చంపిన వాళ్లు బయట తిరగడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. కోడికత్తి శ్రీను జైల్లో .. బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా అని జగన్‌ను ప్రశ్నించారు.

రాజమండ్రి రూరల్‌లో జరిగిన రా కదలి రా సభలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చంద్రబాబు మండిపడ్డారు. పలు ప్రశ్నలతో జగన్‌ను నిలదీశారు. ఈ రోజు రాజమండ్రి రంకేసింది. రాజమహేంద్రవరం దద్దరిల్లింది. త్వరలో మంచి రోజులు వస్తాయి. టిడిపి-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు. రాజమండ్రికి రాజమహేంద్రవరం అని పేరు పెట్టింది నేనే. కందుకూరి వీరేశలింగం ఈ గడ్డపై నుంచే సంస్కరణలు ప్రారంభించారు. సైకో జగన్‌రెడ్డి నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఆనాడు నేను దూరదృష్టితో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందంటే అందుకు తెలుగుదేశం పార్టీ వేసిన పునాదులే కారణం. నేనిచ్చిన ఐటీ ఆయుధంతో తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండగా స్థిరపడ్డారు. ఈ >>2

### వైఎస్సార్సీ ఎమ్మెల్యేల పిటిషన్‌పై స్టేకు

## హైకోర్టు తిరస్కృతి

### విచారణ వచ్చే 26కు వాయిదా

**విజయవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్పీకరు తమ్మినేని సీతారామ్ తమకు జారీ చేసిన అనర్హత అంశానికి సంబంధించి నోటీసులను సవాల్‌చేస్తూ వైకాంగ్రెస్ రేబల్ ఎంఎల్ఎ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది,తదుపరి విచారణను 26కు వాయిదా వేసింది.ఉండవల్లి శ్రీదేవి,ఆనం రామనారాయణరెడ్డి,మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ఈ పిటిషన్ వేసారు. శాసనమండలిలో రెబల్ అభ్యర్ది అనర్హత పిటిషన్‌పై మండలి చైర్మన్ విచారణకు హాజరు కానని ప్రకటించిన సి.రామచంద్రయ్యకు ఈ అంశంపై హైకోర్టు ఆశ్రయించారు.నలుగురు ఎంఎల్ఏలు,ఎమ్మెల్సీ లంచ్‌మోషన్ పిటిషన్లపై విచారించింది.తమను ఉద్దేశపూర్వకంగా అనర్హత నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్సీలు తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.తమ వాదన వినడానికి సమయం ఇవ్వలేదని ఎమ్మెల్యేలు న్యాయవాదులద్వారా హైకోర్టు తెలిపారు. నోటీసులు ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్దమని ఎంఎల్ఏల న్యాయ >>2



### ఖాకీ దుస్తులు వేసుకుని రాజకీయాలు

## చేస్తారా?

**- లోకేష్ సూటి ప్రశ్న**

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. మాచర్ల నియోజకవర్గంలో కొందరు పోలీసులు, ఎమెల్యే పిన్నెల్లిరామకృష్ణారెడి ప్రైవేటు సైన్యంలా మారిపోయి బలహీనవర్గాలపై మారణహోమం సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.. మాచర్ల నియోజకవర్గం వెల్లు >>2

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా బంగారు మంగళ సూత్రాలను తయారుచేసి, స్వామి వారి పాదాల చెంత ఉంచి వెంకన్న ఆశీస్సులు పొందిన తరువాత భక్తులకు విక్రయించాలని టిటిడి పాలక మండలి నిర్ణయించింది. 5గ్రాములు, 10గ్రాములు బరువుతో తయారుచేయనున్న ఈ మంగళసూత్రాలను నాలుగైదు నమూనాల్లో(డిజైన్లలో) సిద్ధం చేయాలని చూస్తున్నారు. వీటితో బాటు బంగారు లక్ష్మీకాసులను కూడా తయారుచేసి భక్తులకు విక్రయించాలని తీర్మానించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా విక్రయించేందుకు చూడాలని ధర్మకర్తలమండలి పేర్కొంది. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 2024-25 వార్షిక బడ్జెట్‌కు సంబంధించిన టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,బోర్డు సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సమావేశంలో చర్చించి



**భక్తులకోసం తయారు చేయాలని టిటిడి నిర్ణయం**

**ఒరాకిల్‌ఫ్యూజన్‌క్లౌడ్‌తో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం**

**సంభావన వేద అధ్యాపకుల వేతనాలు భారీగా పెంపు**

**పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్‌గా పద్మావతి హృదయాలయం**

**టిటిడి పాలక మండలి నిర్ణయాలు**

తీర్మానించిన అంశాలను మీడియాప్రతినిధులకు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు.టిటిడి హిందూ ధర్మప్రచారంలో భాగంగా మహిళలకు ఐదునమూనాల్లో బంగారు మంగళ సూత్రాలను తయారుచేసి విక్రయించేందుకు నిర్ణయించారు. గతంలో 32వేలమందికి సామూహిక వివాహాలు జరిపించినపుడు మంగళ సూత్రాలు అందిస్తే ఏ ఒక్కరూ మతం మారలేదని, మహిళలకు ఇది స్వామివారికానుక అన్నారు. తిరుమలలో దేవుని లడ్డూప్రసాదం తయారీలో కీలకమైనపోటు కాంట్రాక్టుకార్మికులు 70మంది లడ్డూ ట్రేలు మోసే సెమిస్కిల్డ్, అన్‌స్కిల్డ్ కార్మికులను స్కిల్డ్ కార్మికులుగా మార్పు చేశారు. వీరి వేతనాలను 12,523రూపాయల నుండి 15వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు.

అన్నప్రసాదం విభాగంలో 138మంది క్లీనర్లు, 79మంది వంటమనుషులను స్కిల్డ్ కేటగిరిలోకి మార్చి వారి వేతనాలను 17వేల రూపాయల నుండి 22వేల రూపాయలకు పెంచారు. తిరుపతి అలిపిరిలోని శిల్పకళాశాలలో వివిధ దేవతా మూర్తుల శిల్పాలను >>2

### టెక్నికల్ టెక్స్‌టైల్స్‌కు

## ప్రభుత్వ ప్రోత్సాహం

**- మంత్రి గుడివాడ అమర్నాథ్**

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమైన పరిధిని కలిగిన టెక్నికల్ టెక్స్‌టైల్ ప్రోత్సాహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమచారా సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్‌స మిషన్ లో భాగంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ సోమవారం జాతీయ స్థాయిలో సాంకేతిక వస్త్రాల అభివృద్ధి కోసం విధాన మార్గాల రూపకల్పన ప్రధాన అంశంగా విజయవాడ వేదికగా ఒక రోజు సదస్సు నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అమర్‌నాథ్ మాట్లాడుతూ పారిశ్రామికరంగ అభివృద్ధికి దేశంలోని మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు పారిశ్రామిక కారిడార్లు, సరిపడ సహజ వనరులు మరియు త్వరితగతంగా పరిశ్రమల ఏర్పాటు చేయుటకు క్లియరెన్‌స కోసం సింగిల్ విండో పోర్టల్ ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో నూ కొరత లేదన్నారు.

టెక్నికల్ టెక్స్‌టైల్‌స రంగం రాష్ట్రంలో అభివృద్ధి సాధించేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసారు. అయితే పారిశ్రామిక అభివృద్ధికి విదేశి పెట్టుబడులు అత్యావశ్యకమని, ఈ విషయంలో కేంద్రం మరింత సరళీకృతంగా వ్యవహరించాలన్నారు. ఎగుమతుల పాలసీల విషయంలోనూ మార్పులు అవసరమని అమరనాథ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర జౌళిశాఖ సంయుక్త కార్యదర్శి రాజీవ్ సక్సేనా మాట్లాడుతూ రానున్న కాలంలో దేశాభివృద్ధిలో టెక్నికల్ టైల్స్ రంగం కీలక భూమిక పోషించనుందన్నారు. అయితే ఈ రంగంపై మరింత అవగాహన కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక >>2

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

-ప్రాచీన సూక్తి

# దోషం ప్రకృతిది కాదు.. మనిషిదే!

జలం జీవనాధారం. నీరుఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడు ఎడతెగక పారుఏరు ఉన్నచోటనే ఎంపికచేసుకొని నివాసం ఉండమన్నారు సుమతీశతకకారుడు. స్వాతంత్య్రం వచ్చిన ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశ ప్రజలందరికీ అందించలేక పోతున్నారు. సాగునీటి సంగతిచెప్పాల్సి న పనిలేదు. తెలుగు రాష్ట్రా లకు సంబంధించి గోదావరి, కృష్ణాలాంటి జీవనదులతో పాటు ఉపనదులు, చిన్న, చితక నదులు దాదాపు నలభై వరకు ఉన్నాయి. ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాలసాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. వర్షపునీరు కొన్ని ప్రాంతాల్లో నగరాలను, గ్రామాలను ముంపునకు గురిచేసి ప్రాణాల మీదకుతెస్తున్నది. ప్రతి వర్షాకాలంలోనూ వరదముంపు అనేక ప్రాంతాలకు పొంచిఉండడమే కాక భారీ నష్టాలను చేకూరుస్తున్నది. ఇంకా వేసవి ప్రారంభంకాకముందే శీతాకాలం చివరిదశలోనే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు లాంటి పట్టణాల్లో నాలుగు రోజులకు ఒకసారి మంచినీరు ఇచ్చే దుర్భర పరిస్థితులు జనవరి నుండే ఆరంభమయ్యాయి. శ్రీశైలం నాగార్జున సాగర్‌లలో నీరు అడుగంటుతున్నాయి. ఇక తెలంగాణలో కూడా మహబూబ్‌నగర్,రంగారెడ్డి, ఖమ్మం తదితర జిల్లాల్లో సాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కృష్ణాబేసిన్‌లో ఈ యేడాది ఇరవైఎనిమిది రోజులపాటు మాత్రమే వర్షాలు నమోదయ్యాయి. కృష్ణా బేసిన్‌లో తాగునీటి అవసరాలు తీర్చడానికి పదిటిఎంసిల నీటిని విడుదల చేయించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక నేతలను అభ్యర్థించే ప్రయత్నంలో ఉంది. ఏదో కొన్నిప్రాంతాల్లో తప్ప చిన్న నీటివనరులు అన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాలచరిత్రను పరిశీలించినా కాకతీయులుకానీ, విజయ నగరాధీశుడు శ్రీకృష్ణ దేవరాయల కాలం నుంచి సాగు నీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాము ఖ్యత ఇచ్చారు. వాన నీటిని వృధాపోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని ఒక క్రమబద్ధీకరణద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసినీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటు చేయ దం,అవినిండితే అలుగుద్వారా వీటినిమరో కుంటలోకి ఇలా వరుస కుంటలు,చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వరంగల్‌జిల్లాలోని రామప్ప,పాకాల, లక్నవరం అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లాలోని కంభం, ఖమ్మం జిల్లాలోని పాలేరు తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న రైతులను భాగస్వాములనుచేస్తూ నీటివనరులను కాపాడుకునేవారు. మొత్తం మీద నాటి పాలకులకు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాయనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవసాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్న నీటివనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కొంతమేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు.తెలుగురాష్ట్రాల్లో దాదాపు 15వేలకుపైగా చెరువులు ఉన్నట్లురికార్డులు చెప్తున్నాయి.పంచాయతీరాజ్ పరిధిలోను మరో లక్షాఅరవైఐదు వేల వరకు చిన్ననీటి వనరులు ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నారు.వీటివల్ల సాగయ్యే భూమితక్కువే అయినా భూగర్భజలాలను రీచార్జ్ చేసే ఊటచెరువులుగాఇవిఎంతో ఉపయోగపడేవి. ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు తేడా కన్పిస్తున్నది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమనేది అందరికి తెలిసిందే. కుంటలు,చెరువులు, లోతట్టుభూములు,నిరుపేదలకు సాగుకు అనుమతిఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి,ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనా విధానానికి అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలిచ్చినట్టు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనవాసాలు విస్తరించే కొద్దీ కుంటలస్థానంలో ప్లాట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్న నీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొకపక్క భూగర్భజలాల వాడకం పెరగడం,ఈ కుంటలు కనుమరుగుకావడంతో నీటి కొరత తీవ్రమైంది.ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. అది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. తెలంగాణలో మిషన్ కాకతీయ ద్వారా కొంతమేరకు కుంటలు మరమ్మత్తులు చేయించినా ఆ ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరిగాయనే చెప్పొచ్చు. కానీ చిన్ననీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సి న బాధ్యత పాలకులపై ఉంది. కమిటీలతో, ప్రకటనలతో సరిపెట్టకుండా ఆచరణలో చూపించాలి.తరతమ భేదం లేకుండా ఎంతటి పెద్ద వారికి చెందిన ఆక్రమణలైనా నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. చిన్న నీటి వనరుల పరిరక్షణలో ఆయా పరిధిలోని రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఆనాడు ప్రజల భాగస్వా మ్యంతోనే విజయం సాధిస్తే నేడు అదిలోపించడంతో ప్రకృతిది పైచేయి అవుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

అందరికీ ఆశయాలుంటాయి. కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### రక్షణ కల్పించాలి

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ క్యాంపస్ అయినటువంటి సికింద్రాబాద్ పిజి కళాశాలలో అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి రెండు రోజుల క్రితం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండేవారిని భయభ్రాంతులకు గురి చేసిన ఘటన ప్రభుత్వ వసతి గృహాల్లో కొరవడిన రక్షణ చర్యల నిర్లక్ష్యానికి ఇది నిలువుట్టదం. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితే కానీ ప్రభుత్వంసమస్య పరిష్కారానికి సరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి. రాత్రి సమయాల్లో కూడా తగినసెక్యూరిటీ సిబ్బందిని నియమించి భద్రత చర్యలను కట్టుదిట్టం చేయాలి. అలాగే హాస్టల్స్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. రాత్రివేళ్లలో పోలీసు అధికారులు పెట్రోలింగ్ చేస్తూఉంటే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### వృద్ధిరేటు పెరిగితే ఉపాధి పెరుగుతుందా?

నిజమే గత బడ్జెట్‌లో ప్రభుత్వం కేపిటల్‌ని పెంచినంత మాత్రాన ఉపాధి అవకాశాలు పెరగలేదు అని గణాంకాలు చెబుతున్న తరుణంలో నిరుద్యోగం తొమ్మిది శాతానికిపైన తచ్చాడుతున్న సమయంలో ప్రభుత్వం పెట్టుబడిగా పది లక్షలకోట్లు పెట్టడంవల్ల వచ్చిన మార్పేమీలేదు.ఒకవేళ పెట్టుబడి మాత్రంఫలిస్తే దేశంలో ఉపాధి పెరిగి నిరుద్యోగం తగ్గాలి.కానీ అదేమీ జరగడంలేదు.యూపిఏ పాలనలో 8 శాతంగాఉన్న వృద్ధిరేటు ఇప్పుడు బిజెపి పాలనలో ఆరు శాతానికి మించడం లేదు అంటే ఏమైనట్టు. గత కొద్దిరోజులుగా సజావుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ నేడు ఎందుకు వెనుకబడిపోతోంది అంటే యుద్ధాల వల్ల కూడా కావొచ్చు.

-భారత అవినాష్, జనగామ

### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని,సర్వమానవ సమానత్వమని వింటూ నేడున్నాం.పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకుంది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి,ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు ఈ పరిస్థితిని చక్కదిద్దాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### అందరికి ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. విద్యుత్‌శాఖ దగ్గర నెలకు 200 యూనిట్లు లోపువాడే సర్వీస్‌ల వివరాలు అందుబాటులో ఉన్నాయి. ఆ సమాచారం ఆధారంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం పెల్లుబికి గత ప్రభుత్వానికి పట్టినగతే ఈ ప్రభుత్వానికి పడుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ఇజ్రాయెల్‌కు టెడ్రోస్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అయిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ గాజ పరిస్థితి చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు.అతను పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని నిరసిస్తున్నారు. యుద్ధం ఎటువంటి సమస్యలు పరిష్కరించదు సరి కదా అది ఇంకా ఆజ్యం పోస్తుంది. సమస్య సమసిపోవాలంటే కాల్పుల విరమణ శ్రేయస్కరం. యుద్ధాలు, కాల్పులు అనేవి అతి భయంకర స్థితికి పౌరులను తీసుకుపోతాయి. నిత్యావసరాలు దొరకవు.పసిపిల్లలు ఆకలితో అల్లాడుతారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పరిస్థితి చూడలేం. అంటూ ఆయన స్వయంగా తను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. చర్చలు ఫలవంతం కాకపోతే ఏదేశమైనా విపత్కర పరిణామాలకు లోనుకాక తప్పదు.

–కనుక ఎల్లారెడ్డి, అమెరికా

### బిటి రోడ్డు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టిరోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. ప్రజలు ఎక్కువగా ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాబట్టి ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చుటకు అధిక నిధులు విడుదల చేయాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ‘కూటమి’లో బీటలుతో ఏదీ గెలుపుదారి?

**బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతో పాటు,నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతల లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచి చూద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

గత రెండు లోక్‌సభ ఎన్నికలలో గెలిచి మూడోసారి గెలుపు దిశగా అడుగులు వేస్తున్న భారతీయ జనతాపార్టీ గెలుపుని అడ్డుకొని 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేయాలని కాంగ్రెస్‌పార్టీ యూపిఏలోని తన భాగస్వామ్యపక్షాలతో కలిసి బిజెపిని వ్యతిరేకిస్తున్న మరి కొన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కూటమిలో వామపక్షాలు జనతాదళ్ యునైటెడ్ టిఎంసి ఆమ్‌ఆద్మీపార్టీ సమాజ్ వాదిపార్టీ, ఆర్‌ఎల్‌డి లాంటి పార్టీల చేరికతో కూటమి బలం పెరగడమే కాదు భారతీయ జనతాపార్టీకి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడుతుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమైనాయి. భారతీయ జనతాపార్టీని ఓడించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ కూటమిని ముందుండి నడిపించడంలో కూటమిలోని పార్టీలు సమన్వయం చేసుకుని గెలుపు వ్యూహాలను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ విఫలమైనట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ సహజ నాన్చుడు ధోరణి మిత్ర ధర్మం పాత్ర ధర్మం పాటించడంలో వైఫల్యం తాను బలపడుతూ మిత్రపక్షాలను బలోపేతం చేసే రాజకీయవ్యూహం కొరవడటం వలన విసుగు చెందిన కీలక భాగస్వామ్య పక్షాలైన సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో పాటు నితీష్‌కుమార్ కూడా ఇండియా కూటమి నుండి వైదొలిగి భారతీయ జనతాపార్టీతో జతకట్టాలనే ఆలోచన చేస్తుండటంతో కూటమిలో బీటలు ఏర్పడటమే కాదు కూటమి బలహీనపడే అవకాశాలు కూడా కనపడుతున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలు17వ లోక్‌సభలో దరిదాపు 142 మంది లోక్‌సభ సభ్యుల బలాన్ని కలిగి ఉంది. ఈ బలాన్ని సరిగ్గా రెట్టింపు చేసుకోగలిగితే ఇండియా కూటమి కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవచ్చనేది అంచనా. దక్షిణాదిలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్నాటక, తెలంగాణలోని 105లోక్‌సభ స్థానాలలో కూటమి బలంగా కనిపించడమే కాదు. మెజార్టీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోగలుగుతుంది. బీహార్, జార్ఖండ్‌లో ఉన్న 54 లోక్‌సభ స్థానాలలో కూడా కూటమి తన బలాన్ని పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బెంగాల్, మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న 49లోక్‌సభ స్థానాల్లో తన బలాన్ని నిలుపుకోగలిగి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ తన లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే పంజాబ్, ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా తన లోక్‌సభ స్థానాలను మెరుగుపరచుకోగలిగితే ఇండియా కూటమి బలమైన కూటమిగా ఆవిర్భవించే అవకాశాలున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్యపార్టీలు కలిసికట్టుగా నిలబడితే వందలకు పైగా లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీతో పోటీ పడగలుగుతాయి. రాజకీయంగా నాయకత్వపరంగా చూస్తే ఇండియా కూటమి బలంగానే కనిపిస్తుంది. దరిదాపు 16 రాష్ట్రాల్లోకూటమికి బలమైన నాయకులు నాయకత్వంఉంది. పదిరాష్ట్రాలలో అధికారంలో ఉన్నది కూటమి అధికారంలో ఉన్న ఈ పదిరాష్ట్రాలలో 223లోక్‌సభ స్థానాలున్నాయి. కానీ కూటమిని ఐక్యంగా సమన్వయంతో నడిపేనాయకత్వం మాత్రం కనబడటంలేదు. లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటివరకు కూటమికి ఛైర్మన్‌ని కానీ కన్వీనర్‌నీ కానీ నియమించుకోలేని స్థితిలో కూటమిఉంది. ఛైర్మన్‌గా మల్లిఖార్జున ఖర్గేని నియమించాలనే ప్రతిపాదన ప్రతిపాదనగానే మిగిలిపోయింది. కన్వీనర్‌గా ఉండటానికి నితీష్ కుమార్ ఇష్టపడలేదు. మరోకవైపు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి నచ్చక మిత్రులతో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుతో ప్రధాన పార్టీలైన సమాజ్‌వాది పార్టీ తృణమూల్



కాంగ్రెస్‌పార్టీ ఆమ్ ఆద్మీపార్టీ దాదాపు కూటమి నుండి వైదొలిగి ఒంటరిగా పోటీచేయడానికి సిద్ధపడినాయి. నితీష్‌కుమార్ కూడా కూటమి నుండి వైదొలగాలనే నిర్ణయానికి వచ్చినట్లుగానే కనపడుతుంది. అదేజరిగితే లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఓడించి అధికారంలోకి రావాలనే కాంగ్రెస్ ఆశలకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతుంది. మధ్యప్రదేశ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అఖిలేష్ యాదవ్‌తో వ్యవహరించిన తీరుతో బెంగాల్‌లో మమతా బెనర్జీతో సమన్వయం చేసుకోలేకపోవడం, ఢిల్లీ, పంజాబ్,గుజరాత్, హర్యానాలలో ఆమ్ ఆద్మీతో అవగాహనకు రాలేకపోవడంతోపాటు కేరళలో కూడా వామపక్షాలతో సమన్వయం చేసుకోవడం కాంగ్రెస్‌కి కత్తిమీద సామే. దీనికితోడు నితీష్‌కుమార్ వ్యవహారశైలి బీహార్‌లో గందరగోళ పరిస్థితికి దారితీస్తుంది. ఇండియా కూటమిలో కొత్తగా చేరిన తృణమూల్ కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీసమాజ్‌వాది పార్టీ జేడియులతో సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నవేళఇండియా కూటమి ఐక్యంగా బిజెపిని ఎదుర్కోగలదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. బిజెపిని ఓడించాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం నెరవేరాలంటే కాంగ్రెస్‌పార్టీకి గతంలో అలవాటులేని తన డిఎన్‌ఏలో లేని త్యాగాలకు సిద్ధపడాలి.లేకపోతే బిజెపిని ఓడించాలనే మాట అటుఉంచి కనీసం పోటీ ఇచ్చేస్థాయిలో కూడా ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతోపాటు బీహార్‌లో ఆర్‌జెడి కూటమి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ కూటమి, మహారాష్ట్రలో అఘాడికూటమి, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ, జార్ఖండ్‌లో జేయంయం కూటమి, తమిళనాడులో డిఎంకె కూటమి,కేరళలో వామపక్షాలతోకలిసి గెలవడానికి కాంగ్రెస్ సహకరించకపోతే బిజెపిని గెలిపించడానికి కాంగ్రెస్ సహకరించినట్లుగానే భావించాలి.గతం నుండి గుణపాఠాలు నేర్చుకొని కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధం కాకపోతే రాజకీయంగా కాంగ్రెస్‌పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే అవకాశాలే కనపడుతున్నాయి. 1984 తర్వాత కాంగ్రెస్ ఏ ఎన్నికలలోనూ ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేదు. 1994లో రాజీవ్ గాంధీ మరణం వలన వచ్చిన సానుభూతితో మైనార్టీ ప్రభుత్వాన్ని 2004, 2009లో భాగస్వామ్యపక్షాలతో మాత్రమే కాంగ్రెస్‌నేతృత్వ ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలిగింది. కీలక రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్,రాజస్థాన్, గుజరాత్, బెంగాల్, మహారాష్ట్రలలో కాంగ్రెస్ తనబలాన్ని పెంచుకోకుండా అధికారాన్ని ఆశించడం పగటి కలగానే భావించాలి.కాబట్టి ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలు బలంగా ఉన్న కాంగ్రెస్ పెద్దన్నపాత్రను పోషిస్తూ పట్టువిడుపులతో వ్యవహరించకపోతే కాంగ్రెస్ అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి బిజెపికి అప్పగించాల్సి వస్తుంది. ఈ దశాబ్దకాలంలో కాంగ్రెస్ సాధించిన చెప్పుకోదగ్గ విజయం ఏమిటంటే 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటుచేయడమే కాబట్టి భేషజాలకి పోకుండా వ్యూహాత్మకంగా రాజకీయ అవసరాల కోసం అవకాశాల కోసం ప్రత్యర్థిపై పైచేయిసాధించడం కోసం కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధపడాలి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ముఖ్యంగా నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లకి బిజెపిని ఓడించేవిషయంలో కాంగ్రెస్‌పై నమ్మకంపోయినట్టుగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ఓటమి అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన కర్పూరి ఠాకూర్‌కి భారతరత్న ఇచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ బిజెపిని ఓడించలేదనే అభిప్రాయంతో నితీష్‌కుమార్ ఉన్నట్లుగా కనిపిస్తుంది. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహారించిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటికివెళ్లిపోతే కూటమికి పెద్ద దెబ్బగానే భావించాలి.కలహాల కాపురంగా మారిన ఇండియా కూటమి బలమైన బిజెపిని ఎలా ఎదుర్కొంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇండియా కూటమిలో పరిణామాలపై బిజెపి స్పందిస్తూ పెళ్లికి ముందే విడాకులు అని విమర్శించడం చూస్తుంటే యుద్ధానికి ముందే ఇండియా కూటమి చేతులెత్తేసినట్లుగా కనిపిస్తున్నది. బిజెపిని బలంగా ఎదుర్కోవాలనికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు,దళితులు,ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతోపాటు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతల లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచి చూద్దాం. ●

# సూడాన్‌లో తక్షణ కాల్పుల విరమణ అవసరం

**డి.జె.మోహన్‌రావు**

ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు, సూడానీస్ ఆర్మ్‌ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి, తక్షణ కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పని చేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ, దీర్ఘకాలిక పరిష్కారాలవైపు వెళ్లడానికి అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సూడాన్,పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికిపైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది. కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి యుయన్ హై కమిషన్ నియమించిన మానవ హక్కుల నిపుణులు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని, పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సూడానీస్ ఆర్మ్‌ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు, అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరు పక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శిం చడం చాలా కీలకం అన్నారు. జాతిపరంగా ప్రేరేపించబడిన హింస, ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్, అనుబంధ అరబ్‌మిలీపియా ఆఫ్రికన్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకుపైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతోసహా మానవతా సహాయం రక్షణ అవసరం. సూడాన్ అత్యంత సారవంతమైన భూమి. లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు.అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్నశత్రుత్వాలు, నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు, బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉందని నౌయిసర్ పేర్కొన్నారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45మంది సహాయ కార్మికులు చంపబడ్డారు. లేదా నిర్బంధించబడ్డారు.దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత, మానవతా సిబ్బంది సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది. పౌరులను రక్షించే ప్రాథమికబాధ్యత కలిగిన సూడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా చూడాలి. ●

# అయోమయంలో ప్రజాపాలన దరఖాస్తుదారులు!

**కైలసాని శివప్రసాద్**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీల లబ్ధిదారుల ఎంపికకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఇటీవల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అభయహస్తం గ్యారంటీలకు ఒక కోటి ఇరవై అయిదు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారులలో కోటీ పది లక్షల మంది అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోగా మిగిలిన వారు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం చేసుకోవడం గమనార్హం. అభయహస్తం గ్యారంటీలలో మహాలక్ష్మి,గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న కోటిమందికి పైగా మహిళలు ఆపథకాల అమలుకు ఎదురు చూస్తున్నారు.అదే సమయంలోఈ పథకాలను అమలుచేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిపై దరఖాస్తు దారులలో అనేక అనుమానాలు ఉన్నాయి.స్పష్టత లోపించిన దరఖాస్తుఫారం దరఖాస్తుదారుల డేటా ఎంట్రీలో అధికారులు అనుసరించిన నిర్లక్ష్యవైఖరి, దరఖాస్తు పరిస్థితి తెలుసుకునేందుకు హడావుడిగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని చేయని వెబ్‌సైట్ దానికి ప్రధాన కారణం.దరఖాస్తు ఫారంలో పూర్తిగా స్పష్టత లోపించింది. ప్రజాపాలన దరఖాస్తు ఫారంచూడగానే సామాన్యమానవునికి సైతం అనేక అనుమానాలు తలెత్తుతాయి.అందుకు తగ్గట్టుగానే దరఖాస్తుఫారంలో ప్రభుత్వం వారు అడిగిన వివరాలలో మొదటి దాంట్లోనే దరఖాస్తుదారులకు అనేక అనుమానాలు కలిగాయి. మొదటి వివరంలో దరఖాస్తుదారుని పేరు అడుగుతూ బ్రాకెట్లోఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దాని కింద ఇచ్చిన ఐచ్ఛికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు.పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని దానిఅర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని మహిళ వివరాలు అడుగుతూ బ్రాకెట్లో ఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దానికింద ఇచ్చినఐచ్ఛికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు. పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని అర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని వివరాలు అడుగుతూ అదనపు కాలం ఉండాలి. ఆ కాలం లేదు. కనుక రాష్ట్రవ్యాప్తంగా వేలాది పురుషులు వారి పేరుమీద దరఖాస్తు నింపుకుని గంటల తరబడి క్యూలో నిల్చొని దరఖాస్తు సమర్పించారు. అదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళకు ఇచ్చే 2500 రూపాయలు అవసరమైన వారు టిక్కుకొట్టమని దరఖాస్తులో ఐచ్చికంలో ఇచ్చారు.మహిళల బ్యాంకు ఖాతా వివరాలు అడగలేదు. దాంతో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేసే ఆర్థిక సాయం.బ్యాంకుల ద్వారా చేస్తారా?ఎలా చేస్తారు అనే అనుమానాలు మహిళల్లో బలంగాఉన్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకంకొరకు గ్యాస్ నంబర్,గ్యాస్ డీలర్ పేరు, సంవత్సరానికి ఎన్ని సిలిండర్‌లు వాడుతారు.అనే వివరాలు అడిగారు. సంబంధిత గ్యాస్ బిల్ మాత్రం అడుగలేదు. సంవత్సరానికి కుటుంబానికి అవసరమైన సిలిండర్‌లు 500 రూపాయలకు ఇస్తారా?లేక పరిమితి సంఖ్యలోఇస్తారా? పరిమిత సంఖ్యలో ఇస్తేఎన్ని సిలిండర్‌లు ఇస్తారు? అనేటటువంటి ఈ పథకంలో ఉన్న అనేక అనుమానాలకు ఇంతవరకు స్పష్టతలేదు. రైతు భరోసా పథకం కింద ఇచ్చే పదిహేను వేల రూపాయ ఆర్థికసహాయం కొరకు రైతు,కౌలుదారులు,పట్టాదారు పాసు పుస్తకం నంబర్, సర్వేనంబర్,విస్తీర్ణం వివరాలు అడిగారు. సంబంధిత పత్రాలుమాత్రం అడగలేదు.కొత్తవారు మాత్రమే చేసుకోవాలా ?అనే దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రస్తుతం రైతుబంధు పొందే రైతులు కూడా వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు.ప్రస్తుతం రైతుబంధు పొందేవారు తిరిగి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించిన మూడు రోజుల తరువాత స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అప్పటికే ప్రస్తుతం రైతుబంధు పొందుతున్న వేలాదిమంది రైతులు క్యూలోనిల్చొని రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పింఛను పొందుతున్నవారు మళ్లీ చేయూత పథకానికి ధరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని పొందుపరచిన వారు రైతు భరోసా పథకానికి స్పష్టత ఇవ్వడం విస్మరించడం ఆశ్చర్యకరం. అదే విధంగా వ్యవసాయ కూలీలకు చేసే ఆర్థిక సహాయం కొరకు ఉపాధి హామీ కార్డు నంబర్ అడిగారు కానీ సంబంధిత పత్రం మాత్రం అడగలేదు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని అర్హులైన వారికి ఇంటి నిర్మాణానికిఆర్థిక సహాయం కొరకు టిక్కు కొట్టమని దరఖాస్తులో పొందుపరిచారు.దీని ప్రకారం ఇంటి స్థలం ఉన్నవారికే అయిదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అర్థమవుతుంది. ఇంటిస్థలం లేనివారి ప్రస్తావన దరఖాస్తులో ఎక్కడా ప్రస్తావించిన దాఖలాలులేవు.తెలంగాణ రాష్ట్రసాధన కొరకు ఉద్యమాలుచేసిన, అమరులైనవారికి 250గజాల ఇళ్లస్థలం ఉచితంగా ఇచ్చేందుకు వారి యఫ్.ఐ.ఆర్ నంబర్, సంవత్సరం,డెత్ సర్టిఫికెట్ నంబర్‌లు అడిగారు.దానిపై కూడా సంబంధిత కుటుంబాల నుంచి అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహజ్యోతి ద్వారా ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి కేవలం విద్యుత్ సర్వీస్‌నంబర్ మాత్రమే అడిగారు. సంబంధిత బిల్లు మాత్రంఅడగలేదు. అభయహస్తం దరఖాస్తు ఫారంకు కేవలం ఆధారకార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు మాత్రమే జతపరచమని నిబంధన పెట్టారు. కేవలం ఆధార కార్డు,రేషన్‌కార్డులతో అభయహస్తం గ్యారంటీలకు అన్నింటికీ లబ్ధిదారులను ఎలాఎంపిక చేస్తారో మేధావులకుసైతంఅంతు చిక్కడం లేదు.దరఖాస్తుదారుల డేటాఎంట్రీనిజనవరి 17వ తేదీ పూర్తిచేయమని ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.కేవలం పది రోజులలో కోటికి పైగా దరఖాస్తుల డేటాను ఎంట్రీచేయడం కష్టంగా భావించిన అధికారులు ఆ బాధ్యతను ప్రైవేటువ్యక్తులకు అప్పగించారు. ప్రైవేటువ్యక్తులచేతిలోని అభయహస్తం దరఖాస్తులుబ్రిడ్జిలపై, రోడ్లపై ద్విచక్రవాహనాలలో తీసుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తెగచెక్కర్లు కొట్టాయి.ఇకనైనా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న తప్పులను సరిదిద్ది, విధి విధానాలపై స్పషత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన అర్హులైన దరఖాస్తు దారులందరికీ అభయహస్తం గ్యారంటీలు అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

# పిల్లల రిపోర్ట్ కార్డ్..మీ విజిటింగ్ కార్డ్ కాదు



## 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు ప్రధాని మోడీ సోమవారం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని భారత మండపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రధాని పలు సలహాలు, సూచనలిచ్చారు.

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచకూడదన్నారు. 'మీ పిల్లలను మరొకరితో పోల్చకూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో విద్యార్థులు ప్రతికూల ఆలోచనల్లోకి వెళ్తారు. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును తమ సొంత విజిటింగ్ కార్డుగా భావిస్తారు. ఎవరినైనా కలిసినప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల గురించి గొప్పగా చెబుతారు. అది కరెక్ట్ కాదు' అని తల్లిదండ్రులకు ప్రధాని సూచించారు. 'ఉపాధ్యాయులు తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకూడదు. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే సాధనంగా మార్చుకోవాలి' అని ఉపాధ్యాయులకు ప్రధాని సూచించారు. 'పోటీ, సవాళ్లు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. కానీ అవి ఆరోగ్యకరంగా ఉండాలి. ఏ విషయంలోనూ పక్క వాళ్లతో పోటీ పడొద్దు. మీతో మీరే పోటీపడండి' అని విద్యార్థులకు తెలిపారు.

'విద్యార్థులు మన దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంది. అందువల్ల ఈ ప్రోగ్రామ్ నాక్కూడా పరీక్ష లాంటిదే' అని మోడీ వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా ప్రధాని మోడీ ఈ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొవిడ్ కారణంగా నాలుగో ఎడిషన్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. యేటా ఈ ప్రోగ్రామ్‌కు విద్యార్థులు, ఒక టీచర్‌తో పాటు కళా ఉత్సవ్ విజేతలు హాజరయ్యారు.



## ఎవరెస్టు ఎక్కిన రెండేళ్ల చిన్నోడు


**న్యూఢిల్లీ, జనవరి 29:** మాటలు నేర్చుకునే వయసులో బ్రిటీష్‌కు చెందిన రెండేళ్ల బుడ్డోడు టాట్ కార్టర్ అందరినీ ఆశ్చర్యపరిచే పనిచేశాడు. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగా టైటిల్‌ను దక్కించుకుని అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకున్న అతి పిన్న వయస్కునిగా టాట్ కార్టర్ నిలిచాడు. గతంలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా టాట్ కార్టర్ సాధించిన విజయంపై అతని తల్లిదండ్రులు సంతోషంలో మునిగితేలుతున్నాడు. ఈ ఘనత సాధించేందుకు టాట్ కార్టర్‌కు శ్వాస సంబంధిత శిక్షణ అందించామన్నారు. దీనికి తోడు టాటన కార్టర్‌కు ఎవరెస్టు అధిరోహణ సమయంలో ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు అందించామన్నారు. టాట్ కార్టర్ తన తల్లిదండ్రులతో పాటు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా టాట్ కార్టర్ తండ్రి ఒక ప్రకటనలో తమ కుటుంబం యేడాదిగా ఆసియా పర్యటనలో ఉన్నదని, తన కుమారుడు టాట్ కార్టర్ 2023, అక్టోబరు 25న తమతో పాటు ఎవరెస్టును అధిరోహించాడని తెలిపారు. తాను స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో నివాసముంటున్నానని, ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని ఆయన తెలిపాడు. తాము శ్రీలంక, నేపాల్, మాల్దీవులతో సహా అనేక దేశాలను సందర్శించామని, ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## ఇడి ఎదుట హాజరైన లాలూప్రసాద్

**పాట్నా, జనవరి 29:** ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముందు హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆయన ఇడి కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మిసా భారతి, ఆయనకుమార్తెకూడా ఇడి కార్యాలయానికి వచ్చారు. పెద్ద సంఖ్యలో ఆర్జేడీ కార్యకర్తలు కూడా ఇడి కార్యాలయం వెలుపల గుమిగూడారు. కార్యాలయం బయట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. జనవరి 19న లాలూయాదవ్ ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌లకు ఇడి సమన్లు జారీచేసింది. పాట్నాలోని లాలూ యాదవ్ భార్య రబ్రీ దేవి నివాసానికి ఇడి నోటీసును అందచేసింది. జనవరి 29, 30 తేదీల్లో తమ ఎదుట హాజరుకావాలని కోరింది. ఇడి చర్యను ఆర్జేడీ నాయకత్వం విమర్శించింది. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగిస్తోందని ఆరోపించారు. 'ఇది కొత్త విషయం కాదు, తమతో సహకరించని పార్టీలకు కేంద్రం ఇడి సమన్లను పంపిస్తుంది. ఎక్కడికి వెళ్లినా ఇడికి సహకరించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నాం' అని మిసా భారతి తెలిపారు.

## మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం: ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 29:** జోర్డాన్‌లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటిని దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు. బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, అమెరికా బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నామని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటి ఘటనలు చోటుచేసుకునేవి కాదన్నారు. 'బైడెన్ ప్రభుత్వ బలహీనత కారణంగా ఈ విషాదం చోటు చేసుకుంది. నేను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటిది సంభవించే అవకాశమే లేకపోయేది. ఉక్రెయిన్ యుద్ధం కూడా



జరిగేది కాదు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనేది. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నాం' అని సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను పదవి నుంచి దిగిపోయే సమయానికి ఇరాన్ చాలా బలహీనంగా ఉండేదన్నారు. కానీ బైడెన్ వచ్చిన తర్వాత ఆ దేశానికి వేలకోట్లడాలర్లు వెళ్తున్నాయని, తద్వారా మధ్యప్రాచ్యంలో రక్తపాతానికి కారణమవుతోందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను బైడెన్ ప్రభుత్వం తిప్పికొట్టింది. జాతీయ భద్రతను రాజకీయం చేయాలని ప్రయత్నిస్తోన్న వారి మాటలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా ఇటువంటివి దేశ భద్రతకు హానికరమని పేర్కొంది. ఇదిలా ఉండగా, సిరియా సరిహద్దులోని ఈశాన్య జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఆ ఘటనల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, 34 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు ఈ దాడికి పాల్పడినట్లు అమెరికా భావిస్తోంది. వీటిని ఖండించిన ఇరాన్, ఇందులో తమ ప్రమేయం లేదని తెలిపింది.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడంలేదు

### మాజీ సిఎం ఎం దిగ్విజయ్‌సింగ్

**రాజ్‌ఘర్(ఎంపి), జనవరి 29:** మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వృద్ధనేత మాజీముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ తాను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. తాను ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిని అని అందువల్ల తాను తిరిగి లోక్‌సభకు పోటీచేసే ప్రసక్తిరాద న్నారు. మరో రెండేళ్లపాటు తన పదవీకాలం ఉందని అందువల్ల లోక్‌సభకు పోటీచేయనని రాజ్‌ఘర్ జిల్లాలోని కిల్చిపూర్‌ప్రాంతంలో ఆయన మీడియాకు చెప్పారు. 2019లో భోపాల్‌స్థానం నుంచి ఆయన పోటీచేసారు. అయితే బిజెపికి చెందిన ప్రగ్యాసింగ్ టాకూర్ చేతిలో 3.65 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానం దిగ్విజయ్‌సింగ్ స్వస్థలంలోనిదే కావడం గమానర్హం. గుణ జిల్లాలోని రాఘోఘర్ అసెంబ్లీస్థానంనుంచే ఆయన పోటీచేసేవారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ రాజ్‌ఘర్ పార్లమెంటరీ స్థానంపరిధిలో ఉంది. రాజఘర్‌లోక్‌సభ నియోజక వర్గానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని దిగ్విజయ్ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోమొత్తం 29 లోక్షభ స్థానాలున్నాయి. బిజెపి వీటిలో 28 స్థానాల్లో కొనసాగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానంలో గెలిచింది.

## జార్ఖండ్ సిఎం ఆచూకీ తెలియడంలేదు: ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆచూకీ తెలియడంలేదని ఇడి అధికారులుప్రకటించారు. ఇడి అధికారుల బృందం సోమవారంఉదయం జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ నివాసానికి వెళ్లారు. అయితే ఆయన తన నివాసంలో అందుబాటులో లేరు. ఇప్పటివరకూ తొమ్మిది సార్లు సమన్లుజారీచేసిన ఇడి అధికారులు ఇక ఆయన ఆచూకీ తెలియడం లేదని ప్రకటించారు.

అర్థరాత్రి వేళలోనే ఆయన తన నివాసం నుంచి బయటికి వెళ్లిపోయారని, ఆయన ఎక్కడ ఉన్నదీ నిర్దిష్టమైన ప్రాంతం తెలి యడంలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోం దని ఇడి అధికారులు వెల్లడించారు. భూకుంభ కోణానికి సంబందించి దర్యాప్తుచేస్తున్న ఇడి అధి.కారులు సోరెన్ ఢిల్లీ నివాసంలో కూడా తనిఖీలు చేసారు. అక్కడ కూడా ఆయన ఆచూకీ తెలియ డంలేదని తేలింది. సోరెన్ ఈడీ అధికారులు జారీచేసిన సమన్లను తొమ్మిదిసార్లు తప్పించు కున్నారు. ఈసారి జనవరి 29 లేదా 31వ తేదీ అందుబాటులో ఉండేదీ లేనిదీ తెలియజేయాలని ఇడి ప్రకటించింది. ఈసారి ఇక విచారణకు రాకుంటే ఆయన అరెస్టు తప్పదనే దర్యాప్తు వర్గాలు చెపుతున్నాయి. జనవరి 31వ తేదీ తనను ప్రశ్నించవచ్చని సోరెన్ తన సమ్మతిని తెలియజేసారు. ఆరోజు దర్యాప్తు అధికారుల ముందుకు వస్తానని చెప్పారని సిఎంఒ కార్యాలయం చెపుతోంది. ఈలోపు సోరెన్ తనకు ఉన్న అన్ని లీగల్ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఢిల్లీలో ఒక సీనియర్ న్యాయవాదినికలుసుకున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆయన కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సోరెన్ హాజరుకానిపక్షంలో ఇడి ఆయన వాంగ్మూలం నమోదుచేయలేదు. ఆ తర్వాత ఏడుగురు ఇడి అధికారులు జార్ఖండ్ భవన్‌కువెళ్లి సోరెన్ ఆచూకీకోసం వాకబుచేసారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సోరెన్ ఒంటి గంటకు బయలుదేరి తిరిగి రాత్రి మళ్లీ 8.30 గంటలకు వచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు ఇడి అధికారులు ఇప్పటికేసోరెన్‌నివాసంలో ఉన్నారు. ఆయన డ్రైవర్‌నుకూడా ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీనే ఈడీ అధికారులు మొదటిసారి సోరెన్ విచారణ నివేదికను నమోదుచేసారకు. రాంచిలోని అధికారిక నివాసంలోనే ఆయన నుంచి విచారణ నివేదిక తీసుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద ఆయన్ను ఈడీ విచారణచేస్తోంది. మొదటిసారి ఇడి అధికారులు ఏడు గంటలపాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన సోరెన్‌కు జార్ఖండ్ హైకోర్టు ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. సోరెన్ ప్రెస్ సలహాదారు నివాసంపై ఈడీ అధికారులు దాడులుచేసారు. మరో మాజీ ఎమ్మెల్యే ఇంటిని కూడా సోదాచేసారు. 2022 నుంచి ఈడీ అధికారులు వందకోట్ల విలువైన భూకుంభకోణంపై దర్యాప్తుచేస్తున్నారు. అక్రమ మైనింగ్ ద్వారా సోరెన్ వందకోట్లమేర ఆర్జనచేసారన్నది అభియోగం. ఈకేసులో ఇప్పటివరకూ ఇడి 14 మందిని అరెస్టుచేసింది.

## అదే జరిగితే.. మూడో ప్రపంచ యుద్ధమే: జెలెన్‌స్కీ

**బెర్లిన్, జనవరి 29:** రష్యాతో జరుగుతున్న ఘర్షణ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. అమెరికాసహా అనేక దేశాలు తమకు మద్దతుగా నిలుస్తున్న నేపథ్యంలో ఏమైనా జరగొచ్చని వ్యాఖ్యానించారు. ఈ విషయం జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు.

ఒకవేళ నాటో కూటమిలోని సభ్య దేశంపై రష్యా దాడి చేస్తే, అది మరో ప్రపంచ యుద్ధానికి నాందిగానే భావించాల్సి ఉంటుందన్నారు. జర్మనీ పర్యట నలో ఉన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెర్లిన్ నుంచి టారస్ క్రూజ్ క్షిపణులు అందకపో వడంపై తాను పెద్దగా నిరాశ చెందలేదని జెలెన్‌స్కీ అన్నారు.

## భారత్‌తో మెక్రాన్ బిగ్ డీల్

### ఫ్రాన్స్‌తో బంధంపై చైనా కీలక నిర్ణయం



**బీజింగ్, జనవరి 29:** భారత గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరైన విషయం విదితమే. ఈ సందర్భంగా రక్షణ రంగంలో ఉమ్మడి సహకారంపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ పరిమాణాలు చైనాను ఆందోళనకు గురిచేసినట్లున్నాయి. వెంటనే ఫ్రాన్స్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు బీజింగ్ సిద్ధమైంది. స్వయంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దీనిపై ప్రకటన చేయడం విశేషం. చైనా, ఫ్రాన్స్ మధ్య దౌత్య సంబంధాలకు 60 యేళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. "ప్రస్తుతం ప్రపంచం మరోసారి క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ, మానవాళి భద్రత, అభివృద్ధి, శ్రేయస్సు, శాంతి కోసం ఇరు దేశాలు సంయుకనతంగా కొత్త మార్గాన్ని ఆవిష్కరించాల్సిన అవసరం ఉంది. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చైనా ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుంది. ఇరుదేశాల మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠంచేసుకునేందుకు, కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఈ వేడుక మంచి అవకాశంగా భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. అనంతరం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, 'ఫ్రాన్స్ నుంచి అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తుల దిగుమతులను పెంచుకుంటాం. ఆ దేశ సేవలను మరింత విస్తరించుకుంటాం. చైనా కంపెనీలకు మెక్రాన్ సర్కారు కూడా ఇలాంటి వ్యాపార అవకాశాలనే కల్పిస్తుందనే ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. న్యూఢిల్లీకి ఫ్రాన్స్ కీలకమైన రక్షణ భాగ స్వామిగా మారుతున్న వేళ, మెక్రాన్ పర్య టన బీజింగ్‌కు కంటగింపుగా మారింది. ఈ పర్యటన సందర్భంగా భారత్, ఫ్రాన్స్ మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగాయి. రక్షణ ఉత్ప త్తుల అభివృద్ధి, తయారీతో పాటు సైనిక అవసరాలకు సాంకేతిక సహకారం అందించుకో వడానికి ఓ రోడ్‌మ్యాప్ రూపకల్పనపై ఇరు దేశాలు నిర్ణయానికి వచ్చాయి. దీంతో పాటు వ్యూహాత్మక హిందూ మహా సముద్రం, ఇండో- పసిఫిక్ ప్రాంతంలో పరస్పరసహకారంపైనా మెక్రాన్, మోడీ చర్చలు జరిపారు. ఇది డ్రాగన్‌ను కలవరపెడుతోంది.

## చిన్నారులపై లైంగిక హింసకేసులు 96% పెరుగుదల

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలో చిన్నారులపై లైంగిక హింస కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2016 నుంచి 2022 వరకూ ఉన్న గణాంకాలనుచూస్తే 96శాతం కేసులు పెరిగినట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. బాలలహక్కులపై అవగాహనపెరగాల్సి ఉందని, బాలల హక్కులసంస్థ ఎన్జీఓ క్రైం ప్రతినిధి సుబేందు భట్టాచార్జీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆన్‌లైన్ పోర్టళ్లు, పటిష్టమైన హెల్ప్‌లైన్లను ఏర్పాటుచేసి వెంటనే ఫిర్యాదులు అందేటట్లు అవగాహన పెంచాలని ఈకేసుల విచారణకు ప్రత్యేక ఏజెన్సీలను నియమించాల్సిన అవసరం ఎంతో ఉందని భట్టాచార్జీ తెలిపారు. 2016 నుంచి క్రై సంస్థ నిర్వహించిన సర్వేప్రకారం చూస్తే కేసులు భారీగాపెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లోకూడా 6.9శాతం



కేసులుపెరిగాయి. ఐపిసి, ఇతర స్థానిక చట్టాల ప్రకారంచూస్తే మొత్తంగా ఐదేళ్ల కాలంలో 96.8 శాతం కేసులు పెరిగినట్లు తేలింది. 2022లో 38,911 కేసులు నమోదయ్యాయి. 2021లో 36,381 కేసులు నమోదు అయినట్లు తేలింది. అదే 2020లో 30,705 కేసులు, 2019లో 31,132 కేసులు, 2018లో 30,917 కేసులు చొప్పున చిన్నారులపై లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2017లో 27,616 కేసులు నమోదుకాగా 2016లో 19,765 కేసులు నమోదయినట్లు ఎన్సీఆర్బీ గణాంకాలు చెపుతున్నాయి. గతంకంటే ఈనేరాలపై అవగాహన పెరిగిందని, ఫిర్యాదుల సంఖ్యపెరిగిందంటే బాధితుల్లో అవగాహన పెరుగుతున్నట్లు భావించాలని భట్టాచార్జీ అన్నారు.

అయితే హైప్రొఫైల్ కేసుల విచారణలో పౌరసంఘాలు, వివిధ మతా లకు చెందిన సంఘాలను కూడా భాగస్వాము లను చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యా దులు చేస్తే సమాజంలో పరువు పోతుందన్న భావననుంచి మరింతగా బయటకు రావాల్సి ఉంటుందని, అలాగే కులపంచాయతీలతో పరిష్కారాలను పక్కనపెట్టాలని, అటువంటి వాటిపై కఠిన శిక్షలు వేయాల్సి ఉంటుందన్నారు. ఐపిసితో పాటుప్రత్యేక చట్టాలు పోక్సో వంటి చట్టాలపైనా అవగాహన మరింతపెంచాలన్నారు.

## సాహసం మిగిల్చిన విషాదం

**బ్యాంకాంక్, జనవరి 29:** సమయానికి పారాచూట్ తెరుచుకోకపోవడంతో ఓ స్కైడైవర్ ప్రాణాలు కోల్పోయారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌కు చెందిన నాథీ ఒడిన్సన్ (33) స్కైడైవింగ్ చేసేందుకు శనివారం పట్టాయాలోని ఓ రిసార్టుకువచ్చాడు. తనస్టంట్‌కోసం ముందస్తు అనుమతి తీసుకోలేదు. కిందనుంచిఅతడి స్నేహితుడు విడియో తీస్తుండగా ఓ భవనం 29వ అంతస్తు నుంచిదూకాడు. కానీసమయానికి పారాచూట్ తెరుచుకోలేదు. దాంతో అతడు వేగంగా ఓ చెట్టును తాకి, నేలపై పడిఅక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు నిర్ధారించారు.

## మాల్దీవుల అధ్యక్షుడి పదవీచ్యుతికి కసరత్తులు

**మాలే,జనవరి 29:** చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మోయిజ్జును పదవీచ్యుతుణ్ణిచేసేందుకు ప్రతిపక్షం బలంగా ప్రయత్నిస్తోంది. మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీకి పార్లమెంటులో మెజార్టీ ఉంది. ఈమేరకు సంతకాలసేకరణ ఇప్పటికే ప్రారంభించింది. అభిశంసన తీర్మానంప్రవేశపెట్టేందుకు ఎండిపి గట్టిపట్టుదలతో ఉంది. మొయిజ్జు తనకు తానుగా ఏకపక్షంగా చైనా సానుకూలపోకడలుఅనుసరిస్తున్నారని, మాలేలో లంగరువేసేందుకు చైనా నిఘా నౌకకు అనుమతించడంపై ప్రతిపక్షం మండిపడుతోంది. ఇప్పటికే పార్లమెంటులో ఎంపిలు బాహాబాహీకి దిగి పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఆ తర్వాతనే ప్రతిపక్షం పదవీచ్యుతి కార్యాచరణకు దిగివచ్చింది. పార్లమెంటు ఆమోదంక ఓసం ఇందుకు సంబంధించి ఆదివారం జరగాల్సి ఉండగా ప్రభుత్వ ఎంపిలమధ్యనే హింసాత్మక ఘర్షణ ప్రారంబం అయింది. పిపిఎం, పిఎన్‌సి పార్టీల మధ్యనే భారీఎ త్తున ఘర్షణ చెలరేగిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా అధ్యక్షుడు మొయిజ్జు భారత్‌వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నారు. దీనితో అంతర్గతంగానే ఆయనకు బలమైన నిరసన ఎదురయింది. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్ పర్యటనపై ఆదేశ ఎంపిలు, మంత్రులుచేసిన వ్యాఖ్యలతో దౌత్యబంధాలు కూడా బెడిసికొట్టాయి. ముగ్గురు మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలుచేసి పదవులుపోగొట్టుకున్నారు.

దీనికితోడు అధ్యక్షుడు మొయిజ్జు కూడా ద్వీపంలో ఉన్న భారత సేనలు వెంటనే ఉపసంహరింప చేయాలని, మార్చి మధ్యస్తం కల్లాదిగిపోకపోతే అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 80 దళాలకుపైగా భారత్ సైన్యం మాలేలో మోహరించింది. గతకొన్నేళ్లుగా ఇక్కడే కొనసాగుతున్నప్పటికీ మొయిజ్జు అనుసరిస్తున్న చైనా సానుకూలధోరణులవల్ల భారత దళాలను ఉపసంహరింపచేయాలని నిర్ణయించారు. దీనిపై మాలేలోని ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేసాయి.

## యేడాదినుంచే నితీష్ ఘర్‌వాపసీకి బిజెపి ఎత్తులు!



**పాట్నా, జనవరి 29:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మళ్లీఎన్డీయేలోకి తెచ్చేందుకు ఏడాది క్రితంనుంచే మిషన్ బీహార్ 2024 ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎన్డీయే పరిధిలోకి వచ్చేందుకు అనువైన వాతావరణం సృష్టించడానికి బిజెపికి ఏడాదికాలం పట్టింది. సరిగ్గా మరో వారం రోజులకు ప్రధానిమోడీ బీహార్‌లో భారీ ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న సందర్భంలో ఆకస్మాత్తుగా ప్రభుత్వం మారింది. మళ్లీ నితీష్‌కుమారే పాలనపగ్గాలు చేపట్టడం, బిజెపి చెందిన ఇద్దరికి డిప్యూటీ సిఎంలుగా పదవులు లభించడంన చకచకా జరిగిపోయాయి. బిజెపి వర్గాలకథనం ప్రకారం నితీష్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సంజయ్‌ఝా ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది. ఈ ప్రణాళిక వర్కౌట్ కావడానికి సుమారు 45రోజులు పట్టింది. బిజెపి కేంద్రనాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే ఇక పావులు చకచకా కదిలాయి. మిషన్ బీహార్‌ను ఐదునెలల కాలంలోనే అమలుచేసారు.

వాస్తవానికి నితీష్‌కుమార్ ఎన్డీయేను రాష్ట్రంలో ఎడారిచేసారు. నితీష్‌పైనా, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్‌పైనా ఎన్డీయే సంధించిన ఆరోపణాస్త్రాలతో నితీష్‌కూడా చకచకా పావులు కదిపి ఆర్జేడితో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేసారు. బీహార్‌లోముఖ్యంగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఓటుబ్యాంకు తూట్లుపడుతున్నదని గ్రహించిన బిజెపి వెనువెంటనే చికిత్సాకార్యాచరణ చేపట్టి ముందుగా నితీష్‌కే గేలం వేసింది. దీనికితోడు ఐడియా కూటమిలో కూడా ఆయనకు ఛీఫ్ పదవి ఇవ్వకపోవడం, ప్రధాని అభ్యర్థిగాప్రకటించకపోవడం వంటివి నితీష్‌కు సుతరాము నచ్చలేదు. ఇదే అదునుగా బిజెపి పావులు కదిపింది. జెడియు నాయకులతో సంప్రదింపుల వేగం పెంచింది. ఇందులో భాగంగానే ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిమండలి సమావేశం పాట్నాలో నిర్వహిస్తే అమిత్‌షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నితీష్‌కూడా హాజరయ్యారు. ఇక అప్పటినుంచి కసరత్తులు మరింత వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో 36 శాతం ఉన్న ఇబిసి ఓటుబ్యాంకుపై నితీష్‌కుమార్‌కు మంచి పట్టు ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ఈ ఓటుబ్యాంకు ఎంతో అవసరమని గుర్తించిన బిజెపి ముందుగా బీహార్ సిఎంనే టార్గెట్‌చేసింది. అన్ని చర్చలు సమగ్రంగా ముగిసిన తర్వాత వచ్చేనెల 4వ తేదీ పశ్చిమ చంపారన్ జిల్లాలో ప్రధానినిర్వహించే ర్యాలీలో నితీష్ పాల్గొంటారు. ఈ మొత్తం తతంగం ఆర్జేడీ చీఫ్ లాలూప్రసాద్; మాజీ డిప్యూటీ తేజస్వియాదవ్‌లుపసిగట్టలేకపోయారు. జెడియు అధ్యక్షుడుగా రాజీవ్‌రంజన్‌సింగ్‌ను తప్పించి నితీష్‌కుమార్ పదవిని చేపట్టినపుడే గుర్తించాల్సిందిపోయి వారు మామూలేనని వదిలేసారు. ఇక మాజీ సీఎం కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడంతో లాలూ కుటుంబానికి మొత్తం కథ అర్థం అయింది. నితీష్‌కుమార్ బహిరంగంగానే మోడీని ప్రశంసించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్జేడీ నేతలుకూడావెంటనే స్పందించి నితీష్‌కుమార్ కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గేతో అంటకాగారు. ఆర్జేడీ పట్ల విముఖతను నితీష్ క్రమేపీ పెంచుతూ వచ్చారు. ఆర్జేడీ కోటాలోని ముగ్గురు మంత్రులను తొలగించారు. వీరిలో రామ చరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కూడా ఉన్నారు. ఇదే నితీష్‌కుమార్ ఎన్డీయేలోకి వచ్చేందుకు తొలి అంకంగా ఇండియా కూటమి భావిస్తోంది. వాస్తవానికి జనవరి 15వ తేదీనే రావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడుతూ వచ్చింది. తన నిర్ణయాన్ని ప్రత్యేక దూతద్వారా బిజెపికి చేరవేసారు. 2025లో అసెంబ్లీఎన్నికలనాటికి నితీష్‌కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగిస్తారని చెపుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నరేంద్రమోడీతోకలిసి నితీష్‌కుమార్ ప్రచారంచేస్తారు. ఇప్పటికే ప్రచార ప్రణాళిక ఖరారుచేసారు.

## విజయ్‌చౌక్‌లో ముగిసిన రిపబ్లిక్‌డే వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** గణతంత్రవేడుకుల ముగింపును అధికారంగా సూచించే బీటింట్ రీట్రీట్ సెలెబ్రేషన్స్ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున గల విజయ్ చౌక్‌లో ఘనంగా జరిగాయి. ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లతోపాటు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌కుచెందిన మ్యూజిక్ బ్యాండ్‌లు ఆకర్షణీయమైన, ఫూట్ టాపింగ్ ఇండియన్ ట్యూన్‌లను ప్లే చేశాయి. ఈ సారి సరి కొత్తగా మాస్ బ్యాండ్ 'శంఖనాథ్ ట్యూన్ 'తో బీటింగ్ రీట్రీట్ వేడుక ప్రారంభమైంది. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, ప్రధాని నరేంద్ర మోడీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మాస్‌బ్యాండ్ శంఖ నాత్ ట్యూన్ అనంతరం వీర్ భారత్,సంగమ్ దుర్, దేశోన్ కా సర్తాజ్ భారత్, భాగరథి, పైప్స్ అండ్ డ్రమ్స్ బ్యాండ్ ద్వారా అర్జున తదితన మనోహరమైన ట్యూన్‌లను ప్లేచేశారు. సిపిఎఫ్ బ్యాండ్‌లు భారత్‌కే జవాన్, విజయభారత్ ట్యూన్‌లను వినిపించాయి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాండ్ ప్లే చేసేట్యూన్‌లలో టైగర్ హిల్, రిజాయిస్, ఇన్‌రైసినా, స్వదేశీ ఉన్నాయి.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన : ఉపాధ్యాయుడు సస్పెన్షన్



అత్తిలి – జనవరి 29( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో గల ప్రాథమిక పాఠశాలలో 4 వ, 5 వ తరగతి చదువుతున్న 9 మంది విద్యార్థినుల పట్ల పాఠశాల ఉపాధ్యాయుడు ఎం . శ్రీనివాస నెహ్రూ అసభ్య కరంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపిస్తూ విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాల వద్ద , అత్తిలి పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు , మండల విద్యాధికారి పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. తాడేపల్లిగూడెం డిఎస్పి సి . శరత్ రాజ్ కుమార్ తణుకు రురల్ సిఐ జివివి నాగేశ్వరరావు , అత్తిలి ఎస్ . ఐ. వి . రాంబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి నిందితుడు నెహ్రూ ను అరెస్ట్ చేశారు. ఉపాధ్యాయుని అసభ్య ప్రవర్తనపై జిల్లా విద్యా శాఖాధికారి కి నివేదించగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేసినట్లు మండల విద్యాధికారి ఎన్ రమేష్ తెలిపారు . విద్యార్థులకు న్యాయం చేయాలని బల్లిపాడు గ్రామస్తులతో పాటు ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ కమిటీ సభ్యుడు మంగరాజు తదితరులు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేసారు.





# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## చంద్రబాబు మాటలన్నీ అబద్ధాలే మంత్రి కారుమూరి

అత్తిలి – జనవరి 29( ప్రభాత వార్త ): తణుకు మండలం మండపాకలో వైసీపీ మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు గృహంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మీడియా తో మాట్లాడారు . మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నిజాలు మాట్లాడితే తలకాయ్ వెయ్యి చెక్కలు అవుతుందని మాజీ సి యమ్ రాజశేఖర రెడ్డి ఆనాడే చెప్పా రని అన్నారు. చంద్రబాబు జీవితమంతా అవినీతి అబద్ధాలమయం అని విమర్శించారు. చంద్రబాబు మీటింగ్ లకు జనాలే కరువయ్యారని ,చంద్రబాబునీ జనాలు ఛీ కొడుతున్న సిగ్గువిడిచి తిరుగుతున్నారని విమర్శించారు. వారి పాలన లో రాష్ట్రానికి మేలుకు జరగకపోగా చంద్రబాబు ఖజానా నిండిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జన్మభూమి కమిటీలు చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని స్థానికంగా దోచేశారని ఆరోపించారు. చంద్రబాబు అబద్ధాలను ఆదర్శంగా తీసుకుని తణుకు మాజీ ఎమ్మెల్యే కూడా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న రని విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు బడ్జెట్లో బిల్లు మంజూరు చేయించి వదిలేస్తే 2019 లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 6కోట్ల రూపాయలతో 30 పడకల ఆసుపత్రి శంకుస్థాపన చేశాం అని అన్నారు. వేల్పూరు హాస్పటల్ బిల్లు 25 శాతం దాటి మాజీ ఎమ్మెల్యే ఆరుమిల్లి బిల్లు చేయించలేక పోయారన్నారు .వేల్పూరు లో గత ప్రభుత్వంలో 36 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని, తమ ప్రభుత్వంలో వేల్పూర్ కి 158 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ప్రజలకు



మేలు చేసే మనస్తత్వం టిడిపి వారికి లేదని,వేల్పూరు మనిషిగా వేల్పూర్ కు ద్రోహం చేసింది ఆరిమిల్లి అని విమర్శించారు. వేల్పూరు గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే మీసం తీయించుకుంటా నని అన్న మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు బీసీ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నాము మీసం తీయించుకో అని మంత్రి సవాలు విసిరారు. రాధాకృష్ణ కు తణుకు సీటు లేని పరిస్థితి అని ముందు తన సీట్ గురించి చూసుకో మని అన్నారు. వేల్పూర్ అభివృద్ధి విషయంలో చర్చికి సిద్ధమా అని ప్రశ్నించారు. సమావేశం లో మండల వైసీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు , ఎమ్మెల్సీ వంక రవీంద్ర , చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు ,పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య ,ఏఎంసీ చైర్మన్ లు నత్తా కృష్ణ వేణి , భరణి ప్రసాద్ , నున్న ప్రసాద్ , పైబోయిన సత్యనారాయణ , గుబ్బల తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మంత్రి నాగేశ్వరరావు ప్రజా దీవెన పాదయాత్ర నిర్వహించారు. గ్రామస్తులనుండి సమస్యలు తెలుసుకున్నారు . పైడిపర్రులో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషను ను మంత్రి ప్రారంభించారు .స్త్రీ శక్తి భవనాన్ని ప్రారంభించారు .

## సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన రీజనల్ కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డి



ప్రభాతవార్త–ఏలూరు : ఫిబ్రవరి 3వ తేదీన దెందులూరు నియోజకవర్గంలో జరగనున్న గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి "సిద్ధం" కార్యక్రమం విజయవంతం చేసేందుకు వైసిపి నేతలు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి సూచించారు. సిఎం జగన్ పర్యటన నేపథ్యంలో సోమవారం దెందులూరు సహారా గ్రౌండ్స్ లో సీఎం బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు తదితర అంశాలపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో సీఎం ప్రోగ్రాం కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఏలూరు జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్య చౌదరి, పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్, చింతలపూడి ఇంఛార్జ్ కంభం విజయ్ రాజు, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ బీ.లావణ్య వేణిలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఎం సభకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైసిపి నేతలకు, అధికారులకు సూచించారు. ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా పార్కింగ్ ప్రదేశాల్లో, జాతీయ రహదారిలో గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఓ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వివరించాలని సూచించారు.


## మావుళ్ళమ్మ ను దర్శించుకున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 29 ప్రభాతవార్త : భీమవరం ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి దర్శించుకున్నారు. ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించి, పూజ కార్యక్రమాలు నిర్వహించి, వేద ఆశీర్వచనం చేసారు. కార్యక్రమం లో పాల్గొన్నారు. వీరికి ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణిధికారి యర్రంశెట్టి భద్రాజీ ప్రసాదాలు శేషవస్త్రం అందచేసారు . ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు ధర్మకర్తలు ముత్యాల వెంకట రామారావు , రామాయణం సత్యనారాయణ,సి హెచ్ శేషగిరి,మావూరి సుందర రావు పాల్గొన్నారు.



## సంతృప్తి చెందేలా స్పందన అర్జీకి పరిష్కారం దక్కాలి : కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 29 ప్రభాతవార్త : ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలు పరిష్కారం ఉండాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరం నందు స్పందన కార్యక్రమంలో పిర్యాదుదారులు నుండి అర్జీలనుజిల్లా కలెక్టరు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫిర్యాదు దారుల అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు.అర్జీదారులు సమస్య పరిష్కారం కాలేదని తరచు కార్యాలయం చుట్టూ తిరగకుండా, ఒకసారి వచ్చిన పిర్యాదు రెండవ సారి రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులదేనని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.ఈ రోజు నిర్వహించిన స్పందనలో 226 పిర్యాదులు అందాయి.వీటిలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.



రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియార్డీఏ అధికారి యన్ వియస్ ప్రసాద యాదవ్, డిఎస్పీ బి శ్రీనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ అప్పిలేటు మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్ ఆసరా పథకం నాలుగో విడత




నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం మందలపర్రు గాదిరాజు సుబ్బరాజు గారి స్థలం నందు ఈ క్రింది గ్రామాలకు సంబంధించి వైస్సార్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయ సంఘాలకు 4వ విడత నగదు జమ చేయు కార్యక్రమంలో ఈ క్రింది గ్రామాలకు సంబంధించి మందలపర్రు, గుణపర్రు, బువ్వనపల్లి, ఎనికేపల్లి, అడవికొలను, ఛానమిల్లి, సిద్ధాపురం, బావాయిపాలెం, క్రొవ్విడి గ్రామాలకు సంబంధించి నాలుగోవ విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 1001 స్వయం సహాయ సంఘాలకు గాను 4వ విడత నగదు 9,02,00000/- రూపాయలు చెక్కులను అందచేసిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు ఈ కార్యక్రమంలో మందలపర్రు గ్రామ సర్పంచి దెందుకూరి సత్యవతి త్రినాధ రాజు వైయస్సార్ తిరుమల తిరుపతి దేవస్థాన సభ్యులు గాడిరాజు వెంకట సుబ్బరాజు మండల అధ్యక్షురాలు ధనికొండ ఆదిలక్ష్మి మండల వైఎస్ఆర్ అధ్యక్షుడు సంకు కుమార్ డ్వాక్రా యానిమేటర్స్

## పదో తరగతిలో పశ్చిమ ప్రథమ స్థానంలో రావాలి

- వ్యక్తి అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గం
- పదో తరగతి భవితకు పునాది
- విజయకేతనం పుస్తకం విజయానికి నాంది కావాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

భీమవరం: ప్రభాతవార్త : పదో తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానం నిలిపేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జిల్లాలోని ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, మండల, డివిజన్ స్థాయి విద్యాశాఖ అధికారులతో పదో తరగతి పరీక్షా ఫలితాలు, నాడు నేడు పనులపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం, వ్యక్తి అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గం అన్నారు. అది పదో తరగతి పరీక్షా ఫలితాల ద్వారానే ప్రారంభమవుతుందన్నారు. పదవతరగతి మొదటిమెట్టు అని, ఎక్కడికి వెళ్ళినా ముందు అడిగేది పదవ తరగతి మార్క్స్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి 50 శాతం పైగా నిధులు కేటాయించి, ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఎంతో కష్టపడి మీరు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తయారు చేసారని, దానిని జిల్లా పరిషత్తు నిధుల ద్వారా విజయకేతనం పుస్తకాన్ని తయారు చేసి విద్యార్థులందరికీ అందించమన్నారు. వీటిని మీరు ఎంతమందికి ఎంతమంది విద్యార్థులతో చదివించారు అని ప్రశ్నించారు?. మార్క్ లిస్టులో పుట్టిన తేదీ, పుట్టుమచ్చలు, ఎన్నో వివరాలు ఉంటాయని అవి జీవితానికి బాటలు అన్నారు. పదవతరగతిలో ఫెయిల్ అయ్యిన విద్యార్థులకు సమాజంలో ఆదరణ తక్కువని, వారు పాసయ్యేలా చదివించి ఆ గుర్తింపును మీ ద్వారా వారికి తేవాలన్నారు. ఏ విద్యార్థిని తిట్టడం, కొట్టడం చేయవద్దని, ఆ విధమైన చర్యలు గతంలో ప్రోత్సాహంగా ఉండేవన్నారు. ఏ విద్యార్థులను నిరుత్సాహ పరచవద్దనీ, వారికి మంచి మాటలతో ప్రోత్సాహం అందించి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రతి సబ్జెక్టుకు ప్రాధాన్యతను ఇవ్వాలి, మన భాష కదా అని తెలుగు సబ్జెక్ట్ అశ్రద్ధ చేస్తే గత సంవత్సరంలో ఫెయిల్ అయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. విద్యార్థులతో చూచి వ్రాత వ్రాయించటం మంచి పద్ధతి అని, ఒక్క సారి చదివితే రానిది,అయిదు సార్లు వ్రాస్తే మనకు గుర్తు ఉంటుందని పిల్లలకు తెలియజేయాలన్నారు. వివిధ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులను విద్యలో మంచి మెలువలు చెప్పి బాగా చదివించినట్లయితే డి వారు సి కి, బి వారు ఏ కి వెళ్ళతారన్నారు. మనబడి నాడు – నేడు పనులు నిధులు ఉంటే మిగతా పనులు పూర్తి చేయాలి. పనులు మిగిలినవి ఉన్నచోట నిధులు లేకపోతే రిక్వెస్ట్ లెటరు పెట్టాలన్నారు. పనులు పూర్తయిన చోట నిధులు మిగిలి ఉంటే పక్క పాఠశాలలకు నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలన్నారు. రేపు అదే పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా మీరు వెళ్లే అవకాశం ఉంటుందని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రతి స్కూల్లో గ్రీవెన్స్ డే బాక్సులు పెట్టి, క్రమంతప్పకుండా వాటిని పరిశీలించినట్టయితే, అక్కడ సమస్యలు బయటకు పరిష్కారానికిరావని ఆమె అన్నారు.పాఠశాలలో గ్రీవెన్స్ డే నిర్వహించకపోతే జరిగే పరిస్థితులు అంచనాలు వేయలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ



అధికారి ఆర్.వెంకటరమణ, విద్యాశాఖ సహాయ సంచాలకులు యన్.సత్యనారాయణ, ఉప విద్యాశాఖా అధికారులు యన్.రవీంద్రభారతి, డి.శ్రీరామ్, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు యన్ వి రమణ, కార్యదర్శి యన్ వి రామ ప్రసాదు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో ప్రజల మనుగడ అంధకారం - ఎమ్మెల్యే నిమ్మల

ప్రభాతవార్త పాలకొల్లు :రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల మనుగడ అంధకారంగా మారిందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ సిపి దురాగతాలకు, అసమర్థత, విధ్వంసకర పాలనకు ప్రజా కోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందన్నారు. జగన్ ఎన్నికలకు సిద్ధమని చెబుతున్నారని, ప్రజలు ఓడించేందుకు సిద్ధంగానే ఉన్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలోరైతులు,మహిళలు, యువత, ఉద్యోగులు, ఇలా అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలన పై విసుగెత్తి ఉన్నారని తెలిపారు.రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో జగన్ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. జరగబోయే కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టిడిపి జనసేన కూటమి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.



## టెండర్లు ఖరారు నిరూపిస్తే రాజకీయ సన్యాసం : ఆరిమిల్లి

అత్తిలి – జనవరి 29( ప్రభాత వార్త ):గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. వేల్పూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించిన రాధాకృష్ణ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2019 లోనే 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసే నిర్మాణం ప్రారంభించామని అన్నారు. పార్కులో నిర్మించేటటువంటి ఆసుపత్రికి టెండర్లు పూర్తయ్యాయని,కాంట్రాక్టర్ కూడా వచ్చా రని నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలను తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఆరోజు టెండర్లు కూడా పూర్తి చేసుకుని కాంట్రాక్టర్లు పనులు కూడా ప్రారంభిస్తే వైసిపి అధికారంలోకి వచ్చాక కారుమూరి మంత్రి అయిన తర్వాత ఆ పనులన్నీ కూడా ఆపేసి ఆసుపత్రి అభివృద్ధి పనులను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో గ్రామానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం జరిగిందని అన్నారు .పార్క్ లో చెప్పేటటువంటి ఆసుపత్రికి టెండర్ కూడా రాకుండా శంకుస్థాపన చేయడం హాస్యాస్పదమని అన్నారు. టెండర్లు పూర్తి అవ్వకుండా కాంట్రాక్టర్లు రాకుండాఎన్నికలు ఇంకా రెండు నెలల్లో ఉన్నాయని వేల్పూరు ప్రజలను మోసం చేయడానికి మంత్రి సిద్ధమయ్యారని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా వేల్పుర అభివృద్ధి పనుల గురించి మాట్లాడకుండా ఈరోజు హాస్పిటల్ గురించి మాట్లాడుతున్నాడమంటే ప్రజలందరూ కూడా గమనించాలని అన్నారు. ఆసుపత్రి వేల్పూరు గ్రామ ప్రజలకు కాకుండా పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఎన్నో వైద్య సౌకర్యాలు అందించిందని అన్నారు.అంతేకాకుండా, వైసీపీ ప్రభుత్వం వేల్పూరు గ్రామ ప్రజలకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలను కూడా గ్రామానికి 15 కిలోమీటర్ల దూరంలో ఇచ్చి అక్కడికి పంపించే ఏర్పాటు చేశారంటే ఈ గ్రామం ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉందంటూ ఈ గ్రామాన్ని విడగొట్టే దురాలోచనతో మండపాక గ్రామంలో స్థలం ఇచ్చారని ప్రజలందరూ గమనించాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించినటువంటి శిలాఫలకాన్ని కూడా తీసి పక్కన పడేసారని అన్నారు. పాదయాత్ర చేసుకోవడానికి వచ్చిన మంత్రి కారుమూరి వేల్పూరు గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెడుతూకుల విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు గ్రామ సర్పంచ్ విశ్వనాథం



కృష్ణవేణి, ఉపసర్పంచ్ గుణ్ణం రాజారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డి కేశవరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, వార్డు మెంబర్లు గుణ్ణం శ్రీదేవి, రెడ్డి జయశ్రీ, రెడ్డి శివరామకృష్ణ, వల్లూరి మోహన్, పెన్నాడ సత్యనారాయణ, సర్వేశ్వరరావు గుత్తుల రంగారావు, నూనె పద్మ, జయమ్మ, చందు, సాయికృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే భాండాగారాలు : కలెక్టర్ వెంకటేష్

### -చదివే ప్రతిపుస్తకం జీవితంలో విజయానికి కొత్త మార్గదర్శిని

ప్రభాతవార్త–ఏలూరు : మనం చదివే ప్రతి పుస్తకం జీవితంలో విజయానికి ఒక కొత్త మార్గాన్ని చూపుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం కార్పోరేట్ సామాజిక బాధ్యత (సియస్ఆర్) నిధులతో రూ. 10 లక్షలు కస్తూరిభా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో, రూ. 24 లక్షలతో ఆదివారపుపేటలోని ఎఆర్ డిజికె నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్మించిన లైబ్రరీ గదులను ఆయన ప్రారంభించారు. లైబ్రరీకి సంబంధించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. లైబ్రరీ నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించే విధంగా జ్ఞానానిచ్చే అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా చేసి సమాజానికి తోడ్పడే నైతిక బాధ్యతలు కలిగిన వ్యక్తులుగా చేయడంలో లైబ్రరీలు దోహద పడతాయన్నారు. సమాచార జ్ఞానం కలిగిన విద్యార్థులు తమ సొంతంగా చదువుకునే శక్తి కలిగి వారికి కావాల్సిన సమాచార అవసరతలను గుర్తెరిగి సరైన ఆలోచన విధానంతో నడుచుకుంటారన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి చదవి తిరిగి వాటిని పాఠశాలలోని గ్రంథాలయంలో భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రంథాలయ నిర్వహణ కోసం ఒక ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సియస్ఆర్ నిధులతో రూ. 10 లక్షలు చొప్పున కస్తూరిభా నగరపాలక బాలికోన్నత పాఠశాల, కొవ్వలి జెడ్పి పాఠశాలలో లైబ్రరీ గదులను ఏర్పాటు చేయగా ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ. 24 లక్షలతో ఆదివారపుపేటలోని ఎఆర్ డిజికె నగరపాలక ఉన్నత పాఠశాలలో లైబ్రరీ గదులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లైబ్రరీలో మరిన్ని విజ్ఞానాన్ని కలిగించే పుస్తకాలను ఇతరుల నుంచి కూడా సేకరించాలని తాముకూడా ఇందుకు సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన లైబ్రరీలపై విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ లైబ్రరీ ఏర్పాటుపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. దానిపై వారు పాఠశాలల్లో లైబ్రరీ గదిని ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ లైబ్రరీలో ఉన్న దిన పత్రికలు, ఇతర విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలను చదివి మరింత విజ్ఞాన వంతులు కావాలన్నారు. అదేవిధంగా ఆయా



పాఠశాలల్లో లైబ్రరీ గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అక్కడ ఉన్న పదోతరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ రానున్న పరీక్షల్లో విజయవంతులు కావాలని విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. పరీక్షలకు వున్న సమయాన్ని వృధా చేయకుండా విద్యపైనే దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, నగరపాలక సంస్థ అదనపు కమీషనరు బాపిరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉజ్వల, జి. సునీత, పలువురు నగరపాలక సంస్థ ఇంజనీర్లు, టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైసీపీ కార్యకర్తలకు అన్నివిధాల అండగా ఉంటామని వైసీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జంగారెడ్డిగూడెం పట్టణ వైసీపీ కార్యకర్త యడ్లపల్లి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు సేకరించిన నగదు రూ. 80వేలు విజయరాజు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. మృతుడు వెంకటేశ్వరరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ నగదు సేకరించడానికి కృషి చేసిన మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, నాయకులు కేమిశెట్టి మల్లిబాబు, అయినాల వెంకటరమణమూర్తిలను వైసీపీ నాయకులు అభినందించారు. వైసీపీ సీనియర్ నాయకులు మండవల్లి విజయసారథి (సోంబాబు), పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్ నేకూరి కిషోర్,



వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, నాయకులు బత్తిన చిన్న, గూడపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందుకున్న ప్రసాద్ కు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.



## నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి




చింతలపూడి ప్రభాతవార్త జనవరి 29:చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేస్ వన్ ఫేజ్ టు తక్షణం పూర్తి చేయాలని కోరుతూ రేపు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ పిలుపునిచ్చారు సమ్మెటవరి గూడెం గ్రామంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి రావెళ్ల రాజా అధ్యక్షతన రైతుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం వచ్చిన అకాల వర్షాల వల్ల అలాగే తుఫాను వల్ల ఈ ప్రాంత రైతంగమంతా నష్టపోయారని అదే చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ పూర్తయి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదని తక్షణం చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులు పూర్తి చేసి చింతలపూడి మండలానికి నీరు అందించాలని అదేవిధంగా ఫేస్ 1 ఫేస్ 2 లు పూర్తిచేసి ఏలూరు జిల్లా రైతంగం మొత్తాన్ని ఆదుకోవాలని భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తక్షణం చెల్లించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రేపు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయ వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ఎస్ ఆర్ కే ఆర్ లో ఫిబ్రవరి 2 ,3 తేదీలలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై రెండు రోజుల వర్క్ షాప్.



భీమవరం జనవరి 29 ప్రభాతవార్త భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2, 3 తేదీలలో హ్యాండ్సం వర్క్ షాప్ ఆన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను ఆయన సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణ రాజులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి నూతన టెక్నాలజీ పై ఎన్నో అవకాశాలు ఉన్నాయని అందువల్ల ముందుగానే రెండో సంవత్సరం విద్యార్థులకు ఇటువంటి అంశాలపై శిక్షణ అందించేందుకు తమ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీంతో పాటు కళాశాలలో ఉన్న నైపుణ్యం కలిగిన నిపుణులతో శిక్ష అందించటం వల్ల విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా కళాశాలలోని శిక్షణ పొందేందుకు ఆస్కారం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాలలోనే ఉన్న నిపుణులు సిఎస్సి అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. రవిబాబు, సిహెచ్ రఘురాం శిక్షణ అందించనున్నారని ఆయన వెల్లడించారు కార్యక్రమానికి కన్వీనర్ గా సిఎస్సి డిపార్ట్మెంట్ ప్రొఫెసర్, సిఐసి కోఆర్డినేటర్ డాక్టర్ కేవీ కృష్ణంరాజు, కోఆర్డినేటర్ గా సిఎస్సి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ సూర్యనారాయణ రాజు వ్యవహరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కె.వి. కృష్ణంరాజు, సూర్యనారాయణ రాజు, రవిబాబు రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల తర్వాత వైకాపా కనుమరుగు
## మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, జనవరి–29, ప్రభాతవార్త: వైకాపా దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైందని, రాష్ట్ర ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆచంట నియోజకవర్గం ఆచంట మండలం లంక గ్రామాల్లో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచారాన్ని పాల్గొన్నారు. లంక గ్రామాల చిరకాల వాంఛ వారిది నిర్మాణమని జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో వారధి నిర్మించి లంక గ్రామాల్లో పండించిన పంటను నగరాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తామని లంక వాసులకు హామీ ఇచ్చారు. ఆప్యాయంగా లంకవాసులను పలకరిస్తూ ఏప్రిల్ లో జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని పితాని సత్యనారాయణ అభ్యర్థించారు. లంకవాసులను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలైందని టిడిపి అందుకు సిద్ధమైందని పితాని సత్యనారాయణ వెల్లడించారు. ఎన్నికల్లో వైసీపీ బంగాళాఖాతం లో కలపడం ఖాయమని టిడిపి గెలిచి జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. యువతకు ఉద్యోగాలు రాక దగా పడిన మహిళలు టిడిపికి స్టార్ క్యాంపెనర్లని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కేతా మీరయ్య, వైస్ ఎంపీపీ ఎర్రగొప్పుల నాగరాజు, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, గంధం వెంకటేశ్వరరావు, కొండేటి సతీష్ కుమార్, ఎంపీటీసీ టీ ప్రసాద్, లంక రవీంద్రబాబు, కొండేటి వీరాస్వామి, తిరుమని వెంకటరమణ, కొప్పాడి వెంకటరమణ, రావి వీరాస్వామి, నల్లా శేఖర్, ఎం సీతారామచంద్రమూర్తి, జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత ట్రస్ట్ కు ఎన్ఎస్ భగవాన్ బాబు కుటుంబం సహాయం



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు పంచ గ్రామ రెడ్డి సంఘము అన్నదాత ట్రస్ట్ చే ప్రతిరోజూ పేదలకు దాతలు సహకారముతో ఉచితముగా గత 715 రోజులుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుచున్నది. సోమవారం దాతలు ఆచంట వాస్తవ్యులు ఎన్ఎస్ భగవాన్ బాబు శ్రీ మతి పద్మ, వీరి కుమార్తె భానుశ్రీ, కుమారుడు వెంకట ధనుష్ మరియు కుటుంబ సభ్యుల ద్రవ్య సహకారంతో ఏర్పాటు చేసిన భోజనాలు మరియు బట్టల సబ్బు, బ్రెష్, పేస్ట్, టంగ్ క్లీనర్, ఒంటి సబ్బు పంచ గ్రామ రెడ్డి సంఘ సభ్యులు పేదలకు పంపిణి చేసారు. దాతలకు పంచ గ్రామ రెడ్డి సంఘము వారు ధన్యవాదములు తెలియజేశారు.

## సారథి ఇంటికి క్యూ కట్టిన తెలుగుదేశం నేతలు



చాట్రాయి/ నూజివీడు జనవరి 29, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్టు కొలుసు పార్థసారథి ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో తెలుగుదేశం నాయకులు పార్థసారథి ఇంటికి క్యూ కట్టారు. ఇప్పటివరకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ముద్రబోయిన వెంకటేశ్వరరావు వర్గ విభేదాలు ఉ ండటంతో టికెట్టు పార్థసారధికి ఖరారు చేస్తారని ప్రచారం బలంగా వినపడటంతో నూజివీడు నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశం నాయకులు సారధి ఇంటికి వెళ్లి మద్దతు ప్రకటిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే పార్థసారథి నియోజకవర్గంలోని పలువురు నాయకులకు ఫోన్ చేసి తనకు మద్దతు తెలపాలని కోరడంతో పోటీపడి మరి వెళు _న్నట్టు తెలుస్తోంది. ఇప్పుడు వరకు ముద్రబోయినకు మాట జై కొట్టుకుంటూ తిరిగిన నాయకులు కూడా టికెట్ రాదనే విషయం తేలిపోవడంతో వారు కూడా వెళ్లి పార్థసారధిని కలుస్తున్నారు. వర్గ విభేదాలను పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇస్తున్నట్టు తెలుస్తోంది. నూజివీడు నియోజకవర్గం లో ప్రతి మండలంలో రెండు గ్రూపులు ఉండగా అందరూ కలిసికట్టుగా ఎగతాటిపై వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సారథి గెలుపు కోసం కృషి చేస్తామని ఆయనకు హామీ ఇస్తున్నారు. ఇది ఎలా ఉండగా ముద్రబోయిన వెంకటేశ్వరరావు సీటు తనకే దక్కుతుందని ప్రెస్ మీట్ లు పెట్టి మరీ చెప్పుకుంటున్నారు. ముద్రబోయినను బుజ్జగించకుంటే పార్టీకి నష్టం జరుగుతుందని ఆలోచనలో అధిష్టానం ముద్రబోయిన తో మంతనాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇది ఏమైనా నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో సారధి పేరు చెప్పడంతో జోష్ పెరిగినట్టు తెలుస్తోంది. చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పని చేస్తున్న మరిడి చిట్టిబాబు, ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వెూరంపూడి శ్రీనివాసరావులతో పాటు కొందరు బలమైన వర్గంగా ముద్రబోయినకు ఇప్పటివరకు మద్దతు ప్రకటించి ఒక్కసారిగా పార్థసారథి దగ్గరికి వెళ్లడంతో అందరూ అవాక్కవుతున్నారు. ఇది ఏమైనా నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులు సారధి పేరు వినగానే రెట్టింపు ఉత్సాహంతో ఉ న్నట్టు తెలుస్తోంది.

## రామకోటయ్యకు స్వాగతం పలికిన ప్రజలు



చాట్రాయి, జనవరి 29, ప్రభాతవార్త : చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య కు ప్రజలు నీరాజనాలు పలికారు. గ్రామంలో పర్యటించిన ఆయనకు సమస్యలను వివరిస్తూ తనకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్మశానం వద్ద బోరు లేక ఇబ్బంది పడుతున్నామని బోరు వేయించి ఇబ్బందులు తీర్చాలని ప్రజలు చెప్పగా ఆయన వెంటనే స్పందించి బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉందని దీనివల్ల చాలా ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు చెప్పగా తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పోతనపల్లి గ్రామం నుండి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో రామకోటయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఏసు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా.నా క్లయింట్ కోరశిక భూలక్ష్మి గారి నరసాపురం మండలం, లక్ష్మణేశ్వర గ్రామ పంచాయితీ ఏరియా, దాక్యుమెంట్ వీలునామా నెం.26/2006రుగా చెందినది. సదరాస్తిలో గృహనిర్మాణం చేయుట కొరకు వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెట్ నరసాపురం బ్రాంచ్ నందు ఋణముకై తనఖా చేయవలసి వున్నది.సదరాస్తికి సంబంధించిన లింకు వీలునామా ఒరిజినల్ రిజిష్టర్ లింకు దస్తావేజ నెం. 26/2006 లింక్‌కు దాక్యుమెంట్ జిరాక్స్ కాపీలు తీసుకొనుటకు వెల్తుండగా దస్తావేజు కవరిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు.నరసాపురం వెరిటాస్ ఫైనాన్స్ వారి బ్రాంచ్ నుండి నా క్లయింట్ ఋణము వినియోగించుకుంటున్నారు.సదరు ఋణమునకు హామీగా బ్రాంచ్‌కు అవసరమైన అన్నీ దాక్యుమెంట్లుతో పాటు డిపాజిట్ చేస్తున్నారు.కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దాక్యుమెంట్స్ దొరికిన యెడల వారు ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు అందజేయగలరు.ఈ దాక్యుమెంట్ దొరికినవారు వినియోగించిన యెడల చట్టవిరుద్ధమగును మరియు అవసరమగు చట్టవిరుద్ధమైన చర్యలు తీసుకోబడును. కావున ఈ ప్రకటన జారీచేయడమైనది.

మిరియాల కొండలరావు
సెల్. 9848655345
అడ్వకేట్
నరసాపురం.


## జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీలు
## 221 స్వీకరణ : డిఆర్ఓ వెంకటేశ్వర్లు




ప్రభాతవార్త–ఏలూరు : ప్రతి అర్జీ సంబంధిత అధికారులు క్షుణంగా పరిశీలించి సకాలంలో అర్జీదారుడికి నాణ్యమైన పరిష్కారం చూపించాలని డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు, హౌసింగ్ పిడి కె.రవికుమార్, డ్వామా పిడి రాము, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ మూర్తితో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం–స్పందన అర్జీలు 221 స్వీకరించడం జరిగిందని తెలిపారు. దేవులపల్లికి చెందిన కె.కరుణ తమ వారసత్వ భూమిని ఆక్రమించుకోవాలని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని రావాల్సిన తమ భూమిని ఇప్పించాలని అర్జీ అందజేశారు. ద్వారకాతిరుమలకు చెందిన హేమా పవన్ కుమార్ తమకు పంచాయితీవారు లేఅవుట్ వేసి ఇంటిస్థలం ఇచ్చినారని సదరు లేఅవుట్ లో ఉన్న దారి ఆక్రమించుకొని దారిలేకుండా కొంతమంది దౌర్జన్యం చేస్తున్నారని కావున ఆక్రమణదారిని తొలగించి దారి ఇప్పించమని అర్జీ అందజేశారు. కాట్లంపూడికి చెందిన మరియమ్మ అన్యాక్రాంతంగా జరుగుతున్నటువంటి డ్రైనేజీ త్రవ్వకాన్ని నిలుపుదల చేసి యధావిధంగా డ్రైనేజీని కొనసాగించేలా చేయాలని అర్జీ అందజేశారు. నడిపల్లి గ్రామానికి చెందిన తిరుపతిరావు తమ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా ఉందని సిసి డ్రైన్ లు నిర్మాణం సరిగా లేకపోవడం వల్ల మురుగునీరు నిల్వ వుండి దోమల వల్ల గ్రామ ప్రజలు అనారోగ్యానికి పాలవుతున్నారని పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత భోషాణంలో వెలుగు చూసిన పాత ఉత్తరాలు ఫొటోలు



ఆగిరిపల్లి జనవరి 29 ప్రభాతవార్త. :స్థానిక బ్రాహ్మణ వీధిలో రెండు నెలల క్రితం పురాతన భవనాన్ని తొలగిస్తుండగా బరువైన ఒక భోషాణం, ఏడు పాత ట్రంకు పెట్టెలు బయటపడటంతో గుప్త నిధులు అని తాసిల్దార్ వాటిని భద్రపరిచారు. సదరువిషయం భవన యజమానికి తెలియపరచగా భవన యజమాని అమెరికా నుండి రావటంతో రెవెన్యూ వారు పోలీసు, ప్రజల సమక్షంలో సోమవారం భోషాణము ట్రంకు పెట్టెలు తెరవటం జరిగింది. వాటిలో పుట్టపర్తిసాయిబాబా రాసిన ఉత్తరాలు ,పాత ఫోటోలు, పత్రికలు పాత దస్తావేజులు బయలు పడటం జరిగింది. వాటిని తాసిల్దార్ ఉదయభాస్కర్ యజమానులకు అప్పగించారు . సబ్ కలెక్టర్కు శుభాకాంక్షలు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పదోన్నతి పై నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. స్థానిక తాసిల్దార్ ఉదయ భాస్కరరావు ఆగిరిపల్లి లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోశాల వేద పోషణకు విరాళం.



ఆగిరిపల్లి జనవరి 29 ప్రభాతవార్త : స్థానిక వేద శాస్త్ర పాఠశాలలో నిర్వహిస్తున్న గోశాలకు వేద పోషణకు విజయవాడ వాస్తవ్యులు దేవులపల్లి సత్యనారాయణమూర్తి (తొంబై మూడు సంవత్సరాలు) 30 వేల రూపాయలు విరాళంగా అందించారు. వారిని పాఠశాల కార్యదర్శి ఎస్ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ అభినందించారు.

## చల్ల చింతలపూడి గ్రామ పరిసరాలలో పులి పాద ముద్రలు గుర్తించాం : డిఎఫ్ ఓ రవీంద్ర ధామ



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలోని చల్ల చింతలపూడి గ్రామ పరిసరాలలో పులి పాదముద్రికలు గుర్తించినట్లు డిఎఫ్ ఓ రవీంద్ర దామ తెలిపారు. నల్లజర్ల మండలము పుల్లలపాడు గ్రామ సమీపములో నల్లజర రిజర్వు ఫారెస్టులో పులి సంచరిస్తున్నట్లు పులి పాద ముద్రికల ద్వారా సమాచారం అందిందన్నారు. దీనిని బట్టి చూస్తే పులి తిరుగు ప్రయాణంలో ఉన్నట్లుగా పాదముద్రికల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అటవీశాఖ అధికారులు ఆ పులి సంచరించే ప్రాంతాల్లో న్యూఢిల్లీ ఎన్టిసిఏ సూచనలతో కెమెరాలు మరియు నిరంతరం పులి కదలికలను తెలుసుకోవడానికి ప్రత్యేక బృందాలు ద్వారా అడవి ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు. మైకు ద్వారా ఆయా గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో ప్రజలకు తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు.

## 31న కైకలూరులో జయహొ బీసీ సభ
### జయప్రదం చేయాలంటూ టిడిపి నేతలు పిలుపు



కైకలూరు జనవరి 29 (ప్రభాతవార్త) ఈనెల 31వ తేదీన కైకలూరు లో జరిగే జయహొ బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి నాయకులు బొమ్మనబోయిన విజయలక్ష్మి,వీరమల్లు నరసింహారావు, బలే యేసు రాజులు పిలుపునిచ్చారు. సోమవారం అటపాకలోని కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ప్రభుత్వంలో బీసీలకు జరిగిన నష్టాన్ని తెలుసుకునేందుకు జయహొ బీసీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన సాయంత్రం 3 గంటలకు ఆటపాకలోని కస్తూరి ప్లాజా అపార్ట్మెంట్ ఎదురుగా జయహొ బీసీ కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని కావున నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు, బీసీ సోదరి సోదరీమణులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా బీసీలకు జరిగిన అన్యాయాలను చెప్పుకునేందుకు ఒక వేదిక అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి నాయకులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో పార్టీ నేతలు పెనుమత్స వెంకట్, త్రినాధ్ రాజ్,పూల రాజీ,వీరాబత్తిన సుధా, తలారి రాజేష్, నారగాని వెంకట నాగేశ్వరరావు,మారగాని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల పై అవగాహనా సదస్సు



భీమవరం జనవరి 29 ప్రభాతవార్త :జరుగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి నైతికత, మానవ విలువలు, పర్యావరణ విద్య సరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని స్థానిక గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కాలేజ్ నందు సోమవారం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ ఇన్స్పెక్షన్ అధికారి (ఆర్ ఐ ఓ) కె. చంద్రశేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఐ ఓ కె.చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ నైతికత మరియు మానవ విలువలు పరీక్ష ఫిబ్రవరి 2 వ తేదిన, పర్యావరణ విద్య పరీక్ష ఫిబ్రవరి 3 వ తేది ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ రెండు పరీక్షలు ఉ త్తీర్ణులయితేనే ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందనీ తెలిపారు. గతంలో ఈ పరీక్షలలో ఉ త్తీర్ణులు కాని విద్యార్థులు ఇప్పుడు హాజరు కావచ్చునని తెలియజేసారు. విద్యార్థి ఏ కళాశాలలో విద్యను అభ్యసించుచున్నారో అదే కళాశాలలో ఈ పరీక్షలు రాయవలసి ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులందరూ తప్పనిసరిగా ఈ రెండు పరీక్షలకు హాజరై ఉ త్తీర్ణత చెందవలెనని తెలియజేసారు. మొదటి సంవత్సరం చదివే ప్రతి విద్యార్థి, వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యాలు ఈ పరీక్షల విషయంలో అవగాహన కల్పించి పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎద్యుకేషన్ అధికారి కె.వి. సత్యనారాయణ, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు యమ్. నరసింహామూర్తి, ఎ. రాజ్ కృష్ణ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం



అత్తిలి – జనవరి 29( ప్రభాత వార్త ): అక్కాపంతుల బాలాజీ అధ్యక్షతన మానవత – తణుకు సమావేశం తణుకు రోటరీ క్లబ్ నందు జరిగింది. ఆర్థిక సహాయం అవసరమైన మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ 2వ సం. చదువుతున్న విద్యార్థిని నెక్కంటి భువన సాయి దీప్తి కి కాలేజీ ఫీజు నిమిత్తం తణుకు మానవత సంస్థ నుండి 10 వేలు అందచేశారు. . ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆలపాటి సోమేశ్వరరావు, ఆనందం మస్తాన్ రావు, పులమాల భద్రం, పి శివన్నారాయణ, బి రామకాశి, మల్లిపూడి లక్ష్మి, ఇతర మానవత సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత భారత సంకల్పయాత్ర పల్లెల్లో వికసించింది - కీర్తి



కైకలూరు జనవరి 29 (ప్రభాతవార్త) : వికసిత భారత సంకల్పయాత్ర పల్లెల్లో వికసించిందని ఏలూరు జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం కైకలూరులో ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం చిట్టచివరి ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరాలి అనే సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అమలుచేస్తున్నారాన్నారు. చిట్ట చివరి గ్రామాలకి సైతం ఈ పథకాలు చేరాయో లేదో తెలుసుకోవడానికి ఈ యాత్రని దేశవ్యాప్తంగా ప్రారంభించారాన్నారు. కైకలూరు నియోజకవర్గంలో ముదినేపల్లి మండలంలో నవంబర్ 29న ప్రారంభమై, ఈ నెల 26న మండవల్లి మండలంతో ముగిసిందన్నారు . ఈ యాత్రలో పాల్గొన్న ప్రజలు నరేంద్ర మోడీ పథకాలను పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని,లబ్ధి పొందిన ప్రతి వారిని మేము కలసి ఇంకా అర్హత ఉ ండి వారికి రావాల్సిన పథకాలు రాలేకపోయినా ప్రజలను గుర్తించి అదే ప్రాంగణంలో అధికారులు యొక్క సహాయ సహకారాలతో వారికి ఆ పథకం వచ్చే విధంగా చేయడం జరిగిందన్నారు. ఈ యాత్రలో భాగంగా మేము సుమారుగా 500 మందికి ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్ ఉచితంగా అందే విధంగా వారికి సహకరించమన్నారు. ఈ యాప్ ద్వారా పాల్గొన్న ప్రతివారికి నరేంద్ర మోడీ అందిస్తున్నటువంటి పథకాలు పట్ల పూర్తి అవగాహన కలిగే విధంగా వారికి వివరించడం, లబ్ధిదారులతోటి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి అనుభవాలను అనుభూతులను తెలుసుకున్నామని,నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు పట్ల ప్రజల పూర్తి విశ్వాసంతో ఆనందంతో హర్షం వ్యక్తం చేసినట్లు చెప్పారు. 2047 నాటికి భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఉపయోగించుకుని ఆర్థిక భద్రతతో పాటు ఆరోగ్య భద్రత కూడా తీసుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థానానికి ఎదిగి నరేంద్ర మోడీ సంకల్పంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై 2047 నాటికి ఈ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అందరికీ వివరించడం జరిగింది.

## తణుకులో 15వ గీత కార్మికుల మహాసభలు.

అత్తిలి– జనవరి 29( ప్రభాత వార్త):ఆంధ్రప్రదేశ్ గీత కార్మికుల సంఘం 15వ రాష్ట్ర మహాసభలు ఈనెల 30, 31వ తేదీలలో తణుకులో జరుగుతాయని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కామన మునుస్వామి తెలిపారు. 30న గీత కార్మికుల సమస్యలపై మహాప్రదర్శన జరుగుతుందని తెలిపారు మహాసభకు ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ ,ఎన్వి రమణ, ఎం భాస్కరయ్య పాల్గొంటారని తెలిపారు. మహాసభలో గీత కార్మికుల సమస్యలపై చర్చిస్తారని జుత్తిగ నరసింహా మూర్తి తెలిపారు .కార్యక్రమంలో గుబ్బల వీర రాఘవులు ,మామిడి శెట్టి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## 503 వ రోజుకు చేరుకున్న అన్న కాంటీన్

. అత్తిలి – జనవరి 29( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్నా క్యాంటీన్ 503 వ రోజుకు చేరుకుంది . అత్తిలి మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన కన్నూరి దుర్గా రత్తయ్య, సత్యవతి కుమారుడు "దుర్గా శివరాం" పుట్టినరోజు సందర్భంగా టిడిపి ఆఫీసు నందు కేకు కట్ చేయించి నాయకులు ఆశీర్వదించారు. అనంతరం అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం ,వస్త్ర దానం నిర్వహించారు.

## యువకులకు క్రికెట్ వాలీబాల్ కిట్లు



చాట్రాయి, జనవరి 29,ప్రభాతవార్త : చాట్రాయి మండలం జనార్ధనవరం, చిన్నంపేట గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ మరియు వాలీబాల్ కిట్స్ ను నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అనుచరులు దారా సుందరం, కాసగాని వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా అందజేశారు. జనార్ధన వరం చిన్నంపేట గ్రామాలకు చెందిన యువకులు ఇటీవల రామకోటయ్య చాట్రాయి గ్రామానికి రాగా క్రీడల పై ఆసక్తి ఉందని మాకు క్రికెట్ వాలీబాల్ కిట్స్ అందజేయాల్సిందిగాకోరారు. దీనిపై స్పందించిన రామకోటయ్య యువకులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కిట్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడలలో వెనకబడి ఉన్నారని ముందంజలో ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉద్యోగాలలో క్రీడలలో రాణించిన వారికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అందువల్ల క్రీడలపై ఆసక్తి చూపి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాలకు కిట్లు పంపగా యువకులకు అందజేశారు. దీనిపై యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ రామకోటయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 5 జి అప్లికేషన్స్ తో నూతన యాంటీనా రూపొందించిన ఎస్ ఆర్ కె ఆర్ ప్రొఫెసర్కు డాక్టరేట్!



భీమవరం జనవరి 29 (ప్రభాతవార్త 5 జి అప్లికేషన్స్ తో మరింత సమర్థమైన సమాచారాన్ని అందించేందుకు నూతన యాంటీనా రూపకల్పన చేసిన భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణ కాంత్ వర్మ కు కర్ణాటకలోని బెల్గాం లో ఉన్న విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో పీహెచ్డీ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల మీటింగ్ హాల్లో కళాశాల సెక్రటేరియట్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణంరాజు శాంత వర్మ కృష్ణకాంత్ వర్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ కాంత్ వర్మ మాట్లాడుతూ బెంగళూరులోని నాగార్జున కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఈసీఈ హెడ్ డాక్టర్ కేవన్ నగేష్ పర్యవేక్షణలో తాను రూపొందించిన " డిజైన్ ఆఫ్ మల్టీ బ్యాండ్ అండ్ వైడ్ బ్యాండ్ మిమో యాంటీనా ఫర్ సబ్ 6జి హెచ్ జెడ్ 5జి అప్లికేషన్స్" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ అభివృద్ధికి ఉపయోగపడే పరిశోధనలు చేస్తే భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగం ఉంటుందని ఆ దిశగా యువ అధ్యాపకులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈసీఈ ఇన్ఛార్జ్ హెడ్ ప్రొఫెసర్ జీవి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి నేనే చేశా

## మళ్లీ దీవించండి మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, జనవరి- 29, (ప్రభాతవార్త: ఆచంట శాసనసభ్యుడిగా గెలిచి రాష్ట్ర మంత్రిగా లంక గ్రామాల అభివృద్ధి నేనే చేశా.. మళ్లీ ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానంటూ ఆచంట మండల పరిధి గోదావరి లంక వాసులకు పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదమల్లం, లంక కోడేరు, లంక అయోధ్య లంక గ్రామాల్లో ప్రజల వద్దకు పితాని కార్యక్రమంలో ఓటర్లను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే దత్తత గ్రామంలో సైతం అభివృద్ధి చేయలేని అసమర్థుడన్నారు. లంక గ్రామాలను అనుసంధానం చేస్తూ వారధి నిర్మిస్తానని, ఏటిగట్టు కోతకు గురి కాకుండా గట్టు పటిష్టత చర్యలు చేపడతానని అన్నారు. పెదమల్లం లంకలో శిథిలావస్థకు చేరిన అధికారంలోకి రాగానే రామాలయాన్ని అయోధ్య మాదిరిగానే రామాలయ నిర్మాణానికి నిధులు సమకూరుస్తానని అన్నారు. లంక గ్రామ వాసులకు తాగునీటి సమస్య, రహదారుల నిర్మాణం, ఏటిగట్టు కోతకు గురి కావడంతో రాయి కట్టుబడి నిర్మాణం చేపట్టాలని లంకవాసులు కోరారు. లంక వాసుల చిరకాల స్వప్నం వారధి నిర్మాణం అని తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 25 లక్షల వరకూ ఉచిత వైద్యం. విప్ గ్రంధి శ్రీనివాస్..



భీమవరం జనవరి 29 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జగనన్న సురక్ష వైద్య శిబిరాలపై సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించి వారి ప్రాణాలను నిలబెట్టే విధంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఆయన తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారని, కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను కూడా పెండింగ్ లో పెట్టి వెళ్లిపోయారని అన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించి గత తెలుగుదేశం ప్రభుత్వంలో కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను పూర్తిగా చెల్లించి తిరిగి తండ్రి బాటలోనే వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారని అన్నారు. 2019 నాటికి ఈ పథకంలో రెండు లక్షల వరకు ఉచితంగా వైద్యం అందగా ఆనాడు దానిని ఐదు లక్షల వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచారని అన్నారు. తిరిగి నేడు ఈ ఐదు లక్షల పథకాన్ని 25 లక్షల వరకు పెంచుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించారని అన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పథకం వర్తించని రోగులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా కూడా వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పాలనలో ఏనాడు కూడా వైద్య రంగానికి ప్రాధాన్యత లేకుండా పోయిందని, పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందలేదని విమర్శించారు. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం కరోనా లో సైతం కరోనా వైద్యాన్ని బ్లాక్ ఫంగస్ వైద్యాన్ని కూడా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో, మండల కేంద్రాలలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటుగా మరో ప్రక్క వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల ద్వారా ప్రజలకు అతి చేరువలో వైద్యాన్ని అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. అదే మాదిరిగా భీమవరం నియోజకవర్గంలోని ప్రజలకు, జిల్లా ప్రజలకు, కృష్ణాజిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆర్థికలేమితో వైద్యాన్ని పొందలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా ఉచితంగా వైద్యాన్ని అందించే కార్యక్రమాన్ని ఒక బృహత్తర పథకంగా అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమాన్ని అమలు చేస్తూనే విద్యకు, వైద్యకు అత్యంత అధిక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరోసారి కచ్చితంగా ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకుంటారని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు.

## గుడాల చేతుల మీదుగా బాల రెడ్డియ్య రెడ్డి జ్యువెలర్స్ ప్రారంభం



పాలకొల్లు (పోడూరు)జనవరి 29-ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణం లో నూతన బాల రెడ్డియ్య జూయలర్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడాల మాట్లాడుతూ వినియోగదారులను ఆకర్షించేలా వ్యాపారం ముందుకు సాగాలని కోరారు. గుడాల వెంట బలభద్ర వీర వెంకట సత్యనారాయణ గారు పాలకొల్లు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి రమేష్, ఇమ్మా కాశీ విశ్వనాధం, చదలవాడ సత్యనా, గెడ్డల నరసింహారావు, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# లక్కవరం ఎస్సైగా సుధీర్



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలంలక్కవరం ఎస్సైగా టి.సుధీర్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ద్వారకాతిరుమల నుంచి లక్కవరం పోలీస్‌స్టేషన్‌కు బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు. లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు, జూదాలు, పేకాట వంటి అసాంఘీక కార్యక్రమాల్లో ఎంతటి వారు పాల్గొన్నా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. యువకులు బండి రేసింగ్‌కు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై బార్ అసోసియేషన్ అవగాహన సదస్సు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది భోగరాజు రాంప్రసాద్ ల్యాండ్ టైటిలింగ్ చట్టం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు తల్లాడ అశోక్, మహిళా ప్రతినిధి బండారు లతా కుమారి, న్యాయవాదులు పొన్నా లక్ష్మణరావు, ఉద్దండం ఏసుబాబు, మేకల రామ్మోహన్‌రావు, తొర్లపాటి శ్రీనివాస్, కొండాబత్తుల నరసింహారావు, పిల్లి పెద్దిరాజు, మాండ్రు వరప్రసాద్, బల్లే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో జింక్ దాతులోప నివారణకు చర్యలు



పెనుమంట్ర, జనవరి-29, ప్రభాతవార్త: వరిలో జింక్ దాతులోపము నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహా పరిశోధనా సంచాలకులు డా.ఎం.భరతలక్ష్మి వరి రైతులకు పలు సూచనలు సలహాలు సోమవారం అందజేశారు. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాగాణి భూముల్లో వరిపంటను సంవత్సరాల తరబడి ఒకే పొలంలో సాగుచేయడం వలన నేలలో జింక్ దాతులోపం (తుత్తునాగం) ఏర్పడి దిగుబడులు గణనీయంగా తగ్గుతున్నాయి.

జింక్ లోపం రావడానికి ప్రధాన కారణాలు: సార్వా కంటే దాళ్వా వరి లో నాటిన 2 నుండి 4 వారాలలో జింక్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. మెరక తీసినటువంటి పొలాలలో జింక్ లోపం ఆశిస్తుంది.



**లోప లక్షణాలు :** జింక్ మూలకం మొక్క జీవనక్రియలలో అనేక ఎంజైమ్ లను ఉత్తేజపరచడం లోనూ, ఆక్సిన్ ల వంటి వృద్ధి నియంత్రకాల ఉత్పత్తిలో, నత్రజని జీవక్రియలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ప్రధానంగా జింక్ లోపంవలన నాటిన తరువాత మొక్క పైనుండి 3 లేదా 4 ఆకు మధ్య ఈనె తెల్లగా పాలిపోతుంది. మధ్య ఈనె ముందుగా ఆకుపచ్చ నుండి పసుపు రంగుకు తరవాత తెలుపు రంగుకు మారుతుంది మిగిలిన ఆకంతా, ముఖ్యంగా కొనభాగం మామూలుగా ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరవాత దశలలో ముదురు ఆకు చివరలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు రంగు లేదా ముదురు ఇటుక రంగు మచ్చలు ఏర్పడతాయి.

**లోప నవరణ చర్యలు :** నాట్లు వేసిన 2-5 వారల మధ్య పైరు మీద లోప లక్షణాలు గమనిస్తే పాత నీటిని తీసివేసి కొత్త నీటిని పెట్టాలి. తరువాత లీటరు నీటికి 2.0గ్రా. జింక్ సల్ఫేట్ (0.2%) కలిపి పైరంతా తడిచేలా పిచికారీ చేయాలి. ఒక ఎకరాకు చేతి పంపుతో 200 లీటర్ల నీటిని పిచికారీ చేయాలి. ఎట్టి పరిపరిస్తితుల్లో భాస్వరం సంబందిత ఎరువులలో జింక్ సల్ఫేట్ కలిపి వేయరాదు. కనీసం 2-3 రోజుల వ్యవధి ఉండాలి. భూసార పరీక్షలలో జింక్ స్థాయి 0.65 ఎర్ర నేలల్లో మరియు నల్ల నేలల్లో 0.7 పి.పి.ఎం కంటే తక్కువగా ఉన్నప్పుడు ముందుగా నివారణ చర్యలు చేపట్టాలి.

## విద్యార్థినిలపై హెచ్ఎం అసభ్య ప్రవర్తన పై వేణుమాధవ్ రెడ్డి సీరియస్



పెనుమంట్ర, జనవరి-29, ప్రభాతవార్త: అత్తిలి మండలం బల్లిపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యులు విద్యార్థుల పట్ల అసభ్య ప్రవర్తనపై రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వస్తువుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర యువజన కార్యదర్శి కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి సీరియస్ అయ్యారు. గత కొంతకాలంగా నాలుగో తరగతి విద్యార్థినులను వంట గదిలోకి తీసుకెళ్లి సెల్ ఫోన్ లో వీడియోలు చూపించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై స్పందించి కన్నతండ్రి వయస్సు లో ఉండి విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువు ఇలాంటి దారుణానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. దీంతో ప్రధానోపాధ్యాయులు పై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. సంబంధిత విద్యార్థునుల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పటికే హెడ్ మాస్టారు పై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ పలు సెక్షన్లు క్రింద కేసు నమోదు కేసు నమోదు చేశామన్నారు. విద్యార్థినులకు ప్రభుత్వం తరపు నుండి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటికలను సుందరమ్గా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే నిమ్మల.



పాలకొల్లు ప్రభాతవార్త: పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటికలను అత్యంత సుందరవణంగా తీర్చిదిద్దుతానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం ఆగర్తి పాలెం గ్రామ హిందూ స్మశాన వాటికలో ఎంపీ నిధులు 5 లక్షలతో నిర్మించనున్న దహన షెడ్డుకుసోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు పట్టణంలో హిందూ స్మశాన వాటికను అత్యంత సుందరంగా ఆహ్లాదకరంగా కైలాస వనంగా నిర్మింప చేశానని, అదే తరహాలో పాలకొల్లు పట్టణంలో ఉన్న క్రిస్టియన్ స్మశాన వాటికలను, గ్రామాల్లోని హిందూ, క్రిస్టియన్స్ స్మశానవాటికులను నిర్మించాలన్నదే తన ఆశయంగా చెప్పారు. వీటన్నిటిని 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడే చేయాలనుకున్న దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో నిధులు లేక చేయలేకపోయాను అన్నారు. అధికారంలోకి వచ్చేది టిడిపి జనసేన కూటమి ప్రజా ప్రభుత్వమేనని, తప్పనిసరిగా ఇచ్చిన మాట నెరవేరుస్తానని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు యూనిట్ ఇంచార్జి కోడి విజయభాసక్కర్, శ్రీ రెడ్డి బాబులు, గీడుగు కిరణ్, ఎంపీటీసీ నున్న బోయిన సత్యనారాయణ, ఉంగరాల నరసింహారావు, కడలి శ్రీను, కావలి సీతరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో బాధితులను కాపాడిన వారికి రూ.5 వేలు నజరానా : ఎంవిఐ ప్రసాద్



ప్రభాతవార్త-ఏలూరు : రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి బాధితులను కాపాడిన వారిని ప్రోత్సహిస్తూ ఐదు వేల రూపాయల నగదు బహుమతి, ఆపద్బాంధవుడిగా గుర్తించి ప్రభుత్వం సేవా పత్రం అందిస్తుందని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉప రవాణా కమీషనరు యస్. శాంతకుమారి ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంవిఐ కెవిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం 30 ఏళ్ళ లోపు వయసు వారే మరణిస్తున్నారని అన్నారు. దీనికి కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం తదితర కారణాల వలన జరుగుతున్నాయన్నారు. మీపై మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని, అదేవిధముగా హెల్మెట్, సీట్ బెల్ట్ తదితర భద్రతా నియమాలు పాటిస్తూ ఉన్నప్పుడు మాత్రమే ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చన్నారు. మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి.నాగ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా 16 నుంచి 35 ఏళ్ళ మధ్య వయసు వారు మరణిస్తుండటం చాల బాధాకరమని అన్నారు. 18 ఏళ్ళ వయసు నిండిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు జి.ప్రసాద్, కెవిఎస్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అజ్మీరా బద్దు, జి.స్వామి, రోడ్డు భద్రతా వైద్యురాలు మౌనిక, రోడ్డు భద్రతా వైద్యురాలు జి. మౌనిక, కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

### అన్నదాన భవన నిర్మాణానికి రూ.92,006/- లువిరాళం.



కాళ్ల జనవరి 29, (ప్రభాతవార్త): మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు విరివిగా ఇస్తున్నారని కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ తెలిపారు. కాళ్ళకూరుకు చెందిన యతిరాజుల ఆండాళ్ గోష్టి (మహిళా భక్త బృందం) అన్నదాన భవన నిర్మాణమునకు రూ:50,000/- లు. కీ:శే: భూపతిరాజు సుబ్బరాజు నాగమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు భూపతి రాజు నరసింహారాజు రూ:5,000/-లు పొత్తూరి వెంకటరాజు రూ:25,000/-లు భీమవరంకు చెందిన గోమగుంట్ల వెంకట నాగ రామ సుశాంత్ రూ:12006/- లు అన్నదాన భవన నిర్మాణమునకు విరాళం అందజేశారని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ తెలిపారు.

## నేటి నుండి ఆసరా మహొత్సవాలు:

### ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు



పోడూరు, జనవరి-29, ప్రభాతవార్త: డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీ ప్రకారం డ్వాక్రా రుణ మాఫీ పూర్తి స్థాయిలో నాలుగు విడతల్లో వారి ఖాతాల్లోనే జమ చేయడం జరిగిందని, ఇందుకోసం నేటి నుండి ఆసరా మహొత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. సోమవారం మండలంలోని తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో వద్ద ఏర్పాట్లను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో క్యాంపు కార్యాలయం నందు ఘనంగా మనసారా ఆసరా సంబరాల మహొత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో డాక్వా అక్క చెల్లెమ్మలకు రూ.173 కోట్లు వరకూ వారి ఖాతాల్లో జమ చెయ్యాడం జరిగిందని అన్నారు. 2019 నాటికి రుణాలు తీసుకున్న 43,050 మంది అర్హులుగా గుర్తించి వారి ఖాతాల్లో జమ చేసామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30 నుంచి 10 రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు సుమారు 5వేల మంది డ్వాక్రా మహిళలు సంబరాల్లో పాల్గొనే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మీయ విందు అందించి, వారికి అందిన ఆసరా గురించి వివరించనున్నమని తెలిపారు. ఇది పార్టీలకు అతీతంగా కార్యక్రమం అని అన్నారు. దీంతో పాటు అక్క చెల్లెమ్మలకు చీర, సారే పంపిణీ ఉంటుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చెప్పిన అభివృద్ధి ఎక్కడా కానరాదు

### బండారు మాధవ నాయుడు విమర్శ



ప్రభాతవార్త నరసాపురం : శంకుస్థాపన చేసి నాలుగేళ్లు దాటిన పూర్తి చెయ్యని నరసాపురం మండలం నవరసపురం- మేడపాడు రహదారి ని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గం లోనే కాదు అటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా వైసిపి పాలనలో ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తూ అవినీతి మయంగా జగన్ పాలన సాగుతుందని ఆయన అన్నారు. గతంలో ఎవరు చెయ్యని, ఎన్నడూ లేని అభివృద్ధి నేను చేశాను అని ఎమ్మెల్యే పలికారని అన్నారు. కావాలంటే తను శంకుస్థాపన చేసిన పనులన్నీ చూసుకోండి అని సాక్షాత్తు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పత్రిక ముఖంగా మాట్లాడారనీ మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే చెప్పే అభివృద్ధి నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో ఎక్కడ కనపడటం లేదని మాజీ ఎమ్మెల్యే అన్నారు. నవరసపురం రహదారి గుంతలతో ప్రమాదకరం గా ఉందని అన్నారు. ప్రయాణం నరకం గా మారిందని ఆటో డ్రైవర్లు, ప్రజలు వాపోతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెప్పిన మాటలకు క్షేత్రస్థాయి లో పనులకు పొంతన లేదనీ అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో పలు రహదారులను అభివృద్ధి చేశామని చెబుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నాలుగేళ్ల క్రితం నవరసపురం రహదారి పనులకు భూమి పూజ చేసినా ఇప్పటికీ మొదలుపెట్టలేదంటే ఎమ్మెల్యే అసమర్థ పాలన ఏలా వుందో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. ఈ రోజు నుండి ఎమ్మెల్యే ప్రసాదరాజు శంకుస్థాపన చేసిన పనులు, ఏ స్థాయిలో ఉందో, నియోజకవర్గాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి చేశారో ప్రజలకు చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, మాజీ వైస్ ఎంపిపి అంద్రాజు రామన్న, టిడిపి జిల్లా శెట్టిబలిజ సాధికారిక సమితి కడలి మోహన్ప్ రేవు ప్రభు దాస్, కొట్టు పండు, చెంపాటి సత్యనారాయణ రాజు, కొండేటి శ్రీను, శింగంశెట్టి తాతాజీ, గుబ్బల వీరాస్వామి, వాతాడి కృష్ణ, సరిపల్లి సర్పంచ్ ఈద సురేష్ బాబు, మెరుగుమువ్వల రాంప్రసాద్, బస్వాని ఏడుకొండలు, పులపర్తి త్రిమూర్తులు, ఆకన కోటి, గుత్తుల బద్దయ్య, అందే సత్యనారాయణ, పోలిశెట్టి సత్తిబాబు, నవరసపురం నాయకులు చింతాడ నిరిక్షణారావు, సుంకర శ్రీరామచంద్ర మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు సింథసిస్ చేయూత




ప్రభాతవార్త నరసాపురం :శ్రీ వైయన్ కళాశాల మరియూ టేలర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సింథసిస్ సహకారంతో ఆర్ధికంగా వెనుక బడిన ప్రతిభావంతులకు (అరువదివేలు)కాలేజీ ఫీజులను సమకూర్చి విద్యార్థులకు అందచేయడం జరిగినది. ఎంసి ఏ మొదటి సంవత్సరం చదువుతున్న వి నాగేంద్ర, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న టి రజనీ, బి ఏ రెండోవ సంవత్సరం చదువుతున్న శ్రీనివాస వర్మ లకు ఈ సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రెటరీ & కరస్పాండెంట్ శ్రీ చినమిల్లి సత్యనారాయణ ప్రిన్సిపాల్ కనక రాజు. సింథసిస్ సభ్యులు రంగినీడి సుబ్బారావు, మట్టా సుధీర్ మోహన్, కేపిటల్ రాజు, రౌతుల రామ్మోహన్ కళాశాల వివిధ విభాగదిపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కాలేజీ సెక్రెటరీ & కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారాయణ సింథసిస్ సభ్యులను అభినందించారు.

## 1 భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాల్సిందే....




నరసాపురం, జనవరి 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టాన్ని (యాక్ట్ 27/2023) రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా నరసాపురం బార్ అసోసియేషన్ నాయకులు ఆర్.జి.కుమార్, మోచర్ల సత్యకృష్ణ, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), చేగొండి బాలాజీ, కురెళ్ళ సోమ శేఖర్, ఉల్లంపర్తి సత్యనారాయణ, చెన్నూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ఎక్కడైనా భూ వివాదాలు ఏర్పడినప్పుడు సివిల్ కోర్టుల ద్వారా వాటిని ప్రజలు పరిష్కరించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే భూమి రికార్డుల మ్యూటేషన్లు రెవిన్యూ అధికారుల అధీనంలో ఉన్నాయని, ఆస్తుల రిజిస్ట్రేషన్ ల కోసం ప్రత్యేకంగా ఓ విభాగం కూడా ఉందని వారు వివరించారు.. అయితే వాటిని అన్నింటినీ కాదని కొత్త చట్టంలో పూర్తి అధికారాలను రెవిన్యూ అధికారులకు సంక్రమింప చేయడం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులూ, భారత రాజ్యాంగం మరియు వివిధ కేంద్ర చట్టాలలో ఉన్న నిబంధనలకు విరుద్ధమని వారు స్పష్టం చేసారు. ప్రభుత్వం స్థిరాస్తులకు సంబంధించిన రెవిన్యూ వసూళ్ల నిమిత్తం మాత్రమే రెవిన్యూ రికార్డులను నమోదు చేయవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు. కానీ స్థిరాస్తుల హక్కుల నిర్ధారణ అధికారాలను రెవిన్యూ అధికారులకు పూర్తిగా అప్పగించినట్లయితే రాజకీయ నాయకులు,అధికారుల వత్తిడికి లోనై తద్వారా ప్రజలకు ఉన్న ఆస్తి హక్కులను హరించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. కొత్త చట్టంలో న్యాయవ్యవస్థకు ఉన్న అధికారాలను తొలగించి పూర్తిగా రెవిన్యూ అధికారులే ఆస్తి హక్కును నిర్ధారించడం, వివాదాలు పరిష్కరించడం, సహజ న్యాయ సూత్రాల ప్రాతిపదికగా ఆస్తి హక్కును నిర్ధారిస్తామని చట్టంలో పేర్కొనడం ఆక్షేపణీయం అని వారు విమర్శించారు. ప్రజల ఆస్తుల భద్రతకు ప్రమాదకరంగా చట్ట నిబంధనలు ఉన్నందున ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు... ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, పుప్పాల వెంకట కృష్ణారావు, కామన బాల సత్యనారాయణ, దొంగ నరసింహరాజు, నిడుమోలు ఆనంద చక్రవర్తి, ఇ.జె.దాసు, గోడి సత్యనారాయణ, గన్నాబత్తుల మత్స్య వల్లభరావు, బసవా నమశివాయ, కోటిపల్లి శ్రీనివాసమూర్తి, కె.ఏసుబాబు, రంపా పుల్లాజీ, దొంగ సుభాష్ బాబు, అడ్డాల తులసీ దాసు, గునిశెట్టి శ్రీనివాసరావు, చేగొండి గణేశ్వరావు, నక్కా ఆనంద్ బాబు, సోడదాసి శ్రీధర్, కొప్పర్తి నగేష్, బోళ్ళ విక్రమార్కుడు తదితరులు పాల్గొన్నారు.

# తాజాగా వండాలంటే..



**వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి తెచ్చుకుంటాం. కొనేటప్పుడు ఒక్కోదాన్నీ ఏరికోరి తాజాగా కొంటాం కానీ, వాటిని సరిగా నిల్వ చేయకపోవడం వల్ల రెండు రోజులకే వడలిపోతుంటాయి. అలా కాకూడదంటే...**

- మారిన జీవనశైలితో కూరగాయల్ని ముందే తరిగి పెట్టుకోవాల్సిన పరిస్థితి అందరిదీ. అయితే,. అవి రంగూ, రుచీ పోకుండా ఉండాలంటే.. కాస్త నిమ్మరసాన్ని వాటిపై చల్లి డీప్ ఫ్రిజ్‌లో పెట్టండి. అంతేకాదు, వీటిని ఎయిర్‌టైట్ కంటైనర్‌లలో పెట్టాలి. లేదంటే వెంటనే పాడవుతాయి.
- . అన్ని రకాల కూరగాయ ముక్కల్ని కలిపి ఒకే బాక్సులో పెట్టొద్దు. ఎందుకంటే అవి ఒక్కోటీ ఒక్కో తత్వాన్ని కలిగి ఉండి త్వరగా చెడిపోతాయి. అలానే, ఉల్లిపాయ, వెల్లుల్లిలను వేటికవే విడిగా భద్రపరచాలి. వీటిని ఫ్రిజ్‌లో పెట్టేకంటే.. పొడిగా, గాలి ధారళంగా తగిలే ప్రదేశంలో ఉంచితే సరిపోతుంది.
- ఇతర కూరగాయలతో పాటు బంగాళాదుంపలను నిల్వ చేస్తే త్వరగా కుళ్లిపోతాయి. బదులుగా వాటిని వెల్లుల్లితో కలిపి పెట్టండి. ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.
- క్యారెట్ పై భాగాన్ని తీసేసి, గాలి చొరని డబ్బాల్లో వేసి ఫ్రిజ్‌లో పెట్టాలి. టొమాటోలు కుళ్లిపోకుండా ఉండాలంటే. జిప్‌లాక్‌కవర్‌కి చిన్న చిన్న రంధ్రాలు చేసి లోపల పెడితే చాలు. చాలా రోజులు వాడుకోవచ్చు.
- అల్లాన్ని ఫ్రిజ్‌లో పెడితే బూజు వచ్చేస్తుంది. బదులుగా చిన్న కుండలో మట్టిని వేసి అందులో వేయండి.
- కరివేపాకు, కొత్తిమీరలను కలిపి దాయకండి. వాటిని కడిగి పొడి వస్త్రంపై ఆరనిచ్చి ఆ తర్వాత గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో పెడితే సరి. సువాసననీ తాజాదనాన్నీ కోల్పోవు. ❑

# శ్రీరాముని కథను చిత్రాల ద్వారా..



**ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవాలన్నది ఆమె చిన్ననాటి కల. పెళ్లై భర్తతో అడుగు పెట్టిందేమో మట్టి ఇంట్లో ! పెద్దగా చదువుకుందీ లేదు. అలాంటావిడ ప్రభుత్వం తరఫున ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులెన్నో చేపట్టే స్థాయికి చేరుకున్నారు. దేశమంతా ఆసక్తిగా చూస్తోన్న అయోధ్య రామమందిర ప్రారంభ క్రతువులో భాగమవ్వడమే కాదు.. శ్రీరాముని కథను ఈ తరానికి చిత్రాల ద్వారా అందిస్తున్నారు. మసూమా రిజ్వీ.. మన తెలుగు ఆడపడుచు ప్రయాణమిది !**

ప్రవాసీ భారతీయ కేంద్ర భవనం.. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులను ఒక తాటిపైకి తేవడం, వారి ప్రయాణం, విజయాలను అందరితో పంచుకునేలా ఏర్పాటు చేసిన వేదిక. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తీర్చిదిద్దడానికి ప్రపంచవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించారు. చివరగా ఇద్దరు ఎంపికయ్యారు. రెండు నెలల్లో పూర్తి చేయాలన్నది లక్ష్యం.. విదేశీ నిపుణుడు అసంభవం అంటే.. ఆయనతోపాటు ఎంపికైన తెలుగమ్మాయి మసూమా రిజ్వీ ఆ సవాలుని స్వీకరించడమే కాదు. విజయవంతంగా తీర్చిదిద్ది, ప్రధాన మోదీ సహా అందరి అభినందనలూ అందుకున్నారు. మసూమ పుట్టింది తూర్పుగోదావరి జిల్లా. మధ్య తరగతి కుటుంబం.. 19 ఏళ్లకే పెళ్లి అయ్యింది. భర్త సైనికుడు. చిన్నప్పటి నుంచీ ఇళ్లను తీర్చిదిద్దడమంటే ఇష్టమామెకు. ఎన్నో కలలతో భర్త వెంట దేశ సరిహద్దుకు వెళ్తే.. మట్టి గోడలు, గడ్డి పైకప్పున్న ఇల్లు చూపించారు. నిరాశపడ్డా తప్పని పరిస్థితి అందమైన ఇంటి కల మాత్రం బలంగా నాటుకుపోవడంతో తిరిగి చదువుకోవాలనుకున్నారు. అందుకే ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులు చేశారు. సహజ ఆసక్తి వల్లేమో తన ఆలోచనలతో ఇట్టే మెప్పించేవారీమె.

అంతేకాదు. సంప్రదాయాలకు విలువనిస్తూనే తక్కువ బడ్జెట్‌లో అందంగా తీర్చిదిద్దుతారన్న పేరును తెచ్చుకున్నారు. అయితే ఓ సంఘటన మాత్రం ఆవిడ దారిని మార్చింది. మసూమకి పురాతన కట్టడాలంటే ఇష్టం. ఓసారి వాటికి గోడలకు వేసినట్టుగా రంగులు వేయడం చూసి తట్టుకోలేక పోయారు. ఆపబోతే చేదు అనుభవం ఎదురైంది. అది ఆవిడను పురాతన వస్తువులు, కట్టడాలను భద్రపరిచే, ఎగ్జిబిషన్లు వగైరా నిర్వహించే క్యూరేటింగ్ వైపు నడిపింది. దానిలో దానితోపాటు పిహెచ్‌డి. మ్యూజియాలజీ కోర్సులూ చదివారు.

**చరిత్ర చదివి....** ఆర్ట్ మనసుకు సంబంధించింది. దీనికి నిర్ణీత వేళల్లో పనిచేయడం తగదని నమ్మిన ఆమె 2007లో బెలిటాను ప్రారంభించారు. పురాతన కట్టడాల పునరుద్ధరణ ప్రాజెక్టులెన్నో చేపట్టారు. రాష్ట్రపతి భవన్, మానిక్‌షా సెంటర్, దీన్‌దయాళ్ మ్యూజియం, ఆర్ట్ ప్రాజెక్టులు వంటి ప్రభుత్వ ప్రాజెక్టులు ఆమెకు పేరు తెచ్చిపెట్టాయి. స్పేస్ డిజైనింగ్ అంటే అందంగా కనిపించేలా ఖరీదైన ఫర్నిచర్, పెయింటింగ్‌లపై దృష్టిపెట్టడమే కాదు. మనసుపైనా ముద్ర వేయాలనుకుంటా. అందుకే దానికి సంబంధించిన చరిత్ర చదువుతాననే మసూమ దేశంలోని ప్రముఖ డిజైనర్లలో ఒకరిగానేకాదు. ఆసియాలోనే ఉత్తమ క్యూరేటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు.





**మహిళల కోసం....** అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడి విమానాశ్రయాన్ని తీర్చిదిద్దారు మసూమ. బాల్యం నుంచి అయోధ్య చేరేవరకూ రాముని జీవిత ప్రయాణాన్ని కలంకారీ, పటచిత్ర, రాజారవివర్మ చిత్రాల్లో తీసుకొస్తున్నారీమె. దేశవ్యాప్తంగా 100 మంది కళాకారులతో పనిచేస్తోన్న మసూమ మొదటి ప్రాధాన్యం మహిళలకే. వారిని ప్రోత్సహించడం తన కర్తవ్యమనే ఆవిడ. గ్రామీణ మహిళా కళాకారులకు మెంటారింగ్ చేయడమే కాదు. ఉపాధినీ చూపిస్తున్నారు. పలు ఎన్‌జీఓలతోనూ కలసి పనిచేస్తున్నారు. ఖాళీ సమయాల్లో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుంటారు. ఉన్నది ఒకటే జీవితం ఏదైనా ఇప్పుడే చేయాలనుకుంటా. కాబట్టే 50 ఏళ్ల వయసులో పిహెచ్‌డి చేశా. మిమ్మల్ని మీరు నమ్మండి. కలలు కనే ధైర్యం చేయండి చాలు. కోరుకున్నది సాధిస్తారంటారీమె. ❑

# అమ్మాయి ఎదుగుతోందా ?



కొంతమంది అమ్మాయి చిన్నప్పుడు వాగుడుకాయలా ఉండే వారు ఒక్కసారి మాట్లాడటమే మానేస్తారు. పిల్లలెదుగుతున్నప్పుడు వచ్చే ఈ మార్పులను గుర్తించాలంటున్నారు నిపుణులు.

ఎంత ఎదిగినా తల్లికి పిల్లలెప్పుడూ చిన్నపిల్లలానే కనిపిస్తారు. అది సహజం. పిల్లలకు ఏం తెలియదు. నేను చెప్పే కానీ చేసుకోలేరు అనుకుంటారు అది మన అమాయకత్వం. అందుబాటులో ఉన్న సాంకేతికత, విద్యావిధానం, మారుతున్న సంస్కృతి వంటివన్నీ పిల్లను ప్రభావితం చేస్తున్నాయి. దాంతో వారి ఆలోచనా విధానం, విశ్లేషణ విస్తృతమవుతోంది. ఇవన్నీ వాళ్లని మానసికంగా బిజీ చేస్తుంటాయి. దాంతో వాళ్లు కాస్త మౌనంగా ఉండొచ్చు. ఆ సమయంలో వారిని అర్థం చేసుకోవాలి. అంతేకానీ నిందించొద్దు. పిల్లలు నెమ్మదిగా సర్దుకుని జరిగింది చెబుతారు.

**నిర్లక్ష్యం వద్దు ..** పిల్లలకేం సమస్యలుంటాయని అనుకోవద్దు. ఆ వయసుకు సంబంధించినవెన్నో ఉంటాయి. మనకు తేలికగా అనిపించొచ్చు కానీ.. వాటి నుంచి బయటకు రావడం తెలియక అయోమయానికి గురవుతారు. అలాంటప్పుడు వాళ్ల కోసంలోంచి అర్థం చేసుకుని సలహాలు, సూచనలివ్వండి. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూనే, ఎలా ముందడుగు వేస్తే అనుకున్న లక్ష్యాలను సాధంచగలరో మృదువుగా వివరించండి. బదులుగా.. తిట్టడం మొదలుపెట్టారనుకోండి. మరోసారి మీవరకూ రాకుండా.. సొంత నిర్ణయాలు తీసుకుంటారు. అలాగని వాళ్ల ప్రతిచిన్న విషయంలోనూ తలపెట్టకుండా.. వాళ్లకు కొద్దిగా స్పేస్ ఇవ్వడం మంచిది. మొత్తానికి ఒక స్నేహితురాలిలా వ్యవహరిస్తే మంచిది. ❑

## చెలి చిట్కా

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సివస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు. ❑

# తియ్యటి బిర్యానీ



ఒడిశా ప్రసిద్ధ వంటల్లో 'కనికా స్వీట్ ఒకటి. దీన్నే 'స్వీట్ పులావ్' అని కూడా అంటారు. ఎలా చేయాలంటే ఓ కప్పు బాస్మతి బియ్యాన్ని అరగంట సేపు నానబెట్టి, వడకట్టి పక్కనుంచుకోవాలి. కడాయిలో రెండు టేబుల్‌స్పూన్ల నేతిలో.. చారెడు జీడిపప్పు, పిస్తా, కిస్మిస్‌లను వేయించి, పక్కకు తీయాలి. అదే కడాయిలో బిర్యానీ ఆకులు2, యాలకులు 5, లవంగాలు 4, స్టార్ మొగ్గలు 2, అంగుళం దాల్చిన చెక్క ముక్క, ఒక చెంచా మిరియాలు. చారెడు ఎండుకొబ్బరి ముక్కలు వేసి వేయించాలి. దానికి నానబెట్టిన బియ్యం జత చేసి.. కొద్దిసేపు వేయించాలి. అందులో పసుపు, తగినంత ఉప్పు, నాలుగు టేబుల్ స్పూన్ల పంచదార, జీడిపప్పు, పిస్తా, కిస్మిస్‌లు, ఇంకో చెంచా నెయ్యి వేసి కలియతిప్పాలి. రెండు కప్పుల నీళ్లు పోసి మూత పెట్టి, సన్నసెగ మీద ఉడికించాలి. అంతే ఘుమఘుమలాడే తియ్యటి కనికా లేదా స్వీట్ పులావ్ సిద్ధమైపోతుంది. మరీ తీపి, మరి కారం కాకుండా మధ్యస్తమైన రుచి కోరుకునేవారికి ఇది చాలా నచ్చుతుంది. ముఖ్యంగా చలికాలం నోటికి హితవుగా ఉంటుంది. జలుబును నిరోధిస్తుంది. ఈ ఒడిశా వంటకాన్ని ఇతర రాష్ట్రాల వారు కూడా ఇష్టంగా తింటారు. ❑

# లావెండర్ ఆకులతో..

సువాసనభరితమైన లావెండర్‌ను పరిమళాల తయారీలో వాడుతారన్నది తెలిసిందే వీటిని ఇండోర్ ప్లాంట్స్‌గా కూడా పెంచరుతారు. అయితే పువ్వులకే కాదు లావెండర్ ఆకుల్లో కూడా అనేక ఔషధగుణాలున్నాయట. అవేంటో తెలుసుకుందాం.

**ఒత్తిడి తగ్గిస్తుంది...** లావెండర్ ఆకులతో కషాయం చేసి తాగితే ఒత్తిడి తగ్గుతుంది. తాజా ఆకులను కొన్నింటిని తీసుకుని సన్నగా కట్‌చేసి వేడినీటిలో వేసి ఐదునిమిషా లుంచి వడకట్టాలి. ఈ కషాయాన్ని తీసుకోవడం వల్ల ఒత్తిడి దరిచేరదు. అంతేకాదు డెజర్ట్‌లు, సలాడ్‌లలో సన్నగా తరిగిన లావెండర్ ఆకులను చేర్చుకుంటే ఆహారానికి కొత్తరుచిని తేవడమే కాదు, మంచి సువాసననూ జోడిస్తుంది.



**. సహజ క్లీనర్ :** గ్లాస్ టేబుళ్లనూ తలుపుల్ని శుభ్రం చేయడానికి ఇవి చాలా ఉపయోగపడతాయి. ఈ ఆకుల్లోని యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఫంగల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయవు. దీనికోసం ఒకగాజు సీసాలో వెనిగర్, తాజా, లేదా ఎండిన లావెండర్ ఆకులను వేసి వారం రోజులు ఉంచాలి. తర్వాత వడకట్టి ఈ మిశ్రమంతో గృహోపకరణ వస్తువుల్నీ శుభ్రం చేయవచ్చు. అంతేకాదు, కొన్ని ఆకులను పొడి చేసి కారు, రూమ్‌లలో ఎయిర్‌ఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు.

**నిద్రపుచ్చే దిండ్లు :** దీని సుమాసన ఒత్తిడి తగ్గించి సుఖనిద్రకు దోహదపడుతుంది. ఎండిన లాండెండర్ ఆకులను తీసుకుని చిన్న చిన్న దిండ్ల మాదిరిగా కుట్టి వాటిని తలగడలుగా ఉపయోగించవచ్చు. ఇది ఆరోమాథెరపీగా పనిచేస్తుంది.

**కండరాలకు ఉపశమనం :** మీరు మీ ఇంట్లోనే స్పా అనుభూతిని పొందాలంటే మాత్రం ఇది ఓ సారి తప్పక పాటించాలి. ఇంట్లో దొరికే ఎప్సమ్‌సాల్ట్‌కి కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్‌ని, ఎండిన ఆకులని కలిపి కొన్ని నిమిషాలుంచి తర్వాత వినియోగించాలి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి తగ్గ కండరాలకు ఉపశమనం లభిస్తుంది. ❑

# ఇంట్లోనే జిమ్ కావాలంటే..

**ఫిట్‌నెస్ సాధించాలంటే జిమ్‌కే వెళ్లాలా? వేల కొద్దీ డబ్బు ఖర్చు పెట్టి శిక్షణలో చేరాలా? అంటే.. ఆ అవసరం లేదంటున్నారు నిపుణులు. తక్కువ ఖర్చుతోనే ఇంట్లోనే ఓ మినీ జిమ్‌ను ఏర్పాటుచేసు కోవచ్చంటున్నారు. తద్వారా జిమ్ తరహా అనుభూతిని పొందడంతో పాటు ఖర్చునూ ఆదుపు చేసుకోవచ్చంటు న్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాంరండి..**

- ఇంట్లోనే జిమ్‌ను ఏర్పాటుచేసుకోవాలంటే ముందుగా గుర్తుంచకోవాల్సి విషయం. ఇంట్లో ఎంత ఖాళీ ప్రదేశం ఉందని! దీనికోసం ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించగలరా? లేదంటే బాల్కనీలో ఏర్పాటుచేసుకుంటారా? అనేది నిర్ణమించుకోవాలి. అప్పుడే ఆ ప్రదేశాన్ని బట్టి జిమ్‌ను ఏర్పాటుచేసుకోవడం సులువవుతుంది.
- జిమ్ సెంటర్లో మాదిరిగా ఇంట్లోనూ అన్ని రకాల ఫిట్‌నెస్ మెషినరీ ఉండాల్సిన అవసరం లేదు.



దానివల్ల ఇంట్లో ప్రదేశం, డబ్బు.. రెండూ వృథా! కాబట్టి మీరు చేరుకోవాల్సిన ఫిట్‌నెస్ లక్ష్యమేంటోముందు నిర్ణయించుకోండి. అందుకు ఉపయోగపడే జిమ్ మెషినరీ గురించి నిపుణుల్ని అడిగి తెలుసుకుంటే. దాన్నే ఇంట్లో ఏర్పాటుచేసుకోవచ్చు. దీంతో పాటు ఒక యోగా మ్యాట్ తీసుకుంటే.. పులప్స్, పుషప్స్.. వంటి నెలపై చేసే వ్యాయామాలకు అనువుగా ఉంటుంది.

- జిమ్ మెషినరీపై డబ్బు వృథా ఎందుకు అనుకునే వారు.. ఇంట్లో ఉండే కొన్ని రకాల వస్తువుల్నీ వ్యాయామాల కోసం ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు.. బరువైన వస్తువుల్ని వెయిట్ లిఫ్టింగ్ కోసం, పుషప్స్ కోసం బాస్కెట్ బాల్, జంపింగ్ కోసం స్కిప్పింగ్ రోప్, కార్డియో వ్యాయామాల కోసం మెట్లనూ ఉపయోగించచ్చు.
- ఫిట్‌నెస్ మెషినరీని ఎంచుకునే వారు. ఒకే మెషీన్‌తో విభిన్న రకాల వ్యాయామాలు చేయగలిగేలా మల్టీపర్పస్ మెషీన్స్‌ని ఎంచుకుంటే డబ్బు. ఇంట్లో స్థలం.. రెండూ ఆదా అవుతాయి. ఉదాహరణకు.. స్టెబిలిటీ బాల్‌తో కోర్ వ్యాయామాలు, యోగా.. వంటివి సాధన చేయచ్చు.
- ఇంట్లో జిమ్‌ను ఏర్పాటుచేసుకోవాలనుకునే వారు.. ఆ ప్రదేశంలో గాలి, వెలుతురు, ధారాళంగా ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే. వ్యాయామం చేసే క్రమంలో శరీరం చెమటలు కక్కుతుంది. ఇలాంటప్పుడు గాలి తగలకపోయినా చిరాగ్గా అనిపిస్తుంటుంది. అలాగే సహజసిద్ధంగా బయటి నుంచి వచ్చే వెలుతురు మనసును ఉత్తేజితం చేస్తుంది.
- . సొంతంగా చేసే వ్యాయామాలే కాదు.. నిపుణుల ఆధ్వర్యంలో చేసే వర్కవుట్లు . వాటి కోసం నిపుణులు నిర్వహించే ఆన్‌లైన్ తరగతుల్ని ఫాలో అయితే ఖర్చు తగ్గుతుంది. ఈ క్రమంలో సంబంధిత జిమ్ మెషినరీని ఇంట్లో ఏర్పాటుచేసు కోవడం తప్పనిసరి.
- . కొంతమంది ఇంట్లో గార్డెన్ ఉంటుంది. అలాంటి వారు తమ జిమ్ మెషినరీని ఆ పచ్చటి చెట్ల మధ్యలో ఏర్పాటుచేసుకోగలిగితే.. ఇటు మానసికోల్లాసం, అటు ఇంట్లో స్థలం కూడా ఆదా అవుతుంది. ఇక ఈ సదుపాయం లేని వారు తాము ఏర్పాటుచేసుకున్న జిమ్ ప్రదేశంలో ఇండోర్ ప్లాంట్స్ అమర్చుకోవచ్చు. మానిసకోల్లాసం కోసం ఆ ప్రదేశాన్ని తమకు నచ్చినట్లుగా అలంకరించుకోవచ్చు.❑

# పర్ణశాల

ఆధ్యాత్మికం

**పర్ణశాల పేరు వింటేనే** అడవుల్లో ఉండే ప్రకృతి సౌంద ర్యం అక్కడ సంచరించే జంతు జాలం. కొలనులు, కొండల కోనల జలపాతాలు, కళ్ళముందు కనిపి స్తాయి. అటువంటి పరిసరాల్లో వెదుళ్ళు తాటాకులతో నిర్మించబడే కుటీరమే పర్ణశాల. సాధారణంగా మహా మునులందరూ తమ తపోభంగం కాని ప్రదేశంగా, అరణ్యాలలో నివాసాలు ఏర్పరుచుకుని అక్కడ లభించే కందమూలాలను ఆహారంగా గ్రహిస్తూ, ప్రశాంత జీవనం గడుపుతూ ఉంటారు. రాజకుమారులైన సావిత్రి సత్యవంతులు, దమయంతి నలుడిని. సీత రాముడవని వివాహామాడి, వైభవంగా బ్రతికే అవకాశాలున్నా, అందమైన పర్ణశాలలలో, ఆనందంగా ముంగిట ముగ్గులు, లతలు రకరకాల పూవులు, కుందేళ్ళు, లేళ్ల మధ్య సంచరిస్తూ ,పతి



పరిచర్యలతో రాచరిక భోగాలు మరిచారు. అలాగే అత్రిమహాముని అనసూయ, గౌతముడి అహల్య, భర ద్వాజుడు వంటి మహానీయులు వనవాసంతో తపోనిష్ఠలతో భగవంతుడి కృపకు పాత్రులు అయితరించారు. వీరి మనుగడ పర్ణశాలే. ఒక, రామాయణ కాలంలో త్రేతాయుగ పురుషోత్తముడు శ్రీరాముడు, తల్లి కైకేయి కోరిక మేరకు, సతిసీత, సోదరుడు లక్ష్మణుడితో అయోధ్యను వీడిఅరణ్య వాసం పదునాలుగు సంవత్సరాలు పర్ణశాలలో కాలం గడపడం రామాయణకావ్యంలో ప్రధాన ఘట్టంగా ప్రసిద్ధి చెందడం పురాణాలకే పరాకాష్ట. సీతాపరహరణం, హనుమంతుడి మైత్రి సూర్పణఖ పరాభవం, వారి దుర్మరణం ఈ సంఘటనలన్నీ సీతా రాములకు పర్ణశాల పరిసరాలలో జరిగినట్లు, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నిరూపణగా ఎన్నో ఆనవాళ్ళు అక్కడ కనిపించడం విశేషం. అందుకే ఏడేటా భద్రాచలం పుణ్య క్షేత్రంలో సీతారామ కల్యాణాలు కనువిందు కలిగిస్తాయి. అగ్ని ప్రవేశ అనంతరం, పునీతమయిన సీత, అయోధ్యలో శ్రీరామపట్టాభిషేకం కాగానే మహారాణిగా, భోగ భాగ్యాల జీవితం లభించిన తరుణంలో, గర్భవతియైన ఆమెను రాముడు వరంకోరుకోమని అడిగినప్పుడు జానకీమాత తిరిగి వన వాసంలో ఉండాలని అభిలషించగా, రాజ్యంలో ఒక చాకలి నిందనుసాకుగా తీసుకుని సీతను అడవికి పంపగా, అక్కడ సీత వాల్మీకి ఆశ్రమంలో ఆశ్రయం పొంది లవకుశులకు జన్మ ఇవ్వడంతో పర్ణశాలలోనే, కవలలు, శ్రీరాముడి లీలలు వర్ణిస్తూ భక్తి గానం చేయడం కర్ణపేయం. శ్రవణానందం. ఇలా శ్రీరాముడు వివిధ ప్రదేశాలలో పర్ణశాలలు నిర్మించుకుని 14 సంవత్సరాలు గడుపగా అవి అన్నీ దేవాలయాలుగా, పుణ్యక్షేత్రాలుగా భక్తులకు దర్శనీయ స్థలాలుగా రూపొంది తరతరాలను అలరింపచేస్తున్నాయి. మన పూర్వీకులు సైతం, పేదవారిలా గుడిసెలలో ఆనందమయ జీవితం కుటుంబాలు వచ్చే పోయే బంధువులతో, గడిపిన కాలం కుటీరం వంటి, వర్ణశాలలను తలపించేలా ఉండేవి ఇంటి ముందు శుభ్రం చేసి, కళ్ళాపి చల్లి, ముగ్గులువేసి, పూలు కూరగాయల మొక్కలు పెంచి, ఒకరి కొకరు సాయాలతో సంతోషంగా ఉండేవారు. తదుపరి వాటి స్థానంలో మేడలు, మిద్దెలు, ఆ తరువాత ఆధునికంగా ఫ్లాట్స్ నిర్మించుకునే స్థాయికి రావడంతో పూరిపాకలు కనుమరుగై ఒకేచోట పలు కుటుంబాలు నెలకొని, పర్ణశాలలపేరే వినపడదు. అడవులకేగే తాపసులులేరు. ఇవన్నీ కాలానుగుణంగా జరిగే పరిణామాలు ఏది ఏమైనా అంతా మన మంచికే అన్నట్లుగా మార్పులు మనుషుల్లో ఏర్పడి అన్నీ దేవుడి కలికాలలీలలుగా భావించాలి. ❑

- యం.వి. రమణకుమారి

# నుదుటిపైకి జారేలా..



ముఖానికి అందం తెచ్చి పెట్టేవి శిరోజాలే. అందుకే యువతరం ఎప్పటికప్పుడు కొత్తరకాల హెయిర్‌కట్స్‌ని ప్రయత్నిస్తూ మరిసిపోతుంటుంది. అలాగన ఇతాజా ఫ్యాషన్లను అనుసరించడమే కాదు. ముఖాకృతికి తగ్గట్లుగా ఎంచుకోవడమూ ముఖ్యమే అంటారు ఫ్యాషన్ నిపుణులు. అందుకోసం కొన్ని సూచనలూ చేస్తున్నారు.

**బ్రో లెంగ్ బ్యాంగ్స్ :** గుండ్రటి, కోల, పలకల ముఖాకృతి కలవారికి ఈ స్టైల్ బాగుంటుంది. కనుబొమలపై వరకూ వచ్చేలా జుట్టుని ముందు భాగంలో కత్తిరిస్తారు. ఇవర్లన్నీ అసమానంగా ఉండటమే దీని ప్రత్యేకత. ఈ కట్‌తో జుట్టు, ఒత్తుగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

**మైక్రో బ్యాంగ్స్ :** కురచ జుట్టు, క్రాఫ్ స్టైల్ ఉన్నవారికి ఈ కత్తిరింపు బాగుంఉంది. జుట్టుని తక్కువ ఎత్తులో కట్ చేయడం వల్ల నుదురు విశాలంగా కనిపిస్తుంది. ఎటువంటి ముఖాకృతి కలవారికైనా ఈ మైక్రో బ్యాంగ్స్ నప్పుతాయి.

**లాంగ్ కర్టెన్ బ్యాంగ్స్:** ఈ స్టైల్ కట్‌తో జుట్టు కెరటాల్లా తేలియాడుతున్నట్లే కనిపిస్తుంది. ముఖాకృతిలోని లోపాలనూ కనిపించనీయదు. రింగులు తిరిగే కురులున్నవారికి ఇది మరింత మంచి లుక్‌నిస్తుంది.

**ఫేస్ ఫ్రేమింగ్ లేయర్స్ :...** శిరోజాలను మందంగా కనిపించేలా చేస్తుందీ హెయిర్ కట్. ఫేస్‌కి ఇరువైపులా ఉన్న జుట్టుని లేయర్స్‌లా కత్తిరిస్తే ఈ లుక్ వస్తుం ది. కెరటాల్లా కనిపిస్తూ ఆకట్టుకుంటుంది. గుండ్రటి ముఖాకృతి ఉన్నవారికి మరింత అందాన్ని తెచ్చిపెడుతుంది. ఆధునిక, సంప్రదాయ దుస్తులన్నింటి మీదకూ ఇది మెప్పిస్తుంది. ❑



# మెగాస్టార్‌ను కలిసిన కెఎస్‌భరత్




**హైదరాబాద్:** టాలివుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా స్టార్‌క్రికెటర్ కెఎస్‌భరత్‌మర్యాదపూర్వకంగా కలిసాడు. ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌నేపథ్యంలో హైదరాబాద్‌లోనే ఉన్న కెఎస్‌భరత్ చిరంజీవి నివాసానికి వెళ్లాడు. అరంగటపాటు గడిపాడు. ఈసందర్భంగా తన టెస్ట్ జెర్సీని మెగాస్టార్ చిరంజీవికి బహుమతిగా ఇచ్చాడు. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారానికి నామినేట్ అయిన నేపథ్యంలో ఆయన ఇంటికి సందర్శకుల తాకిడి పెరిగింది. సినీరాజకీయ ప్రముఖులతోపాటు క్రికెటర్లు కూడా ఆయన్ను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మెగాస్టార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. చాలారోజులుగా తన అభిమాన హీరో చిరంజీవి కలవాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ టెస్ట్ నాలుగురోజుల్లోనే ముగియడంతో ఐదోరోజు కెఎస్‌భరత్‌కు వీలుచిక్కడంతో చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు.

# తనపై దాఖలైన పరువునష్టం కేసు కొట్టివేయాలని ధోనీ పిటిషన్

**న్యూఢిల్లీ:** తనపై మాజీ బిజినెస్ భాగస్వాములు దాఖలుచేసిన పరువునష్టం దావాను కొట్టివేయాలని, విచారణ అర్హత లేదని ఢిల్లీ హైకోర్టుకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ నివేదించాడు. మాజీ భాగస్వాములు మిహిర్ దివాకర్, ఆతడి భార్య సౌమ్యాదాస్ హైకోర్టులో ఈపిటిషన్ దాఖలుచేసినసంగతి తెలిసిందే. తమ పరువుకు




భంగం వాటిల్లేందుకు కారణమైన ధోనీతోపాటు కొన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు మీడియా సంస్థలపై నష్టపరిహారంతోపాటు ఎలాంటి కథనాలు ప్రచురించకుండా నిరోధించాలని పిటిషన్‌లోకోరారు. దీనితో ధోనీ తరపున ప్రతినిధులు హైకోర్టుకు హాజరయ్యారు. తాము రాంచీ కోర్టులో వారిపై పిటిషన్ దాఖలుచేసిన తర్వాతనే ధోనీపై వారు పరువునష్టం దావా వేసారు.

తమకు ఎలాంటి నోటీసులు డాక్యుమెం ట్లు అందలేదని, హైకోర్టురిజిస్ట్రీద్వారానే కేసునమోదయినట్లు తెలిసిందన్నారు. వారి వాదనలను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు మూడురోజుల్లో ధోనీ న్యాయవాదులకు పిటిషన్‌దారుల తరపున న్యాయవాది డాక్యుమెంట్లు అందించాలని ఆదేశించింది. ఈదశలో ధోనీతోపాటు మీడియా సంస్థలు పలు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వ్యతిరేకంగా ఎలాంటిమధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేమని హైకోర్టు వెల్లడించింది.

అయితే పిటిషన్‌దారుల పరువుకు నష్టం కలిగించేలా కంటెంట్‌ను పోస్టుచేయకుండా ఆ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశిస్తామని తెలిపింది. తర్వాత విచారణను ఏప్రిల్ 3కు వాయిదావేసింది.



# పేసర్ బుమ్రాకు ఐసిసి మందలింపు

**హైదరాబాద్:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రాను ఐసిసి మందలించింది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లోజరిగిన తొలిటెస్టులో బుమ్రా ఐసిసి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించింది. ఆతడినిమందలించడంతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించింది. తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా సహనం కోల్పోయాడు. బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఓలీపోప్‌ను ఔట్‌చేసేందుకు తీవ్రంగాయత్నించాడు. ఈ క్రమంలోనే కాసనత సహనం కోల్పోయిన బుమ్రా ఓలీపోప్ పరుగుతీసే సమయంలో ఉద్దేశ్యపూర్వకంగా అడ్డువెళ్లాడు. దాంతో ఇద్దరూ ఒకరినొకరు ఢీకొన్నారు. ఈ ఘటనలో బుమ్రాదే తప్పిదంగా భావించిన అంపైర్లు మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసారు. ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 రూల్‌ప్రకారంబుమ్రా తప్పుచేసాడని భావించిన రిఫరీ ఆతనిపై చర్యలు తీసుకున్నాడు. బుమ్రా కూడా తన తప్పును అంగీకరించడంతో మందలింపుతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించి వదిలేసాడు. రెండేళ్లకాలంలో నాలుగు డీమెరిట్‌పాయింట్స్‌వస్తే ఒక టెస్టు లేదా రెండుపరిమిత ఓవర్ల మానయచ్ ఆడకుండా నిషేధిస్తారు. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆరువికెట్లు తీసాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై అద్భుత బౌలింగ్‌తో చెలరేగాడు. ఓలిపోప్‌ను 196 పరుగులవదనద ఔట్‌చేసి ఔరా అనిపించాడు. అయినా కూడా భారత్‌కు ఈమ్యాచ్‌లో ఓటమి తప్పలేదు.

# రెండో టెస్టుకు రాహుల్, జడేజాలు దూరం!




సెలక్షన్‌కమిటీసర్ఫరాజ్‌ఖాన్, సౌరభ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను ఎంపికచేసింది. ప్రస్తుతం సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్ భారత్ ఏ జట్టు తరపున ఇంగ్లండ్ ఏజట్టుతో అనధికారిక టెస్ట్ సిరీస్ ఆడుతున్నారు. భారత జట్టుకు ఎంపికయిన ఆవేశ్‌ఖాన్ ప్రస్తుతం రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఆతని సేవలు అవసరం అయితే భారత్‌జట్టులో చేరతాడు. జట్టులోకి వచ్చినా తుదిజట్టులో సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించే అవకాశం లేదు. ఆతడికి రజత్‌పటీదార్‌తో పోటీ

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తోరెండో టెస్ట్‌కనఉ ముందు టీమిండియాకు బిగ్‌షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, స్టార్ బానయటర్ కెఎల్‌రాహుల్‌లు గాయాలతో జట్టుకు దూరం అయ్యారు. తొడ కండరాల గాయంతో రవీంద్రజడేజా, కుడితొడ నొప్పితో కెఎల్‌రాహుల్‌లు రెండో టెస్టుకు దూరం అయ్యారని బిసిసిఐ వెల్లడించింది. ఇద్దరినీ బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోందని తెలిపింది. ఇద్దరి స్థానాల్లో అజిత్ అగార్కర్ సారథ్యంలోని మెన్స్ ఉంది. వాషింగ్టన్‌సుందర్ రీఎంట్రీతో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే అవుతుంది. వైజాగ్ వేదికగా శుక్రవారం రెరండో టెస్టుప్రారంభం అవుతుంది. రెండో టెస్టుకు భారత్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ధృవ్‌జురైల్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఉంటారు.



# ఐపిఎల్ 17 సీజన్‌కోసం పంత్ రెడీ!

**బెంగళూరు:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రీఎంట్రీకి సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్‌గా రీ ఎంట్రీ ఇస్తానని చెపతున్నాడు. కెరీర్‌లో రాకెట్‌గా దూసుకెళుతున్న సమయంలో కారు యాక్సిడెంట్ జీవితాన్ని తల్లకిందులుచేసింది. రెండేళ్లక్రితం నాటి యాక్సిడెంట్‌ను గుర్తుచేసుకున్న పంత్ ప్రపంచంలో నా కథ ముగిసిందని జీవితంలో మొదటిసారి అనిపించిందని, నేను ఎంతో అదృష్టవంతుడిని అని ఎంతోపెద్దప్రమాదంనుంచి బతికి బయటపడ్డానని అన్నాడు. ఏదో శక్తితనను కాపాడిందని, కోలుకునేందుకు 16నుంచి 18 నెలలు పడుతుందని డాక్టర్లుచెప్పారన్నాడు. రెండోజీవితం లభించినందుకు లక్కీగా ఫీలవుతున్నానన్నాడు.

ప్రమాదం జరిగిన తర్వాతనుంచి పంత్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి వెళ్లి శిక్షణపొందుతున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. కష్టమైన వ్యాయామాలుచేసి తక్కువ సమయంలోనే ఫిట్‌గా మారాడు. ప్రస్తుతం బ్యాటింగ్‌ప్రాక్టీస్‌తో బిజీగా ఉన్న పంత్ ఐపిఎల్ 17వ సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

# భారత్ డేవిస్‌కప్ జట్టుకు పాక్ వీసాలు!

**న్యూఢిల్లీ:** భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాకిస్థాన్ వీసాలు జారీచేసింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం రోహిత్‌రాజ్‌పాల్ బృందానికి వీసాలు మంజూరుచేసింది. 60 ఏళ్ల తర్వాత టీమిండియా ఇపుడు దాయాది గడ్డపై అడుగుపెడుతోంది. ఫిబ్రవరిలో డేవిస్‌కప్ వరల్డ్‌గ్రూప్ ప్లే ఆఫ్స్ ఆడేందుకు భారత బృందం పాకిస్థాన్‌కువెళ్లనుంది. ఇస్లామాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో భారత్, పాకిస్థాన్ జట్లమధ్య ఫిబ్రవరి 3,4 తేదీల్లో డేవిస్‌కప్ టైమ్యాచ్‌జరుగుతుంది. తొలిసారిగా 1964లో పాక్‌కు భారత్‌జట్టు వెళ్లింది. లాహోర్‌లోజరిగిన ఆమ్యాచ్‌లో భారత్4-0తో పాక్‌ను చిత్తుచేసింది. 2019లో కజకిస్తాన్ వేదికగా దాయాదులు తలపడిన టైమ్యాచ్‌లోరనూ భారత్ 4-0తో విజేతగా నరిలిచింది. దాంతో 2019లో మాదిరిగానే ఈసారి కూడా తటస్థ వేదికపై టైమ్యాచ్ నిర్వహించాలని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ను భారత్ అధికారులు కోరారు. ఐటిఎఫ్ అధికారులు అంగీకరించలేదు. ఈసారి భారత్‌ఝట్టు టైమ్యాచ్‌కోసం పాక్‌కువెళ్లాల్సి వచినచంది. ఈసారి స్టార్‌ప్లేయర్ రోహన్ బోపన్న పాక్‌కు వెళ్లడంలేదు. టీమ్‌లో రోహిత్‌రాజ్‌పాల్, యుకీ బ్రాంబీ, రామ్‌కుమార్ రామనాథన్, ఎన్‌శ్రీరాం బాలాజీ, సాకేత్‌మైనేని, నికీ కలాఇయండాపూనచ, దిగ్విజయ్ ఎస్టీ ప్రజ్వల్‌దేవ్‌లు ఉంటారు.

# మళ్లీ పెరుగుతున్న క్రూడ్ ధరలు..

**న్యూఢిల్లీ, జనవరి 29:** ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. గడచిన మూడు రోజులుగా రేట్లలో పెరుగుదల కొనసాగుతూనే ఉంది. మూడు రోజుల కిందట అమాంతం క్రూడాయిల్ ధరలు 3శాతం మేర పెరిగిన విషయం విదితమే. అయితే దీనికి కొనసాగింపుగా సోమవారం కూడా చమురు ధరలు అంతర్జాతీయంగా ఒక శాతం మేర పెరుగుదలను నమోదుచేశాయి. ప్రధానంగా అమెరికా ఎకానమీ బలం పుంజుకోవడం, ఎర్ర సముద్రంలో పెరుగుతున్న దాడుల వల్ల ఉద్రిక్తతలు, రష్యాలోని ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి వంటి అనేక కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ క్రూడ్ చమురు రేటు 83 డాలర్ల నుంచి 84.38 డాలర్లకు పెరిగింది. ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఎర్ర సముద్ర మార్గంలో హౌతీలు చేస్తున్న క్షిపణి దాడి మెర్చ్ నౌకలను వెనక్కి వెళ్లేలా చేస్తున్నాయని కొన్ని కథనాలు వెల్లడించాయి. ఇది ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణాలతో రానున్న కాలంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వీటికి తోడు చమురు ఉత్పత్తి సమైక్య ఒపెక్ తన చమురు మార్కెట్ వాటాను గత కొన్ని రోజులుగా కోల్పోతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలను పెంచే క్రమంలో కొన్ని నెలలుగా ఉత్పత్తిని తగ్గిస్తూ ముందుకు సాగడం దీనికికారణంగా నిలుస్తోంది. అలాగే నాలుగో త్రైమాసికంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి పుంజుకోవడం, చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగిగాడిలోకి రావడంవల్ల వినియోగం పెరగడం ధరల పెరుగుదలను ప్రేరేపిస్తోంది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** గత వారం డీలా పడిన దేశీయ మార్కెట్లు, ఈ వారం బౌన్స్ బ్యాక్ అయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ఊతమిచ్చింది. గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 1240.90 పాయింట్లు పెరిగి 71,941.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 385 పాయింట్లు పెరిగి 21,737.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.83.14గా ఉంది. ఐటిసి, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 83.35 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2027 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు, క్రూడాయిల్ ధరలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కీలక భూమిక పోషించింది. సోమవారం ట్రేడింగ్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీ షేర్లు దాదాపు 7శాతం మేర పుంజుకున్నాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా రూ.19.56 లక్షల కోట్ల దాటింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్‌ఇలో రిలయన్స్ షేరు 4.8శాతం వాటాను పెంచుకునేందుకు ఎల్ఐసికి ఆర్‌బిఐ అనుమతిచ్చిందన్న వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ నింపాయి. దీంతో ఇంట్రాడేలో బ్యాంకు షేర్లు రెండు శాతం మేర లాభపడ్డాయి. ఇదీ సూచీలు రాణించడానికి కారణమైంది. మార్కెట్లకు ఊతమిచ్చేలా చైనా చేపట్టిన చర్యల రణంగా చాలా వరకు ఆసియా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మరో వైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన నేపథ్యంలో యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమైంది.




# క్షీణించిన భారత్ పెట్రోలియం లాభాలు



**ముంబై, జనవరి 29:** ప్రభుత్వ రంగంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసికంలో నికరలాభాలు తగ్గిపోయాయి. అయితే మార్కెట్ నిపుణుల అంచనాలు మాత్రం దాటేసింది.కంపెని నికరలాభం 60.03శాతం క్షీణించింది. 3397.27 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 3270న కోట్లు మాత్రమే అంచనా వేస్తే వాటిని అధిగమించి లాభాలు ఆర్జించింది. రాబడులు 11.47శాతం పెరిగి 1,15,4984.24 కోట్లుగా వెల్లడించింది. ఇతర బిజినెస్ నిపుణులు మాత్రం 1,05,220.86 కోట్లుగా అంచనావేసారు. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 51.77శాతం పడిపోయాయి. 6226.25 కోట్లుగా ఉంది. అదే సర్వేల అంచనాలుచూస్తే 5123.23 కోట్లే ఉంది. ఇక మార్జిన్ 5.39శాతం తగ్గింది. 12.53శాతం నుంచి గణనీయంగా తగ్గింది. అదే నిపుణుల అంచనాలు మాత్రం 4.9 శాతంగా ఉన్నాయి. నికరలాభాలు 60.03శాతం క్షీణించి 33897.27 కోట్లుగా ఉన్నాయని తేలింది. మార్కెట్ అంచనాలు 3270 కోట్లే ఉన్నాయి. స్థూల రిఫైనింగ్ మార్జిన్ తొమ్మిదినెలలకుగాను బ్యారెల్‌కు 14.72 డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం ఈ మార్జిన్ బ్యారెల్‌కు 20.08 డాలర్లుగా ఉంది. ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్డు ఇన్‌ఫ్రా సెస్ వంటి వాటి ప్రభావం ఉన్నాయి. ఇక రిఫైనరీ అమ్మకాలు 5.45శాతం పెరిగాయి. 9.86 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. మార్కెట్‌లో అమ్మకాలు కూడా త్రైమాసికం వారీగా 5.99 శాతం నుంచి 12.92 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇక ఎగుమతుల విక్రయాలు 12.5శాతం ఉండేవి కాస్తా 0.28 మిలియన్ మెట్రిక్ టన్నులకు పడిపోయాయి. కంపెనీ షేర్లు 3.88శాతం పెరిగి 492.80 వద్ద ట్రేడ్ అయ్యాయి.


# వ్యూహాత్మకంగా కొనసాగుతున్న పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు

**ముంబై, జనవరి 29:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు క్రమంగా భారతీయ మార్కెట్లకు దూరమవుతున్నారు. మార్కెట్ల గందరగోళం కొనసాగుతున్న వేళ విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను విక్రయించి లాభాలను స్వీకరిస్తున్నారు. ముఖ్యంగా యుఎస్ బాండ్ ఈల్డ్ పెరగడం వల్ల జనవరి నెలలో ఇప్పటి వరకు రూ.24,700 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విత్‌డ్రా చేశారు. అయితే వారు ప్రస్తుతం డెట్ మార్కెట్‌పై బుల్లిష్‌గా ఉన్నారు. సమీక్షలో ఉన్న కాలంలో డెట్ మార్కెట్లో రూ.17,120 కోట్లను నింపారని డిపాజిటరీలతో డేటా వెల్లడించింది. జనవరి 25 వరకు ఉన్న డేటాప్రకారం భారతీయ ఈక్విటీలలో రూ.24,734 కోట్ల నికర పెట్టుబడి పెట్టారు. దీనికి ముందు ఎఫ్‌పిఐలు మొత్తం డిసెంబరులో రూ.66,134 కోట్లు, నవంబర్‌లో రూ.9వేల కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. విపరీతంగా పెరుగు తున్న యుఎస్ బాండ్ రాబడులు క్యాష్ మార్కెట్లో ఇటీవల అమ్మకాలను ప్రేరేపించిందని కూడా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో 5శాతం నుంచి 3.8 శాతానికి పడిపోవడం వచ్చిన ర్యాలీకి తాజాగా 4.18 శాతానికి పెరిగిన రాబడులు అవరోధంగా మారింది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడానికి ముందు విదేశీ ఇన్వెస్టర్లు వడ్డీ రేట్ల దృష్టాంతంపై అనిశ్చితిపై క్లారిటీ కోసం వేచిచూసే ధోరణిని కొనసాగిస్తున్నారు. 2024 ప్రారంభం నుంచి ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీ మార్కెట్లు ఆల్‌టైమ్ హై లెవెల్స్‌ను తాకినందున లాభాలను బుక్ చేసుకుంటూ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. డిసెంబర్‌లో డెట్ మార్కెట్‌లో రూ.18,302 కోట్లు, నవంబర్‌లో రూ.14,860 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్ల నికర పెట్టుబడులను ఎఫ్‌పిఐలు చేశాయని గణాంకాలు వెల్లడించాయి.



# రైట్స్ ఇష్యూతో బైజూస్ 200 మిలియన్ డాలర్ల సమీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 29:** విద్యారంగానికి చెందిన స్టార్టప్ బైజూస్ ప్రస్తుత ఇన్వెస్టర్ల నుంచి 200 మిలియన్ డాలర్లను రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. నిర్వహణలో లాభదాయకత రానున్న మూడునెలల్లో సాధించి తీరుతామని సంస్థ సిఇఒ రవీంద్రన్ చెపుతున్నారు. ప్రస్తుతం సంస్థలో ఉన్న అందరు ఈక్విటీ షేర్ హోల్డర్లకు ఈ రైట్స్ ఇష్యూ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. తక్షణ అప్పులను క్లియర్ చేసి నిర్వహణ సామర్థ్యం మరింత పెంచుకునేందుకు ఈనిధులు వినియోగిస్తామని సిఇఒ వెల్లడించారు. యూనికార్న్‌పై బ్యాంకర్లు దివాలా చర్యలు చేపట్టిన కొద్దిరోజులకే బైజూస్ ఈ నిర్ణయం ప్రకటించింది. అంతేకాకుండా ఎలాంటి లీగల్‌కార్యాచరణ అమలయినా కూడా సంస్థ ఆర్థిక స్థిరత్వానికి ఎలాంటి సమస్య ఉండదని అన్నారు. సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి నితిన్ గోలానీ మాట్లాడుతూ తక్కువ మార్కెట్ విలువలతోనే ఈ రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు తెలిపారు. ఇన్వెస్టర్లకు మంచి లాభదాయకంగా ఉండగలదని ఆయన అన్నారు. కంపెనీ వాటాదారులు ప్రస్తుత బిజినెస్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారని, కంపెనీసంపద విలువలపై వారికి అవగాహనఉందని చెపుతున్నారు. కంపెనీ మూడు నుంచి నాలుగుబిలియన్ల విలువల మదింపు ఉన్నట్లయితే మరింతగా ఇన్వెస్టర్లు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా రైట్స్‌ఇష్యూకు కూడా మరింత స్పందనవస్తుందని చెపుతున్నారు. ఇటీవలే బ్లాక్ రాక్ సంస్థ ఈ ఎడ్‌టెక్ కంపెనీ మార్కెట్ విలువలు వందకోట్లడాలర్లుగా అంచనా వేసింది. ఒకప్పుడు 22 బిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ విలువలు ఒక్కసారిగా పడిపోయాయి. డచ్‌వెంచర్ కేపిటల్‌ప్రోసస్ బైజూస్‌విలువలను మూడు బిలియన్లకంటే ఎక్కువఉండవని అంచనా వేసింది.




# వాణిజ్యం

## చైనా స్టాక్ మార్కెట్ నిబంధనలు మరింత కఠినం

**షాంఘై, జనవరి 29:** స్టాక్ మార్కెట్ నిబంధనలను చైనా మరింత కఠినతరం చేసింది. వరుస అమ్మకాల ఒత్తిడికి చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. మూడేళ్ల క్రితం నమోదైన జీవనకాల గరిష్టాల నుంచి చైనా, హాంకాంగ్ మార్కెట్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల సంపద ఆవిరైన నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. కొత్త నిబంధనల్లో భాగంగా షార్ట్ సెల్లింగ్‌పై 'చైనా సెక్యూరిటీస్ రెగ్యులేటరీ కమిషన్ (సిఎస్ఆర్‌సి)' పరిమితులు విధించింది. ఇవి సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. 'రెస్ట్రిక్టెడ్ స్టాక్స్'ను అప్పుగా ఇవ్వడాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు సిఎస్ఆర్‌సి ప్రకటించింది. దీనిపై మరిన్ని పరిమితులను మార్చి 18న వెల్లడిస్తామని తెలిపింది. షేర్ల ధరల్లో స్థిరత్వం కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని గతవారం ప్రీమియర్ లీ కియాంగ్ ఆదేశించిన నేపథ్యంలోనే తాజా ప్రకటన వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఒడుదుడుకులు




ఎదుర్కొంటోంది. వృద్ధి రేటు దీర్ఘకాలం పాటు నెమ్మదించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఆ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థిరాస్తి రంగంలో ఇప్పుడు తీవ్రగడ్డు పరిస్థితుల్లో ఉంది. ఇదే ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా కలవరపరుస్తోంది. దీంతో ఆందోళనకు గురవుతున్న స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగుతున్నారు. ఇటీవల వెలువడ్డ పలు గణాంకాలు చైనా ఆర్థిక వ్యవస్థ నెమ్మదించినట్లు సూచిస్తున్నాయి. 2023లోవృద్ధిరేటు ఐదు శాతంగా నమోదైంది. ఇతర దేశాలతో పోలిస్తే ఇదిఎక్కువే. అయితే కరోనా మహమ్మారి మునుపటితో పోలిస్తే మాత్రం బాగా నెమ్మదించింది. మరోవైపు ఆ దేశ వృద్ధిలో కీలక పాత్ర పోషించే ఎగుమతులు గత యేడాది భారీగా కుంగాయి. నిరుద్యోగం రికార్డు గరిష్టాలకు చేరింది. స్థానిక ప్రభుత్వాల అప్పులు భారీగా పెరిగాయి. ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతి బిల్లు 24.4 బిలియన్ డాలర్ల నుంచి 30.7 బిలియన్ డాలర్లకు చేరినట్లు జిటిఆర్ఐ తెలిపింది. దేశీయతయారీ కేంద్రాల్లో దిగుమతి చేసుకున్న పరికరాలను అధికంగా ఉపయోగించడమే దీనికి కారణమని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.